పల్లవి ఎంటర్‌ప్రైజెస్ : మెసర్స్ పల్లవి ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) మరియు (1) శ్రీ తాటికొండ విశ్వనాథం, (2) శ్రీమతి తాటికొండ సావిత్రి (3) శ్రీమతి ఎ.వెంకటలక్ష్మి గిరిజ, (4) శ్రీమతి కారుమూరి వెంకట పల్లవి, (5) శ్రీమతి పొత్తూరి వెంకట రామ వసుధ, (6) శ్రీమతి ఉటుకూరి వైశాలి, (7) శ్రీ ఉటుకూరి వెంకట అజయ్ కృష్ణ మరియు (8) శ్రీ పొత్తూరి శ్రీనివాస కుమార్ (గ్యారంటార్లు అందరు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్లకు బకాయి ఉన్న మొత్తం 31.01.2023 నాటికి రూ.31,86,60,937.43 (ముప్పైఒక్క కోట్ల ఎనభైఆరు లక్షల అరవై వేల తొమ్మిదివందల ముప్పైఏడు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) + 01.02.2023 నుండి వడ్డీ బకాయి + ఖర్చులు.

అస్తులపైన సెక్యూర్డ్ ఇంటరెస్ట్ కల్పించినందున వాటి కొరకు పల్లవి ఎంటర్‌ప్రైజెస్ మరియు గిరిజ మోడర్న్ రైస్ మిల్‌కు ఉమ్మడిగా ఉన్న వాటికి సంబంధించిన రెండు యూనిట్ల బకాయిలు రాబట్టుకునేందుకు సింగిల్ ఆక్షన్‌లో 20.02.2023న వేలం నిర్వహించబడును.

స్థిరాస్తుల వివరాలు, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు దిగువ తెలియజేయబడినవి:

లాట్-1: 10. పల్లవి ఎంటర్‌ప్రైజెస్ మరియు గిరిజ మోడర్న్ రైస్ మిల్ పేరున గల ప్లాంట్ అండ్ మెషినరీ
రిజర్వు ధర: రూ. 5,33,14,275/- | బయానా: రూ.53,31,427/- | బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,00,000/-
వేలం తేది: 20.02.2023, వేలం సమయం : ఉ.10.00 గం.నుండి సా.5.00 గం.వరకు
లాట్-2 మరియు లాట్-3 కొరకు సఫలీకృత బిడ్లు అందకపోతే, లాట్-1 క్రింద సఫలీకృత బిడ్లు అందినప్పటికీ వేలం రద్దు చేయబడును.

లాట్-2: 11. పల్లవి ఎంటర్‌ప్రైజెస్ పేరున గల ప్లాంట్ అండ్ మెషినరీ (పవర్ ప్లాంట్)
రిజర్వు ధర: రూ.5,31,38,600/- | బయానా: రూ.53,13,860/- | బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,00,000/-
వేలం తేది: 20.02.2023, వేలం సమయం : ఉ.10.00 గం.నుండి సా.5.00 గం.వరకు

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతతాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ సమయం కోసం మూడు పనిరోజులు పడుతుంది కనుక బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా తమంతతాము నమోదు చేసుకోవలెను. కాగోరు వారి బిడ్డరు, బ్యాంక్ అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లో IBAPI వ్యాలెట్‌కి బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ నం. 9833223818లో సంప్రదించవచ్చును.

గమనిక: ఇ-వేలం తేదీకి ముందు తమ బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ a) www.sbi.co.in, b) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయవలెను.

ఇతర నిబంధనలు: (a) బిడ్డర్లు సమర్థ ప్రాధికారి (ఇప్పటి వరకు తప్పనిసరి కాదు)చే జారీచేయబడిన చెల్లుబాటగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ మరియు చెల్లుబాటగు KYC మరియు ఇ-మెయిల్ ఐడి కలిగి [illegible]

తేది: 30.01.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ఆమె చాంబర్‌లో శనివారం స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. తొలుత గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘ సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ గృహ నిర్మాణం, ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చడానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారన్నారు. వైఎస్సార్ పింఛను కానుక ద్వారా జిల్లాలో 2,38,862 మందికి రూ. 65.61 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల శాఖలో.. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం ద్వారా పరిశ్రమల స్థాపనకు నిరుద్యోగ యువకులు, ఔత్సాహికులు దరఖాస్తు చేసుకుంటే రూ. 50 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించనున్నామని తెలిపారు. పరిశ్రమలశాఖ నుంచి కృష్ణ, ఏలూరు జిల్లాల నుంచి అధికారులు రాకపోవడంతో చైర్‌పర్సన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సీఈఓకు సూచించారు. వైస్‌చైర్మన్ గరికపాటి శ్రీదేవి, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 6-2-2023 (10 am - 1 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కు అందజేత



విజయవాడ స్పోర్ట్స్: వన్‌టౌన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ శౌంతి వీరబాబు గతేడాది ఏప్రిల్ 16న ప్రమాదవశాత్తు మరణించాడు. దీని నిమిత్తం యాక్సిస్ బ్యాంక్ నుంచి మంజూరైన రూ. 68 లక్షల బీమా నగదు చెక్కును మృతుని భార్య కేసాని బేబికి పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శనివారం అందజేశారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు, కార్యాలయ ఏవో రంగారావు, యాక్సిస్ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): గూడ్స్ రైలు కింద పడి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై విజయవాడ జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం సాయంత్రం 4.30 గంటలకు రామవరప్పాడు-విజయవాడ నార్త్ క్యాబిన్ వద్ద సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. గూడ్స్ గార్డ్ ఇచ్చిన సమాచారం మేరకు స్టేషన్ సూపరింటెండెంట్ జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. మృతురాలి వద్ద ఆధారాలు లభ్యం కాలేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

VARUN HOSPITALITY PVT. LTD.
NOVOTEL
VIJAYAWADA VARUN

టెండర్ నోటిఫికేషన్

వార్షిక రేట్ కాంట్రాక్ట్ పద్ధతిలో 2023వ సంవత్సరానికిగాను దిగువ ఉదహరించిన వస్తువులను సరఫరా చేయుటకు కొటేషన్స్‌ను ఆహ్వానిస్తున్నాము • స్థానిక కూరగాయలు • విదేశీ కూరగాయలు • పండ్లు (స్థానిక & ఇంపోర్టెడ్) • పాలు & పాల ఉత్పత్తులు • ఫ్రోజెన్ కూరగాయలు & ఫుడ్ ప్రొడక్ట్స్ • చేపలు & సీఫుడ్ • పౌల్ట్రీ (చికెన్, కోల్డ్ కట్స్, గుడ్లు) • మాంసం • బేక్ ఫుడ్ ప్రొడక్ట్స్ (ఇంపోర్టెడ్ & స్థానికం) • కిరాణా సామాన్లు • బియ్యం • ఐస్‌క్రీం • ఎయిరేటెడ్ బెవరేజెస్ • ప్యాక్ చేసిన జ్యూస్ • స్టేషనరీ • ప్రింటింగ్ • జనరల్ క్లీనింగ్ సప్లయిస్ • టిష్యూ పేపర్లు & పేపర్ ప్రొడక్ట్స్ • బొగ్గు & జెల్ ఫ్యూయల్ • పువ్వులు • రెంటల్ • లేబర్ సప్లయి & కాంట్రాక్ట్ • మార్బుల్ & కార్పెట్ క్లీనింగ్ • ఫ్లెక్స్ ప్రింటింగ్ & హోర్డింగ్స్ • హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ & పెయింట్స్ • ఈవెంట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (లోకల్ & నాన్‌లోకల్) • పెస్ట్ కంట్రోల్

పూర్తి స్పెసిఫికేషన్లు మరియు టెండర్ ఫారంలను, రూ.500ల నగదు / పే ఆర్డర్‌ను (నాన్ రిఫండబుల్) వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ వారి పేరిట చెల్లించి, 07-02-2023 నుండి 12-02-2023 లోగా ఉ.10 గం.ల నుండి సా.5 గం.ల మధ్య పర్చేజ్ ఆఫీస్ వద్ద దరఖాస్తు తీసుకొనవలెను.

సీల్డ్ టెండర్ ఫారంలను దరఖాస్తు చేయుటకు ఆఖరు తేది : 20-02-2023 మధ్యాహ్నం 3.00 గం.ల లోపు.

సంప్రదించండి.
పర్చేజ్ మేనేజర్,
నోవాటెల్ విజయవాడ వరుణ్
విజయవాడ

ఫోన్ : 77997 41010
ఇ-మెయిల్ : ha0I1-pu@accor.com

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా
రీజనల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

స్కాన్ చేయగలరు — వివరాల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన)

[illegible]

రుణగ్రహీత / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల
రుణగ్రహీత: 1) మెస్సర్స్ లక్ష్మీ సిరామిక్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ: శ్రీ ఇజ్జాడ సత్యనారాయణ, డి.నెం.27-12-74, ఆటోనగర్ ఏరి., శివాని కాంప్లెక్స్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 2) శ్రీ ఇజ్జాడ సత్యనారాయణ, ప్రొప్రయిటర్: మెస్సర్స్ లక్ష్మీ సిరామిక్స్, డి.నెం.27-12-74, ఆటోనగర్ ఏరి., శివాని కాంప్లెక్స్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీమతి ఇజ్జాడ లక్ష్మి, డి.నెం.27-12-74, ఆటోనగర్ ఏరి., శివాని కాంప్లెక్స్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 4) హామీదారు: శ్రీ కొమ్ము శ్రీనివాస్, డి.నెం.32-1/90, మాచవరం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.	[illegible]	రూ.94,34,266.76పై. [illegible] + అంతా విధించబడే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.	23-02-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు [illegible]; స్వాధీనత స్వభావం: భౌతిక; తనిఖీ తేది.21-02-2023 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.36,00,000/- ధరావత్తు: రూ.3,60,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
1) రుణగ్రహీత: శ్రీమతి జగనపర్తి ఎమా మహేశ్వరి, భర్త: శ్రీ. వెంకటేశ్వర రావు, 4-26-20/2, [illegible]	కృష్ణా జిల్లా, [illegible]	తేది.31.03.2021 నాటికి రూ.47,50,293.85పై. [illegible]	23-02-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు [illegible]; స్వాధీనత స్వభావం: భౌతిక; తనిఖీ తేది.21-02-2023 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	ఫ్లాట్ నెం.501 & 502 రిజర్వు ధర: రూ.35,00,000/- ధరావత్తు: రూ.3,50,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-; ఫ్లాట్ నెం.503 రిజర్వు ధర: రూ.20,00,000/- ధరావత్తు: రూ.2,00,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఫ్లాట్ నెం-502: పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తి లోని "శ్రీ వెంకటేశ్వర ఎన్‌క్లేవ్" అనే పేరు గల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, 4వ అంతస్తు నందు 701 చ॥అ॥ ప్లింత్ ఏరియా మరియు 140 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా (ప్లాన్ ప్రకారం దారి, మెట్లు, కామన్ గది) కల్గిన ఫ్లాట్ నెం.502. హద్దులు: తూర్పు: ఖాళీస్థలం, పడమర: దారి, మెట్లు మరియు ఫ్లాట్ నెం.3, దక్షిణం: ఖాళీస్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం.3.
ఫ్లాట్ నెం-503: పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తి లోని "శ్రీ వెంకటేశ్వర ఎన్‌క్లేవ్" అనే పేరు గల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, 4వ అంతస్తు నందు 701 చ॥అ॥ ప్లింత్ ఏరియా మరియు 140 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా (ప్లాన్ ప్రకారం దారి, మెట్లు, కామన్ గది) కల్గిన ఫ్లాట్ నెం.503. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.1 మరియు 2వ దారి, పడమర: ఖాళీస్థలం, దక్షిణం: ఖాళీస్థలం, ఉత్తరం: మెట్లు మరియు ఖాళీస్థలం

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm నందలి పొందుపరచబడిన లింకును చూడండి మరియు https://ibapi.in కూడ చూడవచ్చును. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీ బి.శంకరరావు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 94942 62993కు సంప్రదించగలరు.

తేది: 04.02.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

HOME TUITIONS
■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE

FLAT FOR SALE
■ తాడేపల్లి NH-16 హైవేకి దగ్గరలో 36 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 100% వాస్తు & లోన్ సౌకర్యం కలదు. సంప్ర : ✆ 96401 78386

■ మురళీనగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండిపెండెంట్ హౌసెస్ మరియు గ్రూప్‌హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 70750 17255

■ సత్యనారాయణపురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్, నందమూరి నగర్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణా పురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93934 24991, 92945 61111

■ 2 & 3 BHK Premium Flat for sale in Machilipatnam. Direct from Builder. No Brokers. Contact: ✆ 92904 61441

■ Patamata : Near Donka Road, New 2 BHK (1328 & 1400 S.ft) Flats & 3 BHK (1441 & 1881 S.ft) Flats for Sale with all amenities. Bank Loan ✆ 88850 05567

HOUSE FOR SALE
■ VJA, సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్ నుండి 5వ ఇల్లు 72 గ॥ G+1 (ఉత్తర ఈశాన్యం వీధిపోటు చాలా మంచిది, బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు 3కి.మీ.) అమ్మకం ✆ 63040 70979

■ విజయవాడ, రామకృష్ణాపురం, 4వ లైన్ (దేవినగర్) దగ్గర 180 చ.గ. గ్రౌండ్, 1st ఫ్లోర్ గల ఇండివిడ్యువల్ తూర్పు ఫేసింగ్ ఇల్లు అమ్మకం. ✆ 9389998999, 9777777677

■ VJA బెంజ్‌సర్కిల్ దగ్గర్లో NH-16కి 150 అ॥ల దూరంలో కృష్ణలంక సత్యనారాయణ నగర్, 2వ లైనులో, 160 చ॥గ॥లు (30x48) G+1 డాబా ఇల్లు అమ్మకం ✆ 70138 30839

LAND FOR SALE
■ Agricultural Land Near Vijayawada Air Port 2.15 Acres Agricultural Land between Velpuru and Uppuluru. Near Vijayawada Air port is for Sale. Contact: ✆ 99636 87803.

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

PLOT FOR SALE
■ 920 Sq Yds, High Way Facing Plot, Opp: Jayabhari Capital. Ready to Build Commercial Complex with all permissions ready. ✆ 97011 54585.

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య ఆఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ VJA కంచికచర్ల, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర: 96031 45395

■ పోరంకి 55 ఎ. గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ ఈ ఆదివారం ఓపెనింగ్, ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. ముందుగా సైట్ చూసిన వారికి అవకాశం ✆ 79977 66164

■ ఫ్లాష్... ఈరోజు, విజయవాడ, బందరురోడ్డు, పోరంకిలో కొత్తగ 52 ఎ॥ CRDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఈస్ట్, కార్నర్ ప్లాట్స్ డైరెక్ట్ బుకింగ్ కొరకు ✆ 93468 22484

■ విజయవాడ, బందరు రోడ్డు, పెనమలూరు ఇళ్ళ మధ్య గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు, హౌసెస్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 94905 76729

■ జి+2 బిల్డింగ్, కానూరు 200, 500 గ॥, బెంజి సర్కిల్ దగ్గరలో 500, 700గ., భారతీనగర్‌లో 250, 800గ., పోరంకి 200, 1000గ., గోశాల 540గ., ఈడుపుగల్లు 150గ. అమ్మకం. ✆ 83329 96899

■ బందరు రోడ్డులో CRDA వెంచర్ నందు ప్లాట్లు, హౌసులు బ్యాంక్ లోను సౌకర్యంతో అమ్మకమునకు కలవు. సంప్రదించండి. 93951 52789

■ కృష్ణాజిల్లా, కంకిపాడు, అంబుల కేశవరావు రైస్‌మిల్ బజార్, జైహింద్ వీధిలో సైట్ నం. 50/8, 435 చ॥గ స్థలం అమ్మబడును. ✆ 83096 81184, 99634 17965

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

SHOP FOR SALE
■ హనుమాన్ జంక్షన్, విజయవాడ రోడ్డులో బస్టాండ్ ప్రక్కన రెండున్నర సెంట్లలో ఉన్న షాపు అమ్మబడును. సంప్ర: ✆ 94907 54625

ONLINE PLANS & APPROVELS
■ ఆన్‌లైన్‌లో CRDA / Corporation ఇండస్ట్రియల్ అన్ని రకముల ప్లాన్స్ గీసి అప్రూవల్ ఇప్పించబడును. వాస్తు చూడబడును. ✆ 93973 41745

TO-LET
■ గురునానక్‌నగర్‌లో నోవాటెల్ హోటల్ దగ్గర, కాదంబరి ఎన్‌క్లేవ్ నందు 3 B/R అపార్ట్‌మెంట్ కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్ర: ✆ 94404 69964, 94934 26959

■ కానూరు పాత కరెంటు ఆఫీసు వెనుక 4500 చ.అడుగులు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 9885555686

■ క్రీస్తులంక SBI రోడ్డులో పూర్తి ఫర్నిచర్‌తో A/C రూములు, ఫ్యామిలీ పోర్షన్లు ఉద్యోగులకు ఆఫీసులకు, ఫ్యామిలీస్‌కి అద్దె కొరకు సంప్ర: ✆ 83099 04493

■ A WELL FURNISHED 3BHK 1600Sft E/F Flat Available for Rent, Near Bhavani Puram, Please Cont: 9866071732

TO-LET COMMERCIAL
■ VJA, గుణదల సెంటర్, విశాల్ సూపర్ మార్కెట్ ప్రక్క రోడ్లో 1200 చ.అ. బిల్డింగ్ (508 చ.గ. స్థలము) ఆఫీసులకు, కమర్షియల్ సంస్థలకు అద్దెకు. ✆ 9182 939 446, 9248 44 66 90

■ కానూరు పంచాయితీరాజ్ కాలనీ, విజయ ఫార్మసీ కాలేజి దగ్గర 3700 Sft గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 92464 99456, 94408 93357

■ 1500 Sft., Ground floor with Car Parking, Opp. All India Radio, MG Road. For Offices, Godowns etc: ✆ 77990 44455, 92480 44456

■ 1100 sft. Ground Floor, East Facing for showrooms, Godowns, etc., Opp. PVP Out Gate, Moghalrajpuram, Vijayawada. ✆ 92480 44455 / 56

COMMERCIAL FOR SALE
■ విజయవాడలోని ముఖ్యమైన రోడ్‌లో 236 చ॥గజాల ఆస్తి శీఘ్ర అమ్మకానికి కలదు. గోడౌన్లు, ఆఫీసులకు మాత్రమే అనుకూలం సంప్రదించండి. డా॥ లక్ష్మీ Ph: 7386597870 మరియు అవినాష్ Ph: 9000012612

LEASE
■ 375 Sq/yr./2000 S.ft సైట్ / గోడౌన్ ఏలూరురోడ్డుకి 100 మీ॥ మార్గంలో చుట్టుగుంట ఓల్డ్ ఎంప్లాయిస్ ఎక్స్టెన్ రోడ్డు, విజయవాడ ✆ 96422 01111

SERVICES

BUSINESS OFFER
■ LARGE SCALE FDI FUNDS Hits from 8CR & Above @ 4% P.A Against Property, Industries, Business, Shares, Mega Projects, Real Estates, Educational Groups pH.9733522923

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

ASTROLOGY
■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్: 99666 66659, www.icasindia.org

PEST CONTROL
■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

OLD AGE HOME
■ Dr.BR Home Care Services, 24/7, చిన్న పిల్లలను, వృద్ధులను, బెడ్‌పై వున్న పేషెంట్స్‌ను చూసుకొనుటకు మగ/ఆడ Exp. కేర్ టేకర్స్‌ను పంపబడును. 9704415166.

WANTED
■ సెగార్డ్స్ కావలెను (M) 8 గం. డ్యూటీ, జీ: 11 వేలు, 12 గం. డ్యూటీ, జీ: 15 వేలు ESI, PFతో VJAలో మాత్రమే. సె. ఫీల్డ్ ఆఫీసర్స్ (నాన్ లోకల్) సె. సూపర్‌వైజర్స్ (లోకల్) కావలెను. ✆ 86393 88373

■ నిర్మాణ రంగంలో అనుభవం గల Site Engineer మరియు అకౌంటెంట్ కావలెను. Male/Female ఉ. 11 గం.- సా. 4 గం. మధ్య సంప్రదించండి. ✆ 99485 39999

■ FUGE Technologies INC Requires Experienced Bench Sales Recuiter's at Vijayawada. Intrested Candidates Profile Mail to our HRS. Padma Priya- 91-88970 43586. Mail: padmapriya@fugetec.com, Sunil: 91-94401 86455, Mail: sunilkumar@fugetec.com Good English & Basic Computer Knowledge must. Dinner Provide, Timings: Working in US Shift (7.30pm - 4.30am) Monday to Friday.

■ లాండ్రీ, డ్రైక్లీనింగ్ షాపు నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వయస్సు: 18 నుండి 30 సం.లోపు. విజయవాడ. ✆ 74021 43999

■ విజయవాడ దుకాణాలకు లోకల్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కల్గిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 99487 08094, 78936 40640

■ VJAలోని ప్రముఖ సంస్థలో ఫ్రెషర్స్ & Exp. టెలీకాలర్స్, టీచర్స్, సివిల్ ఇంజనీర్స్, అడ్మిన్స్, సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. Q: Inter, డిగ్రీ, MBA. ✆ 95159 43719, 95159 77044.

■ ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ Qly: డిగ్రీ మరియు టెక్నీషియన్స్ Qly: 10th. కావలెను. సంప్రదించండి. ✆ 86888 81170.

■ విజయవాడ, 1 టౌన్, శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఉద్యోగ అవకాశాలు. BDE & కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly : ఏదైనా డిగ్రీ. ✆ 90303 55788.

■ పోరంకిలోని ప్రముఖ పబ్లికేషన్‌కు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ బుక్ వర్క్ చేయుటకు అనుభవం గల DTP ఆపరేటర్స్, స్కూల్ & కాలేజీలలో పనిచేసిన అనుభవం గల లేడీ కోఆర్డినేటర్స్ కావలెను. ✆ 7730073333.

■ VJA,సత్యనారాయణపురం లోని అడ్వకేట్ ఆఫీసు నందు P/Tగా చేయుటకు Inter / డిగ్రీ,ఇంగ్లీష్ టైపింగ్ స్పీడుగా చేయగల కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైమింగ్స్ : 6 pm-9 pm ✆ 93921 14922

■ ఇంగ్లీష్ టైపు నందు అనుభవం గల టైపిస్ట్ (F) మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. సంప్ర : యాష్ని అసోసియేట్స్ & సర్వీసెస్, సత్యనారాయణపురం, విజయవాడ ✆ 73868 87323

■ విజయవాడ నందు రిలీఫ్ మెడికల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు M.B.B.S డ్యూటీ డాక్టర్స్ & M.Sc., B.Sc., G.N.M. నర్సులు మరియు రిసెప్షనిస్టులు కావలెను ✆ 98488 85659

■ స్వీట్ మ్యాజిక్ నందు పనిచేయుటకు * మేనేజర్స్ * సూపర్‌వైజర్స్ * క్యాషియర్స్ * కంప్యూటర్ ఆపరేటర్స్ * వెయిటర్స్ * ఆటో డ్రైవర్స్ కావలెను. Salary Negotiable, ఫిబ్రవరి 5,6 & 7 తేదీలలో ఉ. 11 గం॥ సా॥ 4 గం॥ మధ్య స్వయంగా ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. స్వీట్ మ్యాజిక్, పటమట, విజయవాడ ✆ 84990 31111

■ వీరవల్లి, గూడవల్లి, విజయవాడలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపర్స్ M/F అర్జంట్‌గా కావలెను. మంచి జీతం, ESI, PF కలదు ✆ 80968 42222, 70956 27777

■ ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో వెయిటర్స్, కెప్టెన్స్ అనుభవం కలిగిన లేడీస్ / పురుషులు కావలెను. సంప్రదించండి : ✆ 63007 52989

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ VJA, ఆటోనగర్ దగ్గర ప్రముఖ కంపెనీలో పికింగ్ & ప్యాకింగ్ (హెల్పర్స్) కావలెను. జీతం:11000 + PF + ESI. టైం: 9 AM-7 PM. ఆదివారం సెలవు. ✆ 88855 58892

■ తోటలో వ్యవసాయ పనులు చేయడానికి ఫ్యామిలీ కావలెను. తోటలోనే ఉండవలెను. మంచి జీతం. సంప్రదించవలెను. ఫోన్ ✆ 92472 56007

■ Shriram Chits, VJA. Post : Management Trainee Qua : MBA or Any Degree & 2 Yrs Marketing Exp. Age : Below 30 Yrs. Job Place : Vijayawada & NTR Dist. Salary : 20,000/- + Incentive + TA, DA ✆ 90326 39410, 98663 98505

■ Join as LIC agent earn Rs. 15,000 pm + Stipend. P/Full time. Vehicle & Housing Loan. Qulf. SSC to B.Tech age. 21 above ✆ 98858 23566

■ మా సెక్యూరిటీ సంస్థకు మార్కెటింగ్ మేనేజర్స్, సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ మరియు ఆయాలు కావలెను. ✆ 89771 28999, 95159 10906

■ కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న రిసెప్షనిస్ట్, బ్లడ్ శాంపిల్ కలెక్షన్ బాయ్, 2 వీలర్ ఉన్న PRO/మార్కెటింగ్ కావలెను. విన్ని డయగ్నోస్టిక్స్, బెంజిసర్కిల్. ✆ 98483 05991

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14 - 20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయిస్, డ్రైవర్లు, రిసెప్షన్ కావలెను. సంప్రదించండి. ✆ 90599 28829

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, లోడ్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646

■ VJA, చుట్టుగుంటలోఉన్న స్కూల్‌కు అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు, ట్యూటర్లు, అడ్మిషన్ ప్రమోటర్స్, లేడీ సిబ్బంది మాత్రమే కావలెను. సంప్ర॥ ✆ 94921 95945

■ విజయవాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 12 గం., జీతం: 12,000/- మరియు 13,000/- ✆ 9989347406

■ సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, విజయవాడ, ప్రసాదంపాడు & నక్కల రోడ్డు ఏరియాలలో పనిచేయుటకు కావలెను. ✆ 93982 32899, 88858 91603

■ గన్నవరం దగ్గర అపార్ట్‌మెంట్స్ & ఆగిరిపల్లి దగ్గర ఫామ్‌ల్యాండ్స్, ఓపెన్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. మంచి కమీషన్ సంప్ర॥ ✆ 84669 53361

■ విజయవాడ ఆటోనగర్‌లో వెల్డర్స్, టర్నర్స్, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్, హెల్పర్లు (M/F) ఇంజనీర్ (5సం.) డిప్లొమా ఇంజనీర్స్ (వెహికల్‌తో) ఆఫీస్ అసిస్టెంట్స్ (వెహికల్‌తో). ✆ 99497 88497

■ కంకిపాడు సమీపంలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. 8 గం. డ్యూటీ, 16 వేలు జీతం + ESI, PF లు కలవు. ✆ 95020 64738

■ VJA, MG రోడ్డులో ప్రముఖ షాపింగ్ మాల్స్‌కు క్లీనింగ్ అనుభవం గల బాయ్స్ కావలెను. విడిగా రూం సౌకర్యం కలదు. జీతం: 13,000/-. ✆ 97044 33644, 90002 97598

■ విజయవాడలోని ప్రముఖ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ & కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ✆ 63003 59987, 99088 16888

■ బెస్ట్ సంస్థలు నందు పనిచేయుటకు 100 పడకల హాస్టల్‌లో పనిచేయుటకు వంట మనుషులు (ఉండుటకు రూమ్ ఇవ్వబడును) మరియు ఆయమ్మలు కావలెను. పెరాలసిస్ సెంటర్ మరియు హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయమ్మలు, 10 పాస్ అయిన అబ్బాయిలు మరియు ANM, GNM సిస్టర్స్ కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. ✆ 97039 07070

■ డ్రైవర్లు కావలెను - Maruthi Eeco, Super Carry డ్రైవింగ్ మరియు ఆఫీస్ పని కొరకు అనుభవం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వయస్సు 40 సం॥ల లోపు కలవారు. జీతం + DA Cell: 92464 75194

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ Wanted Teachers to work at Pamarru to teach all subjects for Primary Classes & Telugu for Higher Classes Interested Candidates can contact to ✆ 99487 54447 immediately

■ Wanted Telecallers and Marketing Executives for GATES Institute of Management & Sciences, Gurunanak Colony, Vijayawada ✆ 86 44 99 33 22

■ సింగ్‌నగర్, కండ్రిక, పాయకాపురం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 గం. 11 వేలు, 12 గం. 13 వేలు. అర్హత : 10 ఆపైన ✆ 92464 00592, 94402 29592

■ డ్రైవర్స్ వెంటనే కావలెను; మచిలీపట్నంలోని ప్రముఖ సంస్థకు జీతం : రూ. 12 వేలు. వివరములకు సంప్రదించగలరు. సెల్. ✆ 92467 60655

■ శ్రీ నవజ్యోతి కళాశాల, కృత్తివెన్ను నందు పని చేయుటకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కావలెను. జీతం 15,000 to 20,000. Contact: 80743 09966, 99598 83629

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్స్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి: 74167 19473.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ NTR జిల్లా విజయవాడ రూరల్ మండలం, గూడవల్లి గ్రామం నందు ఇంటిలో పనిచేయుటకు వంట మనిషి & డ్రైవర్ కావలెను. వసతి సౌకర్యం కలదు. సంప్ర: 98489 78900, 95530 90667

■ ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ సంస్థ నందు పనిచేయుటకు సైట్ ఇంజనీర్స్ అర్హత: డిగ్రీ/ డిప్లొమా, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-M.B.A, కనీసం 2 సం॥ అనుభవం, కంప్యూటర్ ఆపరేటర్స్-B.Com, కంప్యూటర్‌లో అనుభవం, విజయవాడ లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 8340939999/ 9666379605

■ విజయవాడ గవర్నర్‌పేటలో క్రైస్తవ బుక్ షాపులో పని చేయుటకు 30 సం॥ క్రైస్తవ స్త్రీ/పు కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ & కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. జీతం : 10 వేలు. ఇల్లు ఇవ్వబడును. ఫోన్ : 72072 42672, 98662 68791

■ Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswashanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ లేడి టెలికాలర్స్ (జీతం: 10-15 వేల వరకు & బుక్ వర్క్ నందు అనుభవం గల DTP ఆపరేటర్స్, జీతం: 25000) కావలెను. ✆ 63041 63553

■ గుంటూరులో ఉచితంగా ఎలక్ట్రీషియన్ కోర్సు 3 నెలలు కాల వ్యవధిలో నేర్పించి ఉద్యోగం కల్పించబడును. ఉచిత వసతి+ భోజనం. Qul: SSC, ITI, Dip., వ: 18-35 సం॥ లోపు. 9133444985

■ సర్వే చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. అర్హత : 10th to డిగ్రీ, రూం+ ఫుడ్ +TA ఫ్రీ, జీతం : 10K-15K, ఇది కన్సల్టెన్సీ కాదు. సంప్ర: 99899 84872

■ విజయవాడ సిటిలో పనిచేయుటకు అర్జంట్‌గా సెక్యూరిటీగార్డులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. జీతం:9000/-సంప్ర. ✆ 83283 64242, 70135 49894.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 8500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ 10-50K శాలరీ, టెన్త్ - డిగ్రీ, ఎక్స్‌పీరియన్స్ ఈజీ, వయస్సు: 20-40, P/F టైమ్. సంప్రదించండి ✆ 83176 75846

■ శ్రీ పాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు)లో పంగోలి పాలకొల్లులోని లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు కావలెను. (ఫ్యామిలీ అయినా వసతి కలదు) జీతం+వసతి+భోజనం+ టిఫిన్+టీ ఫ్రీ, ఫోన్ 9848621376

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9888888883.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888.

■ VIP's ఇంట్లో పేషెంట్ని చూసుకోవటానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th- డిగ్రీ, 10-30 వేల జీతం, భోజనం ఫ్రీ, Hyd, Ph: 7995984445

■ సిద్ధిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 26000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. ఫోన్: 9966568882, 9963489661

■ ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు సిస్టమ్ ఆపరేటర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం : 10K - 15K. సంప్ర : ✆ 91549 15050, 96764 44705

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి
www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి, పరిశీలించి, పెట్టుబడి పెట్టాలని సంస్థ సూచిస్తోంది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

మెరుగైన దంత వైద్యసేవలందించండి



లబ్బీపేట(విజయవాడతూర్పు): సమాజంలో దంత సమస్యలున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పూర్వ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్ అన్నారు. ఆయన వైద్యశాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సమయంలో కోల్గేట్ సంస్థ నుంచి ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో ఆర్థోడాంషియా పీజీ విభాగానికి ఎనిమిది డెంటల్ చైర్స్‌ను అందించారు. వాటిని ఆ విభాగంలో ఇన్‌స్టాల్ చేయగా, శనివారం ఆ పీజీ విభాగాన్ని జీఎస్ నవీన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలను అందించాలనే దృక్పథంతో కోల్గేట్ సంస్థ ఎనిమిది డెంటల్ చైర్స్ అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సత్వర, మెరుగైనసేవలు అందించేందుకు ప్రతి వైద్యుడు కృషి చేయాలన్నారు. అనంతరం జీఎస్ నవీన్‌కుమార్‌ను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కోల్గేట్ సంస్థ నుంచి డెంటల్ చైర్స్ అందజేసేందుకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు డాక్టర్ మెహబూబ్ షేక్ పాల్గొన్నారు.

98.72 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



ఆటోనగర్(విజయవాడ తూర్పు): విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని 16వ డివిజన్‌లో 98.72 శాతం పింఛన్లను పంపిణీ చేశారు. నాలుగు రోజుల నుంచి వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వేకువజామున తలుపు తట్టి వృద్ధులకు పింఛన్లు ఇచ్చారు. ఇక్కడ మొత్తం 1,097కి గాను 1,083 మందికి అందజేశారు. మిగతావారు అందుబాటులో లేకపోవడం వేరే గ్రామాలకు పనుల మీద వెళ్లిఉంటారని వార్డు అడ్మిన్ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి సారీ సెంట్‌పర్సెంటేజ్ పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నట్టు తెలిపారు.

ఎస్పీఎల్ క్రీడా స్ఫూర్తికి నిదర్శనం



విజయవాడ స్పోర్ట్స్: సాక్షి ప్రీమియర్ లీగ్(ఎస్పీఎల్) క్రీడా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్ అన్నారు. గత నెల 25 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన ఎస్పీఎల్ ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి క్రికెట్ సీనియర్స్ విభాగంలో లయోలా కాలేజీ జట్టు రన్నర్ ట్రోఫీని అందుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాలేజీ యాజమాన్యం కాలేజీ క్రికెట్ జట్టును శనివారం అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సాక్షి మీడియా గ్రూప్ జిల్లా, రీజినల్, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా జట్లు రానున్న మరిన్ని టోర్నమెంట్లకు ప్రాతినిధ్యం వహించేందుకు ఎస్పీఎల్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా క్రికెట్ పోటీలు నిర్వహించిన సాక్షి యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ఫాదర్ ప్రాన్సిస్‌జెవిఎల్, అసిస్టెంట్ డైరక్టర్లు ఫాదర్ డి.బాలస్వామి, కె.రవీంద్రనాథ్, పీడీ వై.రాజేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

కృష్ణలంక(విజయవాడతూర్పు): యువత మత్తు పదార్థాలకు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని కృష్ణలంక పీఎస్ సీఐ ఎం.వి.దుర్గారావు అన్నారు. రాణిగారితోటలోని సాయికల్యాణి స్కూల్, విజయ బ్రిలియంట్ స్కూల్, బాలాజీనగర్‌లోని మహితా పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు శనివారం ఆయన మాదకద్రవ్యాలు సేవించడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయి, ఏ విధమైన మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నా, సేవిస్తున్నా, అక్రమ రవాణా చేస్తున్న పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ లేకుండా వాహనం నడపరాదన్నారు. ద్విచక్రవాహనదారుడు హెల్మెట్‌ను, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్‌బెల్టు ధరించి మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణసాయి, పోలీస్ సిబ్బంది, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌దే



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న దేవినేని అవినాష్

పటమట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిదేనని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పేర్కొన్నారు. శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 14వ డివిజన్ 245వ సచివాలయాల పరిధిలో చైత్ర స్కూల్ రోడ్, శాంతినగర్ ప్రాంతాల్లో నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన అవినాష్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే మ్యానిఫెస్టోలో పొందుపరచిన 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని పేర్కొన్నారు. మేనిఫెస్టోని పారదర్శకంగా అమలు చేయడమే లక్ష్యంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గడప వద్దకే అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ లబ్ధి అందజేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో పెన్షన్, అమ్మఒడి, చేయూత లాంటి పథకాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జనరంజక పరిపాలన అందిస్తూ జగన్ ప్రజల మనసులో కొలువై ఉంటే, ప్రతిపక్ష టీడీపీ రాద్ధాంతాలు సృష్టించి, రాజకీయ పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ నగర్‌కు చెందిన గాత్రు పాండు కుమార్తె హాస్పిటల్ ఖర్చులకు రూ.5 వేలు దేవినేని చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు శెటికం దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మరీదు ఉమ, చెక్క రోశయ్య, మహేష్, తిరుపతి, చిట్టిబాబు, సన్యాసి రావు, ప్రతాప్, విజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పాలన

వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్



రోడ్డును ప్రారంభిస్తున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): ప్రజా సంక్షేమంతోపాటు మౌలిక అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పేర్కొన్నారు. 4వ డివిజన్ పరిధిలోని గురునానక్ నగర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన రోడ్లు ప్రారంభించి, కొత్త రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం జగన్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో ప్రభుత్వం సఫలమైందన్నారు. సంక్షేమ పాలనతో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో సీఎం జగన్ చొరవ తీసుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ పనులు శరవేగంగా పూర్తయ్యాయని చెప్పారు. ఒక్క 4వ డివిజన్‌లోనే సుమారు రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా స్థానికుల అభ్యర్థన మేరకు సీటీఓ కాలనీ పార్కుకు తంగెళ్లమూడి భాస్కరరావు పార్కుగా నామకరణం చేసినట్లు తెలిపారు. అనంతరం పలు రోడ్లను లాంఛనప్రాయంగా ప్రారంభించి, 15 లక్షల నిధులతో నిర్మించే కొత్త రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 4వ డివిజన్ ఇన్‌చార్జి గల్లా పద్మావతి, కో ఆప్షన్ సభ్యులు సుబ్బారావు, ప్రసాద్, జెజె సింగ్, రవీంద్ర పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి



కొండపావులూరు లే అవుట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

పటమట(విజయవాడతూర్పు): కొండపావులూరులో నిర్మాణంలో ఉన్న జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కొండపావులూరు లే అవుట్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణాల విషయంలో జాప్యం జరగకుండా స్పెషల్ ఆఫీసర్లు దృష్టి సారించి మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. లేఔట్లలో అంతర్గత రోడ్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ పర్యటనలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గురునాథ్, హౌసింగ్, యూసీడీ క్షేత్ర స్థాయి సిబ్బంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ కీలకం

గుణదల(విజయవాడ తూర్పు): ప్రజా సంక్షేమ పథకాలె ప్రజలకు చేరువ చేసేందుకు వాలంటీర్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రింగ్‌రోడ్డు సమీపంలోని ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లకు ప్రభుత్వ విధివిధానాలపై సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వలంటీర్ల బాధ్యత కీలకమన్నారు. ప్రభుత్వ విధి విధానాలు, సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు చేరువ చేసేందుకు వలంటీర్లు నిబద్ధతగా పనిచేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. మరో మూడు దశాబ్దాల పాటు ఆయనే మనకు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, ఎన్నికల పరిశీలకులు గుబ్బా చంద్రశేఖర్, కార్పొరేటర్లు కలపాల అంబేడ్కర్, భీమిశెట్టి ప్రవల్లిక, అంబడి పూడి నిర్మలాకుమారి పాల్గొన్నారు.

నలందలో సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాపు



సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ పొందిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ అనురాధ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ సాఫ్ట్‌స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై నలంద డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఆరు రోజుల పాటు వర్క్‌షాపు నిర్వహించారు. నాంది స్కిల్స్ ట్రైనర్ డి.భవానీ విద్యార్థినిలకు కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, సెల్ఫ్ ఇంట్రడక్షన్, రెజ్యూమ్‌ప్రిపరేషన్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ టిప్స్ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఆరు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ మాట్లాడుతూ ఈ వర్క్‌షాపు విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారిలో నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సాఫ్ట్ స్కిల్స్ వలన కెరీర్‌లో వారు ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి చంద్రగిరి, ట్రైనర్ బి రజనీప్రదీప పర్యవేక్షించారు.

క్రికెట్‌లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ నెల రెండో తేదీన జరిగిన కృష్ణా-గుంటూరు ఇంటర్ స్కూల్స్ క్రికెట్ టోర్నమెంట్-2023లో తమ స్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు పొందారని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం స్కూల్ ఆవరణలో అభినందించారు. సీనియర్స్ విభాగంలో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా యర్రంశెట్టి ఆదిత్యఉదయ్, బెస్ట్ వికెట్ కీపర్‌గా హీత్ జైన్, జూనియర్ విభాగంలో బెస్ట్ వికెట్ కీపర్‌గా సందిరెడ్డి శౌర్యనారాయణ బహుమతులను పొందారన్నారు. మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌గా కొంగర పూజిత్‌సాయి నిలిచాడని చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు భీమారావుతో పాటుగా ఉపాధ్యాయులు అభినందించారు.

జీఓ నంబర్-1 రద్దు చేయాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీఓ నంబర్-1 రద్దు చేయాలని ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఆ జీఓ ను రద్దు చేయాలని కోరుతూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేదిక కన్వీనర్ ముప్పాళ్ల సుబ్బారావు అధ్యక్షతన శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. పోరాట వేదిక కన్వీనర్ ఎస్.రాజేంద్రప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం నాయకుడు వెంకటేశ్వరరావు మాట్లాడారు.

నూతన కార్యవర్గానికి అభినందనలు



ఈఎస్‌ఐ డిస్పెన్సరీ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న గౌతంరెడ్డి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ది ఈఎస్‌ఐ డిస్పెన్సరీ స్టాఫ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులకు శనివారం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పూనూరి గౌతంరెడ్డి అభినందనలు తెలియజేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించారు. నూతనంగా ఎన్నికైన వారిలో అధ్యక్షుడిగా నాళం మురళీకృష్ణ(జీజీహెచ్), ఉపాధ్యక్షుడిగా సీహెచ్‌వీఆర్ ప్రసాద్(మలేరియాశాఖ), కార్యదర్శిగా పి. శ్రీనివాసరావు (ఈఎస్‌ఐ హాస్పిటల్), డైరెక్టర్లుగా ఎస్ఎన్ సత్యనారాయణరెడ్డి (ఆయుర్వేద ఆస్పత్రి), పి.జయకుమార్ (జీజీహెచ్), వి.చలపతిరావు (ఈఎస్‌ఐ డిస్పెన్సరీ), జి.రంగమ్మ(జీజీహెచ్)లు ఉన్నారు. వీరందరికీ పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు.

సంక్షిప్తం

వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక ప్యాసింజర్ రైళ్లు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక డైలీ ప్యాసింజర్ సర్వీసులు నడపనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. రాజమండ్రి-విశాఖపట్నం మధ్య 07466 నంబరు రైలు ఈ నెల 14 నుంచి రోజూ నడుస్తుందని తెలిపారు. ఈ రైలు ఉదయం 9.20 గంటలకు రాజమండ్రిలో బయలుదేరి, అదే రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు విశాఖపట్నం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు 07467 నంబరుతో ఈ నెల 15 నుంచి రోజు సాయంత్రం 6.20 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి, రాత్రి 11.35 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది. విశాఖపట్నం - విజయనగరం మధ్య 07468 నంబరు ఈ నెల 14 నుంచి రోజూ సాయంత్రం 6.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి, రాత్రి 7.50కి విజయనగరం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు 07469 నంబరుతో ఈ నెల 15 నుంచి ఉదయం 6.10 గంటలకు విజయనగరంలో బయలుదేరి 7.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం-పలాస మధ్య 07470 నంబరు రైలు ఈ నెల 14 నుంచి రోజూ ఉదయం 7.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి, మధ్యాహ్నం ఒంటి గంటకు పలాస చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు 07471 నంబరుతో మధ్యాహ్నం 1.30 గంటలకు పలాసలో బయలుదేరి, రాత్రి 7.50 గంటలకు విశాఖపట్నం చేరుతుంది.

రేపటి నుంచి విజయవాడ యూత్‌ఫెస్ట్

కృష్ణలంక(విజయవాడతూర్పు): నగరంలో ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు విజయవాడ యూత్‌ఫెస్ట్ నిర్వహించనున్నట్లు ఫెస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి విజయ్‌ప్రకాష్ తెలిపారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో విజయవాడ యూత్‌ఫెస్ట్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు బానిసవుతున్న నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, స్పోర్ట్స్ ద్వారా యువతను ఆకట్టుకుని, వారిలో కళ, క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు యూత్‌ఫెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. యూత్‌ఫెస్ట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు వెస్టన్, జానపదం డ్యాన్స్‌లు, అలాగే స్పోర్ట్స్‌లో కబడ్డీ, క్రికెట్, షటిల్ ఉంటాయన్నారు. యూత్‌ఫెస్ట్‌ను విజయవంతం చేసేందుకు సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఆంధ్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రమణమూర్తి, పూర్ణ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ కార్డియాలజిస్ట్ పూర్ణానంద్‌లతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. యూత్‌ఫెస్ట్ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ మాట్లాడుతూ నగరంలోని విద్యాసంస్థల యజమానులు, యువత, తల్లిదండ్రులు, క్రీడా అసోసియేషన్లు, క్రీడాకారులు, ప్రజానీకం యువజన సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.నాగేశ్వరరావు, కార్యదర్శి నోహిత్ కృష్ణ పాల్గొన్నారు.

బాల బాలికలలోని ప్రతిభను గుర్తించాలి

విజయవాడ కల్చరల్: బాల బాలికలలోని ప్రతిభను వెలికి తీసి, గుర్తించాల్సిన అవసరముందని సంస్కార భారతి సాంస్కృతిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పీవీఎస్ కృష్ణ పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయా గ్రంథాలయంలో భరతముని జయంతి సందర్భంగా రెండురోజుల నిర్వహించే రాష్ట్రస్థాయి సంప్రదాయ నృత్య పోటీలను గాంధీనగర్‌లోని హనుమంతరాయా గ్రంథాలయంలో శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతీయ యువత ప్రగతి పథం వైపు నడుస్తోందన్నారు. వారిలోని ప్రతిభను వెలికితీసి వారిని సంస్కారవంతమైన యువతగా తీర్చిదిద్దేందుకు సంస్కార భారతి కృషి చేస్తోందన్నారు. సంస్కార భారతి మహానగర్ (విజయవాడ) అధ్యక్షుడు భాస్కర శర్మ మాట్లాడుతూ భారతీయ నాట్యశాస్త్రాలకు ఆదిపురుషుడు భరతముని అని, ఆయన రచించిన నాట్యశాస్త్రం ప్రామాణిక గ్రంథంగా అభివర్ణించారు. భరతముని జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. నాట్యచార్యుడు పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు, వై అనురాధ, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సంస్కారభారతి నగర కార్యదర్శి సీతారత్నం పాల్గొన్నారు.

ప్రలోభాలతో చిచ్చుపెడుతున్న చంద్రబాబు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రెడ్డి ప్రజాప్రతినిధులను ప్రలోభాలతో లొంగదీసుకుని చిచ్చుపెట్టి సమాజంలో అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్డి ప్రజాప్రతినిధులు చంద్రబాబు ట్రాప్‌లో పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రెడ్ల వైఖరిపై అరాచక ధోరణితో ప్రవర్తిస్తున్న టీడీపీలో రెడ్లు ఇమడ లేరనే విషయం తెలుసుకోవాలని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు రెడ్లను అణగదొక్కిన నేపథ్యంలో టీడీపీ నుంచి ఒక్క రెడ్డి కూడా ఎమ్మెల్యేగా గెలవలేదని, ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు 350 మందికి పైగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షన్ ను పూర్తిగా నిర్మూలించి శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తుంటే చంద్రబాబు మాత్రం రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో అల్లర్లు సృష్టించేందుకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. రెడ్డి ప్రజాప్రతినిధులు చంద్రబాబు చరిత్రను గమనించి ప్రలోభాలకు లొంగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

వీఎంసీ ఆధ్వర్యంలో వాల్‌ఆఫ్ కైండ్‌నెస్

పటమట(విజయవాడతూర్పు): స్వచ్ఛ సర్వేక్షన్-2023లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ''వాల్ ఆఫ్ కైండ్ నెస్''ను ప్రారంభిస్తున్నామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు ఆయన వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో వాల్ ఆఫ్ కైండ్ నెస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్ కైండ్ నెస్ అనేది స్వచ్ఛంద దాన కార్యక్రమమని, ఇక్కడ నగరవాసులు తమ వద్ద ఉన్న పాత, వాడని లేదా దానం చేయాలి అనుకున్న వస్త్రాలు, పుస్తకాలు దానం చేయొచ్చన్నారు. అలంకార్ సెంటర్ అన్నా కాంటీన్ వీఎంసీ మెయిన్ ఆఫీసులో దానం చేసిన వస్తువులు పొందుపరుస్తామన్నారు. వివరాలకు 80198 39112, 86390 91361ను, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగాంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పేజీలను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మరియమాతకు ప్రత్యేక స్థానం



సమష్టి దివ్యబలి పూజ సమర్పిస్తున్న ఫాదర్ తోమస్

గుణదల(విజయవాడ తూర్పు): మరియమాత పవిత్రతను బట్టి స్త్రీ లందరిలో ఆమెకు ప్రత్యేక స్థానం ఇచ్చారని పునీత యోహాను ప్రాంతీయ గురు విద్యాలయం అధ్యాపకులు ఫాదర్ కుర్మా తోమస్ అన్నారు. గుణదల మేరీమాత పుణ్యక్షేత్రంలో జరుగుతున్న నవదిన ప్రార్థనలకు సంబంధించి శనివారం ఆరాధనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుని తల్లిగా మరియమాత భక్తుల నీరాజనాలందుకుంటుందని పేర్కొన్నారు. ప్రభువైన క్రీస్తు ద్వారా ఈ లోనికి పాప క్షమాపణ లభించిందన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు సత్ప్రసాదాన్ని అందజేశారు. అంతకు ముందు పుణ్యక్షేత్ర గురువులు, పలు విచారణ విశ్వాసులు కొవ్వొత్తులు చేతబూని మరిమాత స్వరూపం వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్, ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ సునీల్ రాజు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ భవిష్యత్‌కు పునాది



విద్యార్థిని అభినందిస్తున్న విజయబాబు, పద్మజ

లబ్బీపేట(విజయవాడతూర్పు): స్కిల్ డెవలప్‌మెంట్ విద్యార్థుల భవిష్యత్‌కు మంచి పునాది అని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ.విజయబాబు అన్నారు. ఇక్కడ నేర్చుకున్న విద్యతో భవిష్యత్‌లో అద్భుతమైన విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నలంద విద్యానికేతన్ సెకండరీ విభాగంలో 9,11 తరగతి విద్యార్థులు, 10, 12 తరగతుల వారికి శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. బెంజి సర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు 12 ఏళ్ల పాటు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించిన తీరు, అనుభవాలను జూనియర్స్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాదల పద్మజ ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని, తిరిగి పాఠశాలకు వచ్చిన ఉషాహాసినికి ఘనంగా స్వాగతం పలికారు. సీబీఎస్ఈ బోర్డు పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు శుభాశీస్సులు అందజేశారు.

జీఎస్టీ రాకతో కాస్ట్ అకౌంటెంట్లకు డిమాండ్



మాట్లాడుతున్న శంకర్ పీ పణికర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): జీఎస్టీ రాకతో కాస్ట్ అకౌంటెంట్లకు అవకాశాలు పెరిగాయని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్మన్ శంకర్ పీ పణికర్ అన్నారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో విజయవాడలో శనివారం రాష్ట్రస్థాయి సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ (సీఎంఏ) స్టూడెంట్ల సమావేశం జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథి శంకర్ పీ పణికర్ మాట్లాడుతూ దేశంలో సీఎంఏ మంచి గుర్తింపు ఉన్న కామర్స్ ప్రొఫెషనల్ కోర్సని పేర్కొన్నారు. సీఎంఏ పూర్తి చేసిన వారికి దేశవిదేశాల్లో అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సీఎంఏ కోర్సును మూడు స్థాయిల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఇంటర్మీడియట్ కామర్స్‌లో చేరి, సీఎంఏ కోర్సు చేస్తే బీకాం సెకండియర్‌తో పాటు, సీఎంఏ పూర్తి చేయవచ్చని సూచించారు. ఇంటర్మీడియెట్ తర్వాత బీకాంతో పాటు, మూడేళ్లలో సీఎంఏ పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. బీకాం తర్వాత సీఎంఏలో చేరితే 18 నెలల్లో పూర్తి చేసే అవకాశం ఉందన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE

1) MAHINDRA 475 DI BP MKM OIB PH LTA WL - BS3A AP39 TQ 8801
2) M & M 415 XP PLUS 40 HP AP39 TQ 1085
3) MAHINDRA 475DI BP MKM WL - BS3A PH AP39 TT 5835
4) M & M 475 XP PLUS 44 HP AP39 UD 2491
5) ITL DI 74042 TRACTOR AP39 LR 7321
6) ACE DI 350 NG SC OIB / PS AP16 TQ 0065
7) CAPTAIN 250 DI 4 WD AP16 EX 4702
8) MF 241 DI MAHASHAKTI DC SDDB ELC 12.4 - 28 RT PCM CS AP39 BG 1651
9) M & M 415 XP PLUS 40HP AP39 TP 9315
10) SWARAJ 735 FE LX AP39 TQ 1275
11) MAHINDRA 275 DI TU BP MKM OIB WL WITH BS3A ENGINE AP39 TX 6096
12) SWARAJ 744 FE FX PS 48HP AP07 TJ 0429
13) PT 4455 SM BT AP07 CY 2337
14) SWARAJ 735 LX PDS AP16 TD 2332
15) EICHER 380 DI 38 HP AP16 TQ 0086
16) TAFE MF 241 DI SONA 42HP AP37 DP 7973
17) EICHER 380 DI 38 HP AP39 UC 0616
18) M&M 405 YUVO TECH + PS BASE VARIANTS 39 HP AP39 NH 5119
19) M&M 405 YUVO TECH + PS BASE VARIANTS 39 HP AP39 UE 8203
20) SONALIKA DI - 30 BAAGBAN 30 HP AP39 NL 8326

Cell : 87545 52543
D. No. 59A-15-22, Bhadraiah Nagar, N.T.R. Circle, VIJAYAWADA.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

సీనియర్ నిర్మాత గురుపాదం కన్నుమూత

సాక్షి, హైదరాబాద్: సీనియర్ నిర్మాత ఆర్.వి.గురుపాదం కన్నుమూశారు. శనివారం ఉదయం గుండెపోటు రావడంతో బెంగళూరులోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గురుపాదం తెలుగు, తమిళ, కన్నడం, హిందీ భాషల్లో దాదాపు 25 సినిమాలను నిర్మించారు. ఎన్టీఆర్, కృష్ణతో 'వయ్యారి భామలు వగలమారి భర్తలు', కృష్ణంరాజు, చిరంజీవితో 'పులి బెబ్బులి' చిత్రాలు తీశారు. 'తిరుపతి క్షేత్ర మహత్యం', జితేంద్ర, శ్రీదేవి హీరోహీరోయిన్లుగా హిందీలో 'అకల్ మంద్' (1984) చిత్రాలను నిర్మించారు.

ఏపీలో విద్యా సంస్కరణలు భేష్

- పథకాలు, కార్యక్రమాలు, బోధన విధానంపై సంతృప్తి
- తమ రాష్ట్రాల్లో కూడా అమలుకు స్ఫూర్తిదాయకమని ప్రశంసలు

పాఠశాలలను సందర్శించిన వివిధ రాష్ట్రాల ప్రతినిధుల బృందం



విద్యాశాఖ ఉన్నతాధికారులతో భేటీ అయిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

సాక్షి, అమరావతి : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంస్కరణలు ఎంతో స్ఫూర్తిదాయకమని, తమ రాష్ట్రాల్లో అమలుకు అవి మార్గదర్శకంగా ఉన్నాయని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసించారు. విద్యారంగ అభివృద్ధి కోసం పనిచేస్తున్న అనేక ప్రఖ్యాత సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఐఏఎస్ అధికారులు, విద్యావేత్తలు, నిపుణులు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం సందర్శించారు. అనంతరం విద్యా శాఖ ఉన్నతాధికారులతో సంభాషించారు. పాఠశాల విద్యా శాఖ కమిషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్ రాష్ట్రంలో అమలవుతున్న విద్యా పథకాల గురించి ఈ బృందానికి వివరించారు. సీఎం వైఎస్ జగన్.. విద్యకు అధిక ప్రాధాన్యమిస్తూ.. జగనన్న అమ్మ ఒడి, మన బడి నాడు–నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతులు, బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు, సీబీఎస్ఈ సిలబస్, ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ తదితర కార్యక్రమాల ద్వారా విద్యా రంగాన్ని పటిష్టం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు మాట్లాడుతూ.. తాము సందర్శించిన పాఠశాలలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రశంసించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, సంతోషకరమైన అభ్యాస వాతావరణం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ గవర్నెన్స్, ఉపాధ్యాయుల సృజనాత్మకత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, టీచర్ మెంటార్‌లు వినియోగిస్తున్న 'టీచ్ టూల్', బోధన అభ్యాస పద్ధతులు, కొత్త యాప్‌లు.. తదితర కార్యక్రమాలన్నీ బాగున్నాయని మెచ్చుకున్నారు. ఇవన్నీ తమ రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి స్ఫూర్తిగా ఉన్నాయని చెప్పారు.

విద్యా రంగ ప్రముఖుల బృందం ఇదీ..

కృష్ణాజిల్లా కోలవెన్ను ఎంపీపీ పాఠశాల, పునాదిపాడు, ఈడుపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎన్టీఆర్ జిల్లాలోని పటమట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను విద్యా రంగ ప్రముఖుల బృందం సందర్శించింది. ఈ బృందంలో రతీ ఫోర్బ్స్ (డైరెక్టర్ ఫోర్బ్స్ మార్షల్ లిమిటెడ్), వివేక్ రాఘవన్ (ట్రస్టీ, ఆర్జీ మనుధనే ఫౌండేషన్ సీఈఓ ప్రెసిడెంట్, ఎయిర్‌వైన్ సైంటిఫిక్), నీలేష్ నిమ్కర్ (ఫౌండర్ ట్రస్టీ, క్వెస్ట్), కవితా ఆనంద్ (విద్యాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), మురుగన్ వాసుదేవన్ (సీఈఓ, లెట్స్ డ్రీమ్ ఫౌండేషన్, మాజీహెడ్, సోషల్ ఇన్నోవేషన్, సిస్కో ఇండియా దక్షిణాసియా), మినాల్ కరణ్వాల్ (సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, నందుర్‌బార్, మహారాష్ట్ర), ఆకాంక్ష గులాటి (డైరెక్టర్, యాక్ట్ గ్రాంట్స్), ప్రాచీ విన్లాస్ (మైఖేల్ సుసాన్ డెల్ ఫౌండేషన్, డైరెక్టర్, ఇండియా), తరుణ్ చెరుకూరి (సీఈఓ, ఇండస్ యాక్షన్), స్నేహ మీనన్(క్యాటలిటిక్ ఫిలాంత్రోపీ, దస్రా) తదితరులు ఉన్నారు.

పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- డోన్ మండలంలో రెండు టీటీడీ కళ్యాణ మండపాల నిర్మాణానికి భూమిపూజ



కళ్యాణ మండపం నిర్మాణ పైలాన్‌ను ఆవిష్కరిస్తున్నసుబ్బారెడ్డి, రాజేంద్రనాథ్

డోన్(నంద్యాల): రాష్ట్రంలో అత్యంత పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. డోన్ మండలంలోని స్తోత్రం గుండాల గ్రామంలో ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.5కోట్లతో నిర్మించనున్న టీటీడీ కళ్యాణ మండపం, ఉడుములపాడు గ్రామ సమీపంలోని వేణుగోపాలస్వామి మాన్యం భూమిలో రూ.3.5కోట్లతో చేపట్టిన కళ్యాణ మండపం పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలిసి ఆయన శనివారం భూమిపూజ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదలు, దళితులు, గిరిజనులు నివసించే ప్రాంతాల్లో సుమారు 2వేల దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. మరో 800 ఆలయాల పునరుద్ధరణ పనులకు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే అత్యంత ఆధునిక టీటీడీ కళ్యాణ మండపాలను పులివెందుల, డోన్ మండలం గుండాలలో రూ.5 కోట్లు చొప్పున ఖర్చు చేసి నిర్మిస్తున్నామన్నారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

మహిళా కూలీలను కబళించిన లారీ

- లారీ ఢీకొని నలుగురు మహిళా కూలీల దుర్మరణం
- శ్రీకాకుళం జిల్లా మండాదిలో విషాదం

అంబటి సత్తెమ్మ (ఫైల్), మరువందల పాపమ్మ (ఫైల్)

కురమాన లక్ష్మి (ఫైల్), అమలాపురపు గౌరమ్మ (ఫైల్)

ఆమదాలవలస: ఉపాధి హామీ పథకం కింద పనికి వెళుతున్న మహిళా కూలీలపైకి ఓ లారీ మృత్యువు రూపంలో దూసుకువచ్చింది. తమ ఇళ్ల నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే నలుగురిని కబళించింది. ఈ విషాద ఘటన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ మండాది గ్రామం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగింది. మండాదికి చెందిన సుమారు 200 మంది ఉపాధి కూలీలు తమ గ్రామ శివారులోని చెరువు వద్ద పని చేస్తున్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం రెండో పూట పని చేసేందుకు 3 గంటల సమయంలో కూలీలు అందరూ శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్లే సీఎస్‌పీ రహదారి మీదుగా గ్రూపులుగా నడుచుకుంటూ వెళుతున్నారు. అదే సమయంలో విజయనగరం నుంచి ఒడిశా కాశీనగర్ వైపు వేగంగా వెళుతున్న లారీ వెనుక వైపు నుంచి నలుగురు కూలీలపై నుంచి దూసుకువెళ్లింది. దీంతో మురువందల పాపమ్మ (52), అంబటి సత్తెమ్మ (55), కురమాన లక్ష్మి(48) అక్కడికక్కడే మృతిచెందారు. అమలాపురపు గౌరమ్మ(55)కు తీవ్రగాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స చేస్తుండగా, ఆమె కూడా మరణించింది. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళలు మృతిచెందడంతో పెను విషాదం నెలకొంది. శ్రీకాకుళం డీఎస్పీ మహేంద్ర, సీఐ ఆదాం, ఎస్ఐ వై.కృష్ణ ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

చట్టాలపై న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేయాలి

- కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
- సీనియర్లు జూనియర్లకు సూచనలు, సలహాలు ఇవ్వాలి
- న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య సమన్వయంతోనే నాణ్యమైన తీర్పులు
- సదస్సులో హైకోర్టు న్యాయమూర్తులు



సదస్సును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

నరసాపురం: చట్టాలపై న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ సూచించారు. కొత్త చట్టాలపై న్యాయవాదులు అవగాహన పెంచుకోవాలన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వైఎన్ కళాశాలలో నరసాపురం, పాలకొల్లు బార్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. దీనికి ఏపీ బార్ కౌన్సిల్ సహకారం అందించింది. ఈ సదస్సుకు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య మంచి వాతావరణం ఉండాలన్నారు. ప్రతి వ్యక్తీ బీఆర్ అంబేడ్కర్‌లా చదువుకోవాలన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించాలని చెప్పారు. ఈ అంశంపై న్యాయవాదులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆదర్శంగా నిలవాలని సూచించారు. న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య మాట్లాడుతూ కోర్టు వ్యవహారాలు.. విలువలు, క్రమశిక్షణతో సాగాలంటే సీనియర్ న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. సీనియర్లు జూనియర్లకు మంచి సూచనలు, సలహాలు ఇచ్చి ముందుకు నడిపించాలని కోరారు. న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు వృత్తి విలువలు పాటిస్తూ కోర్టుల గౌరవాన్ని కాపాడాలన్నారు. కాగా పలు చట్టాలు, కోర్టు వ్యవహారాల్లో పాటించాల్సిన పద్ధతులపై న్యాయమూర్తులు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, కౌన్సిల్ సభ్యులు కలిగినీడి చిదంబరం, బీవీ కృష్ణారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎ.రామిరెడ్డి కూడా మాట్లాడారు. న్యాయమూర్తులను నరసాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, నరసాపురం కోర్టు జడ్జిలు పి.విజయదుర్గ, వై.శ్రీనివాసరావు, వి.గౌరీ శంకరరావు, కె.శ్రీనివాస్, ఉషారాణి, జిల్లా ఎస్పీ రవిప్రకాష్, నరసాపురం, పాలకొల్లు బార్ అసోసియేషన్ల అధ్యక్షులు కామన బుజ్జి, జీవీ సుబ్బారావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నారాయణ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

- షాక్‌కు గురై గుండెపోటుతో వార్డెన్ మృతి
- హాస్టల్ గదిలో ఉరేసుకున్న ఇంజినీరింగ్ విద్యార్థి
- యాజమాన్యం ఒత్తిడే కారణం!
- విద్యార్థి బ్యాగులో కత్తి.. స్వాధీనం చేసుకున్న పోలీసులు



ధరణేశ్వరరెడ్డి (ఫైల్)

గూడూరు రూరల్ (తిరుపతి జిల్లా): గూడూరు సమీపంలో ఉన్న నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఒకే రోజు రెండు మరణాలు చోటుచేసుకున్నాయి. ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థి హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఆ విషయం తెలియడంతో షాక్‌కు గురైన వార్డెన్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ ఘటనలతో కళాశాల విద్యార్థులు, సిబ్బంది హతాశులయ్యారు.

పోలీసుల కథనం ప్రకారం.. వైఎస్సార్ జిల్లా పులివెందులకు చెందిన ధరణేశ్వరరెడ్డి (21) నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఉదయం కళాశాలకు వెళ్లి వచ్చిన విద్యార్థి గదిలో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి ఈ విషయాన్ని సహచర విద్యార్థులు గుర్తించి వార్డెన్ శ్రీనివాసులునాయుడు (57)కు చెప్పారు. దీంతో వార్డెన్ షాక్‌కు గురయ్యారు. గుండెపోటుతో అక్కడే కుప్పకూలిపోయారు. ఆయన్ని హాస్టల్ సిబ్బంది ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. విద్యార్థి ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరించిన అనంతరం విద్యార్థి మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థిపై ఒత్తిడి?

విద్యార్థిని కళాశాల యాజమాన్యం ఒత్తిడికి గురిచేయడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మూడు రోజులుగా కళాశాలలో నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ ఇన్‌స్పెక్షన్ జరుగుతోందని, ఈ కారణంగా విద్యార్థులను రికార్డుల కోసం, ఇతరత్రా తీవ్రంగా ఒత్తిడికి గురి చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. గతంలో కూడా ఈ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు యాజమాన్యం ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు అతని కుటుంబంలో కలహాలే కారణమని యాజమాన్యం చెబుతోంది. ఇదిలా ఉంటే విద్యార్థి బ్యాగులో ఓ కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఏయూ ఆచార్యుల పరిశోధనపత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డ్

ఏయూక్యాంపస్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యుల పరిశోధన పత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డ్, నగదు పురస్కారం లభించాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ప్రచురించే ప్రతిష్టాత్మక జర్నల్‌లో ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు జీఎంజే రాజు, జీవీఎస్ శర్మ, కేవీ రమేష్, సి.భాస్కరశర్మ రూపొందించిన పరిశోధన పత్రం ప్రచురితమైంది. ఈ పత్రానికి మూడు విభాగాల్లో కెమికల్ వీక్లీ అవార్డ్, ఐఐసీహెచ్ఈ ఎన్ఆర్‌సీ అవార్డ్, కూలూర్ మెమోరియల్ అవార్డ్ లభించాయి. ఈ మేరకు ఏయూ ఆచార్యులకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ సంస్థ ధ్రువీకరణ పత్రాలను అందించింది.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-టెండరు నోటీస్ నం.02-2023 తేది: 02-02-2023

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజనీర్ / కోఆర్డినేషన్ / గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01 టెండరు నం. Engg-GTL-నార్త్-1340 పని వివరణ: గుంతకల్ డివిజన్ -DEN/నార్త్ అధికారపరిధి: చిక్సుగూర్ స్టేషన్ వద్ద ట్రాక్ మెషిన్ సైడింగ్ ఏర్పాటు చేయుట ప్రకటిత విలువ: రూ. 1,05,25,763.53 పైసలు, బయానా: రూ. 2,02,600.00 పైసలు.

క్ర.సం. 02 టెండరు నం. Engg-GTL సౌత్-1341 పని వివరణ: (SW I) రేణిగుంట - గూడూర్ సెక్షన్: YLK-KHT మధ్య రైల్వే కిమీ.55/5-7 వద్ద LC గేట్ నం. 24 ద్వారా ట్రాఫిక్ మళ్ళింపు మరియు YLK-KHT స్టేషన్ల మధ్య రైల్వే కిమీ. 56/21-23 వద్ద లెవల్ క్రాసింగ్ నం.25 తొలగింపు. (SW II) RU-GY సెక్షన్-SF యార్డ్‌లో SF-KOU స్టేషన్ల మధ్య రైల్వే కిమీ. 167/3-5 వద్ద LC No.81 తొలగింపు మరియు రైల్వే కిమీ 166/7-9 వద్ద LC గేట్ నం.80 ద్వారా ట్రాఫిక్ మళ్ళింపు ప్రకటిత విలువ: రూ. 3,10,82,169.80 పైసలు, బయానా: రూ. 3,05,400.00 పైసలు.

క్ర.సం. 03 టెండరు నం. Engg-GTL బ్రిడ్జెస్-1342 పని వివరణ: GTL డివిజన్: SW - I: RU-GY సెక్షన్: RU-GY సెక్షన్ లో కిమీ. 176/8-9 వద్ద స్పాన్ 3x12.20m తో Br No.256 UP యొక్క PSC స్లాబ్స్‌తో స్టీల్ గర్డర్ బ్రిడ్జెస్ ప్రతిపాదిత రీప్లేస్‌మెంట్ SW-II: GDR-RU సెక్షన్: GDR-RU సెక్షన్‌లో కిమీ. 39-9-11 వద్ద కిమీ 17/17-19 మరియు 46 UP (2x12.20m) స్పాన్ 3x12.20m తో Br No.13 UP యొక్క PSC స్లాబ్స్‌తో స్టీల్ గర్డర్ బ్రిడ్జెస్ ప్రతిపాదిత రీప్లేస్‌మెంట్ ప్రకటిత విలువ: రూ. 3,71,89, 430.66 పైసలు, బయానా: రూ. 3,36,000.00 పైసలు.

క్ర.సం. 04 టెండరు నం. Engg-GTL బ్రిడ్జెస్-1343 పని వివరణ: GTL డివిజన్: RU-GY సెక్షన్ లో కిమీ. 321/28-30 వద్ద 45 డిగ్రీస్ Skew (2x9.00) (SQ) 10.20 (SK) గా PSC స్లాబ్స్‌తో స్టీల్ గర్డర్ బ్రిడ్జెస్ నం.649 UP & DN ప్రతిపాదిత రీప్లేస్‌మెంట్ ప్రకటిత విలువ: రూ. 1,66,80,847.98 పైసలు, బయానా: రూ. 2,33,400.00 పైసలు.

క్ర.సం. 05 టెండరు నం. Engg-GTL-Coord-1344 [illegible] రూ. 79,82,528.70 పైసలు, బయానా: రూ. 1,59,700.00 పైసలు.

ముగింపు తేది మరియు సమయం: 28-02-2023న 15.00 గం॥ [illegible] http://www.ireps.gov.in [illegible]

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంతకల్

ఓపెన్ ఇ-టెండరు నోటీస్ నం.B/E EGS 15/2022-23 తేది: 03-02-2023

[illegible]

క్ర.సం.01 టెండరు నం.: B/E 29/EGS/26/22-23 [illegible]

క్ర.సం.02 టెండరు నం.: B/E 29/EGS/28/22-23 [illegible]

కాంట్రాక్టర్లు [illegible] www.ireps.gov.in [illegible]

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

A0172

టెండరు నోటీసులు, నిబంధనలు / వివరాల కోసం, టెండరు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

ADVT. No. 1/2023

భారత పార్లమెంట్

(రిక్రూట్‌మెంట్ బ్రాంచ్, లోక్‌సభ సెక్రటేరియట్)

లోక్‌సభ సెక్రటేరియట్‌లో **కాంట్రాక్చువల్ ప్రాతిపదికన ప్రాంతీయ భాషల కోసం కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ ఎంప్యానల్‌మెంట్** కొరకు అర్హతగల అనధికారిక భారత పౌరులు మరియు లోక్‌సభ మరియు రాజ్యసభ సెక్రటేరియట్లు, కేంద్ర/ రాష్ట్రప్రభుత్వం(లు), స్టేట్ లెజిస్లేచర్ సెక్రటేరియట్లు, అటానమస్ సంస్థలు, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ(లు), భారత సుప్రీం కోర్టు/ హైకోర్టులు మరియు స్థానిక సంస్థల నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగు(లు) అందరి నుండి ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి.

21 ప్రాంతీయ భాష(ల) కోసం కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ ఎంప్యానల్‌మెంట్	ఎంప్యానల్ చేయబోయే కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ సంఖ్య
అస్సామీ/ బెంగాలి/ బోడో/ డోగ్రి/ గుజరాతీ/ కన్నడ/ కశ్మీరి/ కొంకణి/ మైథిలి/ మలయాళం/ మణిపురి/ మరాఠి/ నేపాలి/ ఒడియా/ పంజాబీ/ సంస్కృత్/ సంతాలీ/ సింధి/ తమిళ్/ తెలుగు/ ఉర్దూ	(ప్రతీ ప్రాంతీయ భాష కోసం 05 (ఐదు)) ➢ ప్రతీ ప్రాంతీయ భాష అంటే బోడో, గుజరాతీ, కొంకణి, మైథిలి, సంతాలీ మరియు సింధి కోసం కాంట్రాక్చువల్ ప్రాతిపదికన 05 (ఐదు) కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ ఎంప్యానల్ చేయబడును. ➢ ఇతర ప్రాంతీయ భాషలు అంటే అస్సామీ, బెంగాలి, డోగ్రి, కన్నడ, కశ్మీరి, మలయాళం, మణిపురి, మరాఠి, నేపాలి, ఒడియా, పంజాబీ, సంస్కృత్, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ కోసం కాంట్రాక్చువల్ ప్రాతిపదికన ఎంప్యానల్ చేయబోయే కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ సంఖ్య నిర్ణీత సమయంలో తెలియజేయబడును/ పేర్కొనబడును. (ప్రాంతీయ భాషల కోసం ఎంప్యానల్ చేయబోయే కన్సల్టెంట్ ఎంటర్‌ప్రీటర్స్ సంఖ్య నిర్ణీత సమయంలో www.loksabha.nic.in వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడును)

దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 03.03.2023. తదుపరి వివరాలు మరియు నిర్దేశిత దరఖాస్తు ఫారం కోసం దర్శించండి: www.loksabha.nic.in లో Recruitment > Advertisements & Notices లింకు క్రింద. ఏదేని తదుపరి సమాచారం కోసం కాలానుగతంగా పై వెబ్‌సైట్ దర్శించండి.

CBC 31201/11/0005/2223

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ సి. రవిశంకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 8008222340	బ్రాంచ్ చిరునామా: స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ (బ్రాంచ్ కోడ్: 04106), 5-9-76, రెండవ అంతస్తు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001
మెసర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్ (ఇంతకు ముందు శ్రీనివాస ప్రొఫైల్స్ & టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్), సర్వే నం. 1/2, 1/3, 1/7, 1/8, 6/8 మరియు 6/3, సిరిపురం గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా.	1. శ్రీ వి.వి. సత్యనారాయణ తండ్రి వి. నరసింగరావు, ఫ్లాట్ నం. 18, అల్లైడ్ హౌసింగ్ సొసైటీ, ఎస్.పి. బంగళా దగ్గర, మయూరి జంక్షన్, విజయనగరం-3
2. శ్రీ వి.వి. రామేశ్వరరావు తండ్రి వి. నరసింగరావు, ఫ్లాట్ నం. 18, అల్లైడ్ హౌసింగ్ సొసైటీ, ఎస్.పి. బంగళా దగ్గర, మయూరి జంక్షన్, విజయనగరం-3	3. శ్రీ బాదం కృష్ణ మూర్తి తండ్రి బి. పెంటయ్య, FF-2, 4-47-8, బాదం రెసిడెన్సీ, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17
4. శ్రీమతి బాదం రత్నమాల భర్త శ్రీ బాదం కృష్ణమూర్తి, FF-2, 4-47-8, బాదం రెసిడెన్సీ, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17	5. శ్రీ బాదం సాంబమూర్తి తండ్రి బి.పెంటయ్య, డి.నం. 11-169ఎ, గర్భం గ్రామం, బైరిపురం పోస్ట్, మెరకముడిదం మండలం, విజయనగరం జిల్లా-535102
6. శ్రీమతి బాదం పార్వతి భర్త బి.సాంబమూర్తి డి.నం. 11-169ఎ, గర్భం గ్రామం, బైరిపురం పోస్ట్, మెరకముడిదం మండలం, విజయనగరం జిల్లా-535102	7. శ్రీ వి. వేణుగోపాల్ తండ్రి నరసింగరావు, ఫ్లాట్ నం. 35, శ్రీనివాస్ నగర్, ఎన్‌సిఎస్ రోడ్, విజయనగరం-1
8. శ్రీ జల్లు కళ్యాణ్‌రాం, తండ్రి జె.రామారావు, 15-155, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	9. మెసర్స్ వి.బి. కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు శ్రీ వి.వి.సత్యనారాయణ డైరెక్టర్, సర్వే నం. 65 భాగం, రాజుల తాళ్ళవలస, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా-531163

అనుబంధం-IV A

(రూల్ 6 (2) మరియు 8(6) కు నిబంధనలు చూడండి)

చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2)మరియు 8(6)కు నిబంధనలతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ హామీ కల్పించిన దిగువ వివరించిన చర/ స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినవని, రుణగ్రహీత:మెసర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్ (ఇంతకు ముందు శ్రీనివాస ప్రొఫైల్స్ & టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్) మరియు గ్యారంటార్లు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం 20.10.2016 నాటికి రూ.21,08,61,076/- (ఇరవై ఒక్క కోట్ల ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + 20.10.2016 నుండి వడ్డీ బకాయి + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి (రుణగ్రహీత/ గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన ఏదేని మొత్తం మరియు డిమాండ్ నోటీస్ జారీచేసిన తరువాత ఆస్తుల వేలం అమ్మకం ద్వారా రికవరీ చేసిన దానిని తగ్గించి) రాబట్టుకొనుటకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై 02.03.2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఆస్తుల రిజర్వు ధర, వేలం తేది మరియు సమయం దిగువ తెలిపిన విధంగా ఉన్నాయి.

1) శ్రీ వి.వి. సత్యనారాయణ	2) శ్రీ వి.వి. రామేశ్వరరావు	3) శ్రీ బాదం కృష్ణ మూర్తి
4) శ్రీమతి బాదం రత్నమాల	5) శ్రీ బాదం సాంబమూర్తి	6) శ్రీమతి బాదం పార్వతి
7) శ్రీ వి. వేణుగోపాల్	8) శ్రీ జల్లు కళ్యాణ్‌రాం	9) మెసర్స్ వి.బి. కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్

అమ్మకం కోసం ఆస్తుల వివరణ

గమనిక: లాట్ నం. 1 నుండి 4 లకు సంబంధించి మొదటి చార్జ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరున కల్పించబడింది మరియు రెండవ చార్జ్ కెనరా బ్యాంక్ (ఇంతకుముందు సిండికేట్ బ్యాంక్) పేరున కల్పించబడింది.

ఆస్తి నం.I (లాట్ నం. 1): మెసర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నం. 1/2, 1/3, 1/7, 1/8, 6/8, మరియు 6/3, సిరిపురం గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లాకు చెందిన మొత్తం ప్లాంట్ మరియు మెషినరీ, రా మెటీరియల్స్, ఫినిష్డ్ గూడ్స్, స్టాక్స్, విడిభాగాలు, రిసీవబుల్స్ మరియు ఇతర కరెంట్ అసెట్స్ తాకట్టు.

రిజర్వ్ ధర: రూ.6,63,00,000/- బయానా:రూ.66,30,000/- వేలం తేది: 02.03.2023
వేలం సమయం: మ.12.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,00,000/-

ఆస్తి నం.II (లాట్ నం. 2): (లాట్-2 అమ్మకం నిర్ధారణ లాట్-1 అమ్మకం నిర్ధారణకు లోబడి ఉంటుంది) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయనగరం వద్ద మెసర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలిగి ఉండి విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, సిరిపురం గ్రామం, సర్వే నం. 1/2, 1/3, 1/7, 1/8, 6/8, మరియు 6/3, వద్ద గల 3.491/3 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండి మెసర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భవనం మరియు ఇతర స్థిరాస్తులతో పాటు భూమి యావత్తు. డాక్యుమెంట్ నం. 1364/2009, తేది:02.06.2009 ప్రకారం. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ సి.హెచ్. శ్రీరాము మూర్తి మరియు శ్రీ అవతారం యొక్క భూమి, దక్షిణం: రోడ్, తూర్పు: శ్రీ ఎస్. బంగారయ్య మరియు శ్రీ యు. అప్పల స్వామి యొక్క భూమి, పశ్చిమం: రోడ్. డాక్యుమెంట్ నం. 1365/2009, తేది: 15.06.2009 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: శ్రీ వి.వి. సత్యనారాయణ భూమి, దక్షిణం: గోర్జ, తూర్పు: శ్రీ వి.వి. సత్యనారాయణ భూమి, పశ్చిమం: శ్రీ వి.వి. సత్యనారాయణ భూమి.

రిజర్వ్ ధర: రూ.2,36,00,000/- బయానా:రూ.23,60,000/- వేలం తేది: 02.03.2023
వేలం సమయం: మ.12.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-

ఆస్తి నం.III (లాట్ నం. 3): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆనందపురం వద్ద నమోదై ఉండి డాక్యుమెంట్ నం. 441/2009 తేది:25.03.2009 మరియు డాక్యుమెంట్ నం. 602/1998, తేది: 30.03.1998, మెసర్స్ వి.బి. కోల్డ్ స్టోరేజ్ లిమిటెడ్‌కు చెంది ఉండి విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, తాళ్ళవలస గ్రామం, పట్టా నం. 395, సర్వేనం. 65, 65/పి లో గల గ్రౌండ్ + 3 అంతస్తులు కలిగిన ఆర్.సి.సి భవనంతో ఎకరాలు 0.83 + ఎకరాలు 0.20 మొత్తం ఎకరాలు 1.03 [illegible]

రిజర్వ్ ధర: రూ.4,24,00,000/- బయానా:రూ.42,40,000/- వేలం తేది: 02.03.2023
వేలం సమయం: మ.12.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-

ఆస్తి నం.IV (లాట్ నం. 4): [illegible]

రిజర్వ్ ధర: రూ.3,50,00,000/- బయానా:రూ.35,00,000/- వేలం తేది: 02.03.2023
వేలం సమయం: మ.12.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-

[illegible] లేదా 9100040564 పై సంప్రదించవచ్చును.

గమనిక: ఇ-వేలం తేదీకి ముందు బకాయిల మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా అవుతుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) http://www.sbi.co.in (b) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 04.02.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-520002
ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 10-03-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది: 10.03.2023 | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.03.2023, సాయంత్రం గం॥ 4.30 ని॥ల లోపు

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఎస్ఎమ్ఇ బ్రాంచ్, పటమట మెసర్స్ అను & అభి మిని థియేటర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యలగాల రామకృష్ణ (లేటు) మరియు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన న్యాయపర వారసులు వై.గోవర్ధనమ్మ, భర్త: వై సైదులు, వై.కృష్ణకుమారి, భర్త: వై రామకృష్ణ, వై. అనూష, తండ్రి: వై రామకృష్ణ & వై అవినాష్, తండ్రి: వై రామకృష్ణ	రూ. 400.75 లక్షలు	ఆస్తి నెం-1: కృష్ణా జిల్లా నందిగామ మండలం, నందిగామ గ్రామ పంచాయితీ & గ్రామం, ఆర్.ఎస్ నెం. 514/1ఎ37, డోర్.నెం. 31-16/ఎ, డాక్యుమెంట్ నెం.4411/2010, తేది: 03-11-2010, ప్రకారం శ్రీ యలగాల రామకృష్ణ (లేటు), తండ్రి: వై. సైదులు పేరున గల 968 చ॥గజ॥ల స్థలంలోని సినిమా థియేటర్ బిల్డింగ్ యావత్తు ఆస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 109.19 లక్షలు	రూ. 10.92 లక్షలు
ఆస్తి నెం-2: కృష్ణా జిల్లా నందిగామ మండలం, నందిగామ గ్రామ పంచాయితీ & గ్రామం, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆర్.ఎస్ నెం. 514/1ఎ37, డోర్. నెం. 31-16/ఎ, 968 చ॥గజ॥ల స్థలంలోని సినిమా థియేటర్ ఎక్విప్‌మెంట్ యావత్తు ఆస్తి. ఆస్తి నెం.1 అనగా ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్ అమ్మకం అనేది ఆస్తి నెం.2 అనగా ప్లాంట్ మరియు మెషినరీ యొక్క అమ్మకమునకు లోబడి ఉంటుంది.			రూ. 56.99 లక్షలు	రూ. 5.70 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 03.03.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి (ఫోన్: 8331011695) గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, విజయవాడ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 08.03.2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

తేది: 24.01.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 5-2-2023



వాణి అని ఎందుకు పెట్టారంటే?

వాణీ జయరామ్ అసలు పేరు 'కలైవాణి'. పదకొండు మంది పిల్లల్లో ఎనిమిదో సంతానం అయిన వాణి నామకరణ వేడుక చేయడానికి ఆమె తల్లిదండ్రులకు ఆర్థిక కష్టాలొచ్చాయట. దీంతో వాణి పదిరోజుల పాపగా ఉన్నప్పుడు ఓ సిద్ధాంతి దగ్గరకు వెళ్లి మా పాపకు ఏదైనా పేరు సూచించమని అడిగితే 'పాపకు పూర్వజన్మ పుణ్యఫలం ఉంది. దేవుణ్ణి తేనెతో అభిషేకాలు చేసింది. అందుకే 'కలైవాణి' అని పేరు పెట్టండి' అని ఆ సిద్ధాంతి చెప్పారట. ఆ సమయంలో సిద్ధాంతి మాటలకు దురైస్వామి హాయిగా నవ్వుకున్నప్పటికీ, పాప భవిష్యత్తు గురించి ఇప్పుడే కలలు కనడం ఎందుకని అనుకున్నారట. కానీ పేరు మాత్రం కలైవాణి అని పెట్టారు. సిద్ధాంతి చెప్పినది నిజం అయింది. సినీ గాయనిగా, భక్తి గీతాల గాయనిగా వాణి ఎంతటి విశేష ప్రతిభ కనబరిచారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఇక తన తల్లి పద్మావతి తెలుగువారు కాబట్టి తెలుగులోనూ మంచి పాటలు పాడటం పట్ల వాణి పలు సందర్భాల్లో ఆనందం వ్యక్తం చేశారు.

స్కూల్ సెలబ్రిటీ

తమిళనాడులోని వెల్లూరులో జన్మించిన వాణీ జయరామ్ విద్యాభ్యాసం అక్కడే ప్రారంభమైంది. అయితే చెన్నై వెళితే తమ పిల్లలకు మరింత సంగీతం నేర్పవచ్చనే ఉద్దేశంతో చెన్నైకి మారారు దురైస్వామి, పద్మావతి. దీంతో ఐదో తరగతి నుంచి వాణి చదువు చెన్నైలో సాగింది. టీఆర్ బాలసుబ్రమణియన్, త్రివేండ్రం ఆర్.ఎస్ మణి వంటి సంగీత విద్వాంసుల దగ్గర శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటూనే మరోవైపు చదువుల్లో కూడా విశేషంగా రాణించారు వాణి. క్లాస్‌లో టాపర్. కాగా పదేళ్ల వయసులో ఆల్ ఇండియా రేడియోలో స్కూల్ తరపున ఓ పాటల కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా వాణి గొంతు బయటి ప్రపంచానికి వినిపించింది. ఆమె గొంతు, సంగీతం సూపర్‌హిట్ కావడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ అవకాశాలు వచ్చాయి. స్కూల్‌లోనే సెలబ్రిటీ అయిపోయారు. తోటి విద్యార్థులే వాణి దగ్గర ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు. ఆ తర్వాత సినీ గాయనిగా ఎన్నో ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు.



ఇంట్లో ఒప్పించి సినీ గాయనిగా...

వాణీ జయరామ్ సంగీత ప్రియుల కుటుంబంలోనే జన్మించినప్పటికీ వారి కుటుంబ సభ్యులకు సినిమా సంగీతం పట్ల మంచి అభిప్రాయం ఉండేది కాదు. సినిమాలు, సినిమా పాటలు వారి ఇంట్లో నిషేధం. సంగీతం అంటే వారి దృష్టిలో శాస్త్రీయ సంగీతమే. అయితే వాణీకి సినిమాల్లో నేపథ్య గాయనిగా పేరు తెచ్చుకోవాలని కల. కానీ ఆమె తల్లి పద్మావతి ఇష్టపడలేదు. ఇంట్లో ఒప్పించి, స్వయంకృషితో తన కలను నెరవేర్చుకున్నారు వాణి. కూతురి కీర్తి చూసి, తల్లి సంతోషించారు. అయితే వాణి విజయాలను ఆమె తండ్రి దురైస్వామి చూడలేకపోయారు. 1969లోనే ఆయన మరణించారు. తన సక్సెస్‌ను తండ్రి చూడలేక పోవడం కాస్త బాధ కలిగించిందని వాణి ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

ఒకేరోజులో చెన్నై.. బెంగళూరు!

భర్త వృత్తిరీత్యా ముంబయ్‌లో స్థిరపడినప్పుడు హిందీ సినిమాలకు పాటలు పాడటం మొదలుపెట్టారు వాణి. అయితే అక్కడ పలు కారణాల వల్ల అవకాశాలు సరిగ్గా రాకపోవడంతో మద్రాస్‌కు మకాం మార్చారు. ఆ టైమ్‌లో ఎక్కడ విన్నా వాణి గొంతే. ఒకేరోజు ఇటు మద్రాస్ అటు బెంగళూరులో రికార్డింగ్ ఉంటే.. ఉదయం ఫ్లయిట్‌లో బెంగళూరు వెళ్లి, పాడి అదే రోజు మద్రాస్ చేరుకుని తమిళ సినిమాకి పాడారు. దాదాపు నాలుగేళ్ల పాటు ఇలానే సాగింది.

మూగబోయిన వాణి

● ప్రముఖ గాయని వాణీ జయరామ్ కన్నుమూత ● అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



వాణీ జయరామ్
(1945-2023)

'తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ'.. ఎంత కమ్మని గొంతు. ఉషోదయం వేళ మనసుని ఉల్లాసంగా తట్టిలేపే మృదు మధురమైన కంఠస్వరం వాణీ జయరామ్ సొంతం.. అలాంటి ఆ కంఠస్వరం మూగబోయింది. ప్రముఖ గాయని వాణీ జయరామ్ (78) కన్నుమూశారు. చెన్నైలోని నుంగంబాక్కమ్‌లో ఉన్న తన స్వగృహంలో అనుమానాస్పద స్థితిలో మరణించారామె. వాణి నుదురు, భుజంపై రక్తపు గాయాలు ఉండడంతో ఆమె మృతిపై అనుమానాలు నెలకొన్నాయి. పోలీసులు ఐపీసీ 174 సెక్షన్ కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంటిలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. అలాగే ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. వాణి మృతదేహానికి ఓమందూరార్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం కేసు విచారణ ముమ్మరం అయ్యే సూచనలున్నాయి.

తమిళనాడులోని వెల్లూరులో దురైస్వామి, పద్మావతిలకు 1945 నవంబరు 30న జన్మించారు వాణీ జయరామ్. ఆమె అసలు పేరు కలైవాణి. పదకొండు మంది పిల్లల్లో వాణి ఎనిమిదో సంతానం. ఆమె తల్లి పద్మావతి కర్నూలులో జన్మించడంతో వాణికి తెలుగులో పాడటం అలవాటైంది. రంగరామానుజ అయ్యంగార్ వారి వద్ద పద్మావతి సంగీత శిక్షణ పొందారు. తన కుమార్తె వాణిని కూడా ఆయన వద్దే కర్ణాటక సంగీత శిక్షణ కోసం చేర్పించారామె. వెల్లూరులో వాణి నాలుగో తరగతి పూర్తయ్యాక, ఆమెకు మరింత మంచి సంగీత శిక్షణ ఇప్పించేందుకు వారి కుటుంబం చెన్నైకి తరలి వెళ్లింది. ప్రఖ్యాత సంగీత విద్వాంసులు జీఎస్ బాలసుబ్రహ్మణ్యం శిష్యుడైన టీఆర్ బాలసుబ్రహ్మణ్యం వద్ద సంగీతం నేర్చుకున్నారు వాణి. తన ఎనిమిదవ ఏటనే మద్రాసులో ఆకాశవాణిలో పాడారు. పదేళ్ల నుంచే పూర్తి స్థాయి కర్ణాటక శాస్త్రీయ సంగీత కచేరీలు చేశారామె. స్కూలులో 22 వేర్వేరు కళలతో బహుముఖ ప్రజ్ఞ కలిగిన స్టూడెంట్‌గా అవార్డును పొందారు వాణి. బీఏ ఎకనామిక్స్ చదువుతున్న సమయంలో కళాశాలల స్థాయిలో డిబేట్ కార్యక్రమాల్లో బహుమతులు పొందారామె. చదువు పూర్తయ్యాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెన్నై బ్రాంచిలో ఉద్యోగంలో చేరారు వాణి. 1967లో ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత 1969లో జయరామ్‌ని వివాహం చేసుకుని, ముంబయ్‌కి వెళ్లారు వాణి. భర్త జయరామ్ ప్రోత్సాహంతో ఉస్తాద్ అబ్దుల్ రెహ్మాన్ ఖాన్ వద్ద హిందుస్తానీ శాస్త్రీయ సంగీత శిక్షణను పొందారామె. ఆ సమయంలోనే బ్యాంకు ఉద్యోగానికి స్వస్తి చెప్పి పూర్తి స్థాయి సంగీత సాధనకు సమయాన్ని వెచ్చించారామె. కర్ణాటిక్, హిందుస్తానీ సంగీతాలను నేర్చుకున్న ఆమె 1969లో ముంబయ్‌లో తొలి కచేరి ఇచ్చారు. సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్‌కి ఆమె గొంతు నచ్చడంతో 1971లో హృషికేశ్ ముఖర్జీ దర్శకత్వంలో వచ్చిన 'గుడ్డి' చిత్రంలో తొలిసారి పాట పాడే అవకాశమిచ్చారు. ఆ చిత్రం కోసం వాణీ జయరామ్ పాడిన 'బోలె రే పపీ హరా..' పాటకు మంచి స్పందన వచ్చింది. వాణికి 'తాన్సేన్ సమ్మాన్, బెస్ట్ ప్రామిసింగ్ సింగర్, ఆలిండియా సినీగోయర్స్' వంటి అవార్డులు దక్కాయి. ఇక 'అభిమానవంతుడు' (1973) చిత్రంలో 'ఎప్పటివలె కాదురా స్వామి' అనే పాటను వాణీ జయరామ్‌తో పాడించారు దర్శకుడు ఎస్.పి. కోదండపాణి. తెలుగులో ఆమెకు ఇదే తొలి చిత్రం. 1974లో ముంబయ్ నుండి చెన్నైకి వచ్చి స్థిరపడిన ఆమె తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, భోజ్‌పురి, మరాఠీ, ఒరియా.. ఇలా 14 భాషల్లో పదివేలకుపైగా పాటలు పాడారు. కేవీ మహదేవన్, ఎం.ఎస్. విశ్వనాథన్, ఇళయరాజా, పెండ్యాల, చక్రవర్తి, సాలూరి రాజేశ్వర రావు వంటి సంగీత దర్శకుల సినిమాల్లో ఎక్కువ పాటలు పాడారామె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అపూర్వ రాగంగళ్' చిత్రానికి తొలిసారి జాతీయ పురస్కారం అందుకున్నారామె. ఆ తర్వాత 'శంకరాభరణం' చిత్రంలోని 'మానస సంచరరే..' గీతానికి ఆమెకు రెండోసారి జాతీయ పురస్కారం దక్కింది. 'స్వాతికిరణం'లోని 'ఆనతి నీయరా హరా..' పాటకు ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డు అందుకున్నారు వాణి. జాతీయ స్థాయిలోనే తెలుగు, గుజరాతీ, ఒడియా, తమిళ భాషల్లో ప్రాంతీయ స్థాయి ఉత్తమ గాయని అవార్డులు పొందారామె. 'కలైమామణి, సంగీత పీఠ్ సమ్మాన్, ఎంకే త్యాగరాజ భాగవతార్ జీవన సాఫల్య పురస్కారం, ఫిలింఫేర్ జీవన సాఫల్య పురస్కారం, కాముకర అవార్డు, సుబ్రహ్మణ్య భారతి అవార్డు, ఘంటసాల జాతీయ పురస్కారం, దక్షిణ భారత మీరా అవార్డు' వంటి ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు వాణీ జయరామ్.



● తొలి సినిమా పాట రికార్డింగ్‌లో వాణీ జయరామ్, వసంత దేశాయ్, హృషికేశ్ ముఖర్జీ, జయబాదురి

సినిమా పాటలే కాదు.. ఎన్నో భక్తి గీతాలను, లలిత గీతాలను ఆలపించారు వాణి. 'మొరటోడు' చిత్రంలోని 'హే కృష్ణా మళ్లీ నీవే జన్మిస్తే' పాటతో పాటు 'ప్రేమలేఖలు'లోని 'ఈరోజు మంచిరోజు' అంటూ సుశీలతో కలసి పాడిన పాట తనకెంతో ఇష్టం అని వాణి గతంలో పేర్కొన్నారు. తమకు పిల్లలు లేకున్నా ఆ లోటును సంగీతమే తీర్చిందని చెప్పేవారామె. వాణి భర్త జయరామ్ 2018లో మృతి చెందారు. కాగా సంగీత రంగానికి ఆమె చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022కిగాను ఇటీవల 'పద్మ భూషణ్' అవార్డు ప్రకటించింది. అయితే ఆ పురస్కారాన్ని స్వీకరించకుండానే వాణి ఈ లోకాన్ని వదిలి వెళ్లడం బాధాకరం. ఆమె మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. నేడు ఆమె భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

భర్త ప్రోత్సాహంతో...



● భర్త జయరామ్‌తో...

ప్రతి మగాడి విజయం వెనక మహిళ ఉంటుందంటారు. కానీ వాణీ జయరామ్ విజయం వెనక ఆమె భర్త జయరామ్ ఉన్నారు. పెళ్లి తర్వాత కూడా సంగీతంలో ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. ముంబయ్‌లోని ఇండో-బెల్జియం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా చేసిన జయరామ్ సంగీతప్రియులు. పండిట్ రవిశంకర్ దగ్గర ఆరేళ్లు ఆయన సితార్ నేర్చుకున్నారు. వాణీతో వివాహం తర్వాత తన భార్యలోని సంగీత ప్రావీణ్యతను గుర్తించారు జయరామ్. ఆల్రెడీ కర్ణాటిక్, శాస్త్రీయ సంగీతాలను ఔపోసన పట్టిన ఆమెను హిందుస్థానీ సంగీతాన్ని కూడా నేర్చుకోవాలని కోరారు జయరామ్. కేవలం నేర్చుకోమని చెప్పడమే కాకుండా.. ఉస్తాద్ అబ్దుల్ రహమాన్ దగ్గర సంగీత పాఠాలు నేర్పించారు. ఉస్తాద్ అబ్దుల్ రహమాన్ శిష్యరికంలో ఆరు నెలల కఠోర శిక్షణ తర్వాత హిందుస్థానీ సంగీతంలో కూడా వాణి ప్రతిభ చూపారు. 18 గంటల పాటు ఏకధాటిగా శిక్షణ తీసుకున్న రోజులు కూడా ఉన్నాయి. ఇక బ్రహ్మాండంగా కచేరీలు చేసుకోవచ్చని వాణీకి భరోసా ఇచ్చారు రహమాన్. ఆత్మవిశ్వాసం, గురువు రహమాన్ ఇచ్చిన భరోసాతో చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి స్వస్తి పలికారు వాణి. 1969లో తొలిసారిగా ముంబయ్‌లో కచేరి ఇచ్చారామె. ఆ తర్వాత సినీ గాయనిగా ఎంతో బిజీ అయ్యారు.

సంగీతమే సంతానం... వాణీ జయరామ్ దంపతులకు సంతానం లేరు. సంగీతాన్నే సంతానంలా భావించారు. ''సంగీతంతో సంతానం లేని లోటు తీరిపోయిందనుకుంటాం'' అని పలు సందర్భాల్లో వాణి పేర్కొన్నారు.

➡ భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రసంశలు పొందారు వాణీ జయరామ్. ఓ కచేరీలో ఇందిరా గాంధీ తన ప్రతిభను ఎంతగానో మెచ్చుకున్నట్లు పలు సందర్భాల్లో వాణి స్వయంగా చెప్పారు.
➡ హేమమాలిని, వినోద్ ఖన్నా ప్రధాన తారాగణంగా గుల్జార్ దర్శకత్వంలో 1979లో హిందీలో 'మీరా' అనే చిత్రం వచ్చింది. ఈ సినిమాలో ఉన్న 13 పాటల్లో 12 పాటలను వాణీ జయరామ్ పాడటం విశేషం.
➡ గంగామహోత్సవ్, స్వామి హరిదాస్ ఫెస్టివల్, ఛండీఘడ్‌లోని పంచకుల, ఛిత్తోర్‌ఘడ్‌లో మీరా ఫెస్టివల్స్.. ఇలా పలు పండగలకు ఆమె కచేరిలు చేశారు. బద్రినాథ్‌లో రెండుసార్లు పాడారు.



● 'మీరా'లో హేమమాలిని



● డి.కె.పట్టమ్మాళ్, జయలక్ష్మి, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి, రాధ, ఎస్.జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి, వాణీ జయరామ్



● 'అందెల రవమిది'లో భానుప్రియ

లత–ఆశా–వాణి



● ఆశా భోంస్లే, లతా మంగేష్కర్

ఏ వృత్తిలో అయినా పోటీ సహజం. అలా వాణీ జయరామ్ బాలీవుడ్‌కి తన వాణి వినిపించడానికి వెళ్లినప్పుడు అప్పటికే అక్కడ 'స్టార్ సింగర్స్'గా వెలుగుతున్న అక్కచెల్లెళ్లు లతా మంగేష్కర్, ఆశా భోంస్లేల నుంచి గట్టి పోటీ ఎదురైంది. హిందీ చిత్రం 'గుడ్డి' (1971)లో పాడిన 'బోలె రే పపీ హరా..' పాట ద్వారా బాలీవుడ్‌కి పరిచయమై 'మధురమైన కంఠం' అని శ్రోతల నుంచి కితాబులు అందుకున్నారు వాణీ జయరామ్. అయినప్పటికీ ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాలేదు. లత, ఆశాలు వాణీకి అవకాశాలు రాకుండా చేశారనే ఓ టాక్ ఇప్పటికీ ఆ నోటా ఈ నోటా వినిపిస్తుంటుంది. ఇదే విషయం గురించి ఓ ఇంటర్వ్యూలో వాణీ జయరామ్ మాట్లాడుతూ – ''కెరీర్ పరంగా నేను ఎవరి పేర్లూ ఉద్దేశించి మాట్లాడను. లతాజీ, ఆశాజీ గొప్ప గాయనీమణులు. వాళ్లు నాకేమైనా చేశారా? చేయలేదా? అనే విషయం గురించి నేను మాట్లాడను. ఒకరు ఏం చేశారనే విషయంపై నేను ఓ నిర్ణయానికి రాకూడదు. అయితే హిందీలో నేను విజయాలు సాధించినప్పటికీ నన్ను పెద్దగా పట్టించుకోలేదు. అది దురదృష్టం. అలా ఎవరికీ జరగకూడదు'' అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆమె గాయనీమణులు శంషాద్ బేగం, సుమన్ కల్యాణ్‌పూర్‌ల పేర్లను ప్రస్తావించారు. ''శంషాద్, సుమన్‌లు మంచి సింగర్స్ అయినప్పటికీ అనుకున్నంతగా రీచ్ కాలేక పోయారు. ఇలా ఎందరికో జరిగి ఉండి ఉంటుంది. వారిలో నేను ఒకదాన్ని... అంతే. అయితే ఇలా జరగడానికి ఏదో ఒక కారణం ఉండే ఉంటుంది'' అని కూడా వాణి అన్నారు.

కొత్త నాయికలకు ఆ వాణీయే...

ఓ కొత్త హీరోయిన్ వెండితెరకు పరిచయం అవుతుందంటే వెంటనే వాణీ జయరామ్‌కు కబురు వెళ్లేది. అలా పలువురు హీరోయిన్లు నటించిన తొలి సినిమాకు పాటలు పాడారు వాణీ జయరామ్. శ్రీదేవి హీరోయిన్‌గా పరిచయమైన తొలి తమిళ ('మూండ్రు ముడుచ్చు – 'ఆడి వెళ్లి'), హిందీ (సోల్వా సావన్ – గోరియా హో గోరియా) చిత్రాల్లో పాటలు పాడారు వాణీ జయరామ్. అలాగే షబానా ఆజ్మీ, జూహీ చావ్లా, పర్వీన్ బాబీ, జయ బాధురీ హీరోయిన్లుగా పరిచయం అయిన తొలి చిత్రాలకు వాణీ జయరామ్ పాటలు పాడారు.



● 'గోరియా హో గోరియా' పాటలో శ్రీదేవి



● 'తెలిమంచు కరిగింది'లో... మంజునాథ్



● 'సాగర సంగమమే'లో ముచ్చెర్ల అరుణ

ప్రముఖుల నివాళి

తన మధురమైన గాత్రంతో సినీ సంగీతానికి విశేష సేవలందించి ఎంతోమంది హృదయాలను గెలిచారు వాణీ జయరామ్ గారు. పాన్ ఇండియా స్థాయిలో బలమైన శాస్త్రీయ పునాదిని నిర్మించారామె. వాణీగారి మృతి భారత సినీ పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలి.. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. **- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

* * *

వాణీ జయరామ్‌గారి మృతి బాధాకరం. 14 భాషల్లో 10 వేలకుపైగా పాటలు పాడిన ఆమె సినీ రంగానికి అందించిన సేవలు మరువలేనివి. ఆమె మృతి భారత సినీ పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటు.. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. **- కేసీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి**

* * *

ప్రఖ్యాత భారతీయ సినీ సంగీత గాయనీమణిగా ఖ్యాతి సంపాదించుకున్న 'కలైమామణి' వాణీ జయరామ్ మరణ వార్త చాలా బాధించింది. ఆమె లేని లోటును భారతీయ సినిమాలో ఎవరూ భర్తీ చేయలేరు. వాణీ జయరామ్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. **- ఎంకే స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి**

* * *

పదాలకు పదోన్నతి చేకూరేలా ఒక వినూత్నమైన బాణీతో ప్రపంచానికి ఎన్నో పాటలను బహుమతిగా ఇచ్చిన కోకిలలా జీవించిన వాణీ జయరామ్‌గారు ఇప్పుడు ప్రశాంతించారు. ఆవిడ పాటలు మనతోనే ఉంటాయి. **- కమల్‌హాసన్**

మీరు (వాణీని) నాకు పాడిన తొలి పాటనే మీకు నివాళిగా అర్పిస్తున్నాను. 'మేఘమే మేఘమే.. పాల్ నిలా తేయందదే. దేగమే తేయినుమ్ తేనొళీ వీసుదే.. ఎనక్కొరు మలర్ మాలై నీ వాంగ వేండుమ్' (తమిళ చిత్రం 'పాలవన్న చోలై'లోని పాట.. ఈ చిత్రం తెలుగులో 'మంచు పల్లకి'గా రీమేక్ అయింది. తెలుగులో 'మేఘమా..' పాటని ఎస్. జానకి పాడారు). పాటలో 'ఎనక్కొరు మలర్ మాలై నీ వాంగ వేండుమ్' అంటే నాకోసం నువ్వొక పూలదండ కొనాలని అర్థం. ఈ సాహిత్యాన్ని 'ఉనక్కొరు మలర్ మాలై నాన్ వాంగ వేండుమ్'.. (నీకోసం నేనో పూలదండ కొనాలని అర్థం) అని మార్చి... 'ఆ పూల దండ దీనికోసమేనా?' (వాణి మరణాన్ని ఉద్దేశించి) అంటూ ముగించారు **తమిళ ప్రముఖ రచయిత వైరముత్తు.**

* * *

చాలా షాక్‌కి గురి చేసే వార్త ఇది. నమ్మశక్యంగా లేదు. జస్ట్ రెండు రోజుల క్రితమే వాణీ అమ్మతో మాట్లాడాను. నిజమైన లెజెండ్. బలమైన శాస్త్రీయ పునాదితో బహుముఖ ప్రతిభ గల బహు భాషా గాయనిని కోల్పోయాం. **- చిత్ర**

* * *

నిన్న (శుక్రవారం) రాత్రే కె. విశ్వనాథ్ సార్ సినిమాల్లో వాణీ గారి పాటలు వింటూ, 'ఎంత అద్భుతంగా పాడారో వినండీ.. అని మా ఆయన (నటుడు శరత్‌కుమార్)తో అన్నాను. ఆ మర్నాడే ఆమె మరణ వార్త విని షాకయ్యాను. **- రాధికా శరత్‌కుమార్**

* * *

ఎంత గొప్ప గాత్రం. చివరిసారిగా ఆమెను కలిసినప్పుడూ ఆ గాత్రంలో అదే స్పష్టత. 'ఏళు స్వరంగళ్, మల్లిగై, నానే నానా వంటి పాటలతో పాటు నాకు పాడిన 'మేఘమే మేఘమే'... ఇలా ఆమె పాడిన ఎన్నో పాటలు హృదయాల్లో నిలిచిపోతాయి. **- సుహాసినీ మణిరత్నం**

అలా తన వాణిని కాపాడుకున్నారు



ఎన్నో వేల వైవిధ్యమైన పాటలు పాడినప్పటికీ వాణీ జయరామ్ స్వరంలో మార్పు రాలేదు. వాణి తన వాణి (గాత్రం)ని జాగ్రత్తగా కాపాడుకున్నారు. ఎలా అంటే.. ఆమె ఏది పడితే అది తినేవారు కాదు. బయట ఆహారాన్ని తీసుకునేవారు కాదు.. స్వయంగా వండుకునేవారు. రికార్డింగ్, సింగింగ్ తప్ప ఇతర విషయాల గురించి ఎక్కువగా ఆలోచించేవారు కాదు. బుక్స్ బాగా చదివేవారు. ముఖ్యంగా గొప్ప వ్యక్తుల ఆత్మకథలను చదివేవారు. చాలామందికి తెలియని విషయం ఏంటంటే... వాణీ జయరామ్‌లో ఓ రచయిత్రి కూడా ఉన్నారు. తీరిక సమయాల్లో ఆమె పద్యాలు రాసేవారు. పెయింటింగ్ వేసేవారు. ఎంబ్రాయిడరీ కూడా చేసేవారు.

వాణి తెలుగు హిట్ సాంగ్స్ కొన్ని...

అభిమానవంతులు – 'ఎప్పటివలె కాదురా నా సామి...'
'స్వాతి కిరణం' – తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ, ఆనతినీయరా హరా..., శివానీ భవానీ..
'శంకరాభరణం' – దొరకునా ఇటువంటి సేవ.., ఏ తీరుగ నను.., పలుకే బంగారమాయెనా..
'పూజ' – పూజలు చేయ పూలు తెచ్చాను...
'సీతామాలక్ష్మి' – ఏ పాట నే పాడను...
శ్రుతిలయలు – ఆలోకయే శ్రీ బాలకృష్ణమ్...
'తిరుపతి' – తప్పెట్లోయి తాళాలోయి
'సీతాకోక చిలుక' – సాగర సంగమమే..., అలలు కలలు ఎగసి ఎగసి అలసి సొలసి
'స్వర్ణకమలం' – అందెల రవమిది పదములదా...
'మంగమ్మగారి మనవడు' – శ్రీ సూర్యనారాయణ మేలుకో...
'గుప్పెడు మనసు' – నేనా పాడనా పాట.. మీరా అన్నదీ మాట..
'ఘర్షణ'– ఒక బృందావనం సోయగం...

అది దైవ సంకల్పం



1970 నుంచి 1990 వరకూ బిజీ గాయనిగా సాగిన వాణీ జయరామ్ ఆ తర్వాత కాస్త స్లో అయ్యారు. కాగా పలు భాషల సినిమాలకు పాడుతూనే మరోవైపు ఎన్నో భజన పాటలు కూడా పాడారు వాణి. 'అది పూర్తిగా దైవ సంకల్పం. ఆ దేవుడికి ధన్యవాదాలు. భజనలు పాడినప్పుడు నా మనసెంతో ఆనందంగా ఉంటుంది' అని పలు సందర్భాల్లో ఆమె పేర్కొన్నారు. హిందీలో తొలి చిత్రం 'గుడ్డి'కి తొలుత ఆమె పాడినది భజన పాటే. అయితే సినిమా విడుదల తర్వాత చూస్తే సిల్వర్ స్క్రీన్‌పై ఆ పాట వినబడలేదు. అలా ఎందుకు జరిగిందో ఎప్పటికీ అర్థం కాలేదని ఓ సందర్భంలో వాణి పేర్కొన్నారు. ఈ ఒక్క పాటే కాదు.. వాణి పాడిన పాటల్లో తెరపై వినిపించనవి ఎన్నో ఉన్నాయి. 'ఇలాంటివాటి గురించి తలచుకుంటే బాధ రెట్టింపు అవుతుందే కానీ, తగ్గదు. అందుకే వాటి గురించి ఆలోచించను' అని ఓ సందర్భంలో వాణి పేర్కొన్నారు. వాణీ జయరామ్ అంత పాజిటివ్ పర్సన్.

క్లుప్తంగా...

మార్చి 29 నుంచి కువైట్‌కు విమాన సర్వీస్



ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం

విమానాశ్రయం(గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం) నుంచి మరో అంతర్జాతీయ విమాన సర్వీస్‌ను ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే షార్జాకు వారానికి రెండు విమాన సర్వీస్‌లు నడుపుతున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ మార్చి 29వ తేదీ నుంచి కువైట్ సిటీకి మరో కొత్త సర్వీస్‌ను ప్రారంభించనుంది. విజయవాడ – కువైట్ మధ్య వారానికి ఒక సర్వీస్ నడుపుతున్నట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విడుదల చేసిన సమ్మర్ షెడ్యూల్‌లో ప్రకటించింది. ఈ సర్వీస్ ప్రతి బుధవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి కువైట్‌కు 3.25 (భారత కాలమానం ప్రకారం 5.55) గంటలకు చేరుతుంది. తిరిగి ఈ విమానం కువైట్‌లో సాయంత్రం 4.25 (భారత కాలమానం ప్రకారం 6.55) గంటలకు బయలుదేరి రాత్రి 11.50కు ఇక్కడికి చేరుకుంటుంది. విజయవాడ నుంచి కువైట్‌కు ప్రారంభ టికెట్ ధరను రూ.17,400, కువైట్ నుంచి ఇక్కడికి రూ.15,624గా నిర్ణయించారు. భవిష్యత్‌లో ఇక్కడి నుంచి దుబాయి, సింగపూర్‌కు విమాన సర్వీస్‌లు నడిపేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయి.

10న ఎస్ఎస్ఎల్‌వీ-డి2 ప్రయోగం



ఎస్ఎస్ఎల్‌వీ-డి2 రాకెట్ అనుసంధానం

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని మొదటి ప్రయోగవేదిక నుంచి ఈ నెల 10వ తేదీ ఉదయం 9.18 గంటలకు స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ–డీ2)ను ప్రయోగించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. ఈ ప్రయోగంలో ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈవోఎస్-07) అనే ఉపగ్రహంతోపాటు మరో రెండు చిన్నతరహా ఉపగ్రహాలను నింగిలోకి పంపనుంది. గత ఏడాది ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్‌వీ–డి1 పేరుతో చేసిన మొదటి ప్రయోగం సక్సెస్ అయినా కక్ష్యలోకి చేరిన ఉపగ్రహాల నుంచి సిగ్నల్స్ అందకపోవడంతో ఆ ప్రయోగం విఫలమైనట్లు అధికారులు ప్రకటించారు. ఆ ప్రయోగంలో చోటు చేసుకున్న సాంకేతిక లోపాలను సరిచేసి రెండో ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు సందర్శకులు ఆదివారం నుంచి www//shar.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని షార్ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తెలిపారు.

మౌలిక వసతులపై కేంద్రం మరోవిడత సర్వే

ఈ నెల 9న లాంఛనంగా ప్రారంభం

సాక్షి, అమరావతి: 'మిషన్ అంత్యోదయ' పేరుతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై మరో విడత సర్వే చేయనుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈ నెల 9వ తేదీన సర్వేను లాంఛనంగా ప్రారంభించనున్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మిషన్ అంత్యోదయ కార్యక్రమం పేరుతో ఇప్పటికే 2017–18లో ఒక విడత, 2019లో మరో విడత సర్వే నిర్వహించింది. ఆయా సర్వే అంశాల నివేదికల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వస్థాయిలో వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపడుతుందని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ సర్వేలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పేర్కొన్న ప్రశ్నావళి ప్రకారం రాష్ట్రంలో ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని మౌలిక వసతుల వివరాలను కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవి

సాక్షి, అమరావతి : తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవిని చంద్రబాబు ఖరారు చేశారు. బోడవరం నియోజకవర్గం రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన చిరంజీవిని పార్టీ అభ్యర్థిగా నిర్ణయించినట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

నేటినుంచి పెద్ద గట్టు జాతర

సూర్యాపేట: తెలంగాణలో రెండో అతి పెద్దదైన లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం గంపల ప్రదక్షిణతో ప్రారంభం కానుంది. జాతర సందర్భంగా విజయవాడ వైపు వెళ్లే వాహనాలను సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365 బీబీ మీదుగా మళ్లించనున్నారు. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను స్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్ఆర్ఎస్పీ కెనాల్ రోడ్డు మీదుగా రోళ్లబండ తండా వరకు మళ్లించి రాయినిగూడెం వద్ద యూటర్న్ చేసి హైదరాబాద్ వైపు పంపనున్నారు.

భద్రం బ్రదర్.. సీవోడీనే బెటర్

ఈ-కామర్స్ కంపెనీల పేరిట పెరుగుతున్న మోసాలు

- 'క్యాష్ ఆన్ డెలివరీ' ఆప్షన్ ఉపయోగించుకుంటే మంచిదని నిపుణుల సూచన
- వినియోగదారుల రక్షణ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాల పరిధిలోకి ఈ-కామర్స్ సంస్థలు
- ఈ-కామర్స్ సైట్ అడ్రస్‌ను 'రిజిస్ట్రీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్'లో తనిఖీ చేసుకోవచ్చు



మహేశ్వరి అనే మహిళ ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా ల్యాప్‌టాప్ కొనుగోలు చేసింది. డెలివరీ తీసుకున్న తరువాత తెరిచి చూస్తే ఆమె ఆర్డర్ పెట్టిన కంపెనీ ఆపరేటింగ్ సిస్టమ్ కాకుండా వేరే సాఫ్ట్‌వేర్‌తో ఉన్న నకిలీ ల్యాప్‌టాప్ వచ్చినట్టు గ్రహించింది. ఈ-కామర్స్ కంపెనీ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్‌కు ఫిర్యాదు చేస్తే ఏడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. కానీ.. పట్టించుకోలేదు. కంపెనీ కార్యాలయానికి వెళితే ఆమె ఫిర్యాదును పరిష్కరించే బాధ్యులెవరూ కనిపించలేదు. చేసేది లేక అదనంగా సొమ్ము చెల్లించి ఆ ల్యాప్‌టాప్‌లోనే తనకు కావాల్సిన సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయించుకోవాలని నిర్ణయించుకుంది. ఇలా ఎంతోమంది.. ఎన్నో విధాలుగా మోసపోతున్నారు.

– సాక్షి, అమరావతి

ఆన్‌లైన్ షాపింగ్ మారుమూల పల్లెలకూ అందుబాటులోకి వచ్చింది. ఆన్‌లైన్ షాపింగ్ చేస్తే కొన్ని సందర్భాల్లో తాము ఆర్డర్ చేసిన వస్తువుకు బదులుగా వేరొకటి రావడం.. వస్తువును రిఫండ్ చేస్తే డబ్బులు తిరిగి రాకపోవడం వంటి మోసాలు పెరుగుతున్నాయి. నగదు చెల్లించినా వస్తువు రాకపోవడం.. క్రెడిట్, డెబిట్ కార్డులను తస్కరించి వేరొకరు ఆన్‌లైన్ షాపింగ్ చేయడం వంటి మోసాలెన్నో జరుగుతున్నాయి. ఇలా మోసపోతున్న వారికి ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. మన దేశంలో ఈ-కామర్స్ వ్యాపారంపై నిర్దిష్ట నిబంధనలు లేవు. కానీ.. వినియోగదారుల రక్షణ చట్టం -1986, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సవరణ చట్టం 2008, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మొదలైన నియంత్రణ సంస్థలచే నిర్దేశించిన విధానాలు ఈ-కామర్స్ సంస్థలకు కూడా వర్తిస్తాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఎవరికి ఫిర్యాదు చేయాలంటే..

ఈ-కామర్స్ సంస్థల చేతిలో ఎవరైనా మోసపోతే.. 'కన్సూమర్ కోర్ట్ ఆన్‌లైన్ ఇండియా', కన్సూమర్ ఫోరమ్, కమిషన్‌లలో ఫిర్యాదు చేయొచ్చు. వీటికి వెబ్‌సైట్, యాప్, టీవీ షాపింగ్ షో ద్వారా ఆర్డర్ చేసి రిఫండ్ లేదా రీప్లేస్‌మెంట్ పొందకపోవడం, ఆలస్యంగా డెలివరీ చేయడం, తప్పుదారి పట్టించే ప్రమోషన్ల వంటి వాటిపై పైన పేర్కొన్న సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు. వినియోగదారుడు ఫిర్యాదు చేయడానికి ముందు ఈ-కామర్స్ కంపెనీ కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేయాలి. ప్రతి ఈ-కామర్స్ కంపెనీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిర్దేశించిన విధంగా ఫిర్యాదు అధికారిని అందుబాటులో ఉంచాలి. ఆ వివరాలు కంపెనీ వెబ్‌సైట్‌లో ఉండాలి. మీ ఫిర్యాదును సదరు అధికారికి తెలియజేయండి. కొన్ని ఈ-కామర్స్ కంపెనీలు మధ్యవర్తిత్వ విధానాన్ని అనుసరిస్తాయి. అది సమస్యను పరిష్కరించడంలో సహాయపడుతుంది. ఇలా చేసినా ప్రయోజనం లేకపోతే డీలర్, తయారీదారు, సర్వీస్ ప్రొవైడర్ పేర్లు, చిరునామాలను సేకరించండి. ఆ చిరునామాలకు సమస్యను రిజిస్టర్ పోస్ట్ ద్వారా రాసి పంపండి. గడువు ముగిసిన తర్వాత మీకు ఎలాంటి స్పందన రాకపోతే వినియోగదారుల ఫోరమ్, కమిషన్‌ను ఆశ్రయించండి. 2017 ఆగస్టులో సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ-కామర్స్ వినియోగదారులు తమ సొంత నగరంలోని వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదులను దాఖలు చేయవచ్చు.

సైబర్ భద్రత ఇలా..

ఇటీవల రోగ్ (నకిలీ) వెబ్‌సైట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడటం ద్వారా తప్పుడు వివరాలతో నకిలీ ఈ-కామర్స్ వెబ్‌సైట్లు వినియోగదారులను మోసగిస్తున్నాయి. వీటిని గుర్తించి నిషేధించినా మరో పేరుతో మళ్లీ వస్తున్నాయి. వాటిని తెరిస్తే మనకు తెలియకుండానే మన కార్డుల్లో నగదు ఖర్చవుతుంటుంది. ఇలాంటి నకిలీ, పైరసీ వంటి నేరాల బారిన పడిన బాధితులు 24 గంటల్లోపు 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్'లో ఫిర్యాదు చేయాలి. సంబంధిత అధికారులు ఐపీ చిరునామా ఆధారంగా సైబర్ మోసగాళ్లను కనిపెడతారు. నకిలీలను ప్రోత్సహించే డొమైన్‌పై నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంకుకు వెళ్లి అనధికార లావాదేవీలపై ఫిర్యాదు చేయడం ద్వారా కార్డును బ్లాక్ చేసి, నగదును తిరిగి పొందవచ్చు. అన్నిటికంటే ముందు ఈ-కామర్స్ సైట్ అడ్రస్‌ను ప్రభుత్వం అందిస్తున్న రిజిస్ట్రీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో వెతికితే అది అసలైనదో, నకిలీదో తెలిసిపోతుంది.

సురక్షిత ఆన్‌లైన్ షాపింగ్ కోసం..

- తెలియని ఈ-కామర్స్ కంపెనీల నుంచి కొనుగోలు చేయడానికి ముందు వాటిని పరిశోధించండి. అనుమానం ఉంటే కొనుగోలును ఆపేయాలి.
- మొదటిసారి సైట్ నుంచి కొనుగోలు చేస్తుంటే క్యాష్ ఆన్ డెలివరీని ఎంచుకోండి.
- కొనుగోలు చేయడానికి ముందు నిబంధనలు, గోప్యతా విధానాన్ని చదవండి.
- డెబిట్, క్రెడిట్ కార్డ్ నంబర్ థర్డ్ పార్టీతో షేర్ చేస్తున్నారా లేదా అనే వివరాలు తెలుసుకోండి.
- ఆర్డర్ రద్దు, వాపసు విధానాలను, నియమాలను చదివి అర్థం చేసుకోండి.
- ఈ-కామర్స్ కంపెనీ చిరునామా, ఈ-మెయిల్, ఫోన్ నంబర్, హెల్ప్‌లైన్ వంటి కస్టమర్ కేర్ వివరాలు వాస్తవమో కాదో నిర్ధారించుకోండి.
- ఉత్పత్తి, వారంటీ వివరాలు తెలుసుకోవడానికి అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందో లేదో తనిఖీ చేయండి.
- నగదు చెల్లించడానికి ముందు, ఆ వస్తువును కంపెనీ మీ పిన్‌కోడ్‌కు డెలివరీ చేస్తుందో లేదో చూసుకోండి.
- ఒకవేళ కంపెనీ ధర, వస్తువు వివరణను ఆర్డర్ చేసిన తర్వాత మార్చవచ్చు. కాబట్టి కొనుగోలు చేసిన వెంటనే ఆర్డర్ వివరాలు స్క్రీన్‌షాట్ తీసుకోండి.
- ఎక్స్ఛేంజ్ , రిఫండ్ వంటి క్లెయిమ్‌ల విషయంలో జాగ్రత్త వహించండి. వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం వస్తువు లోపభూయిష్టంగా ఉంటే కంపెనీలు ఎక్స్ఛేంజ్, రిఫండ్ చేయాలి.

వందేభారత్‌పై మళ్లీ రాళ్ల దాడి

- ఖమ్మంలో ఘటన

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర)/ఖమ్మం క్రైం: వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై మరోసారి రాళ్ల దాడి జరిగింది. రైలు శుక్రవారం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వస్తున్న సమయంలో ఖమ్మం స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు సి–12 కోచ్‌పై రాళ్లు విసరడంతో గ్లాసు అద్దం పగిలింది. దీనిని విశాఖపట్నంలో తీసి వేసి అత్యవసర గ్లాసును అమర్చడం వల్ల ఈ రైలు శనివారం 3 గంటలు ఆలస్యంగా బయల్దేరినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం అధికారులు ఖమ్మం ఆర్పీఎఫ్ కార్యాలయానికి శనివారం ఫోన్ చేసి కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వందేభారత్ రైలు లోపల, బయట ఉన్న అత్యాధునిక సీసీ కెమెరాల ద్వారా ఏం జరిగినా పీఎంవోలోని వందేభారత్ విభాగానికి తెలిసిపోతుందని తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా రాళ్లతో దాడి చేసింది ముగ్గురు బాలురని తేలడంతో వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కొద్దిరోజుల కిందట ఖమ్మం శివారు రామన్నపేట ప్రాంతంలోనూ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లు విసిరిన వారిని కూడా గుర్తించటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

హనీ గ్రూప్‌నకు బెస్ట్ ఎంప్లాయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

- గవర్నర్ చేతులమీదుగా అందుకున్న సంస్థ చైర్మన్ ముక్క ఓబుల్‌రెడ్డి



విజయవాడ: గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరమ్ గవర్నర్ అవార్డ్స్ ఫర్ బిజినెస్ ఎక్సలెన్స్ 2023 కి సంబంధించి బెస్ట్ ఎంప్లాయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ప్రముఖ రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగ సంస్థ హనీ గ్రూప్ దక్కించుకుంది. విజయవాడలోని ఓ హోటల్ శనివారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా సంస్థ చైర్మన్ ముక్క ఓబుల్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. 2016లో స్థాపించిన ఈ సంస్థలో ప్రస్తుతం 500 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఉద్యోగులకు మెరుగైన పనివాతావరణం కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు దోహదపడినందుకుగానూ హనీ గ్రూప్‌నకు ఈ అవార్డు లభించింది. హనీగ్రూపు విజయానికి ఉద్యోగులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు కారణమని సంస్థచైర్మన్ ఓబుల్ రెడ్డి అన్నారు. అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ అద్భుతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉద్యోగులు గర్వపడేలా చేస్తామని ఆయన చెప్పారు.

ఏపీలో మహిళాభ్యుదయం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజిని



దొండపర్తి(విశాఖ దక్షిణ): మహిళా సాధికారత విషయంలో ఆంధ్రప్రదేశ్‌ని దేశంలోనే ముందు వరసలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. జాతీయ మహిళా కమిషన్, ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్' పేరుతో మహిళా ప్రజాప్రతినిధుల సదస్సు విశాఖలో ప్రారంభమైంది. ఈ సదస్సులో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ సహా వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వర్క్‌షాప్ తొలిరోజున హాజరైన మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కార్యనిర్వాహక రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమన్నారు. ఏపీలో మహిళ అయి ఉంటే చాలు.. ఆమె పుట్టిననాటి నుంచి మరణించే వరకు ప్రతి దశలో ప్రభుత్వం నుంచి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందుతుందని చెప్పారు. అధికార, రాజ్యాంగ, స్థానిక సంస్థల పదవులు.. ఇలా అన్నింటిలోనూ సగభాగం మహిళలకే కేటాయిస్తూ నిజమైన మహిళా సాధికారత దిశగా ఏపీని ముఖ్యమంత్రి ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. కాగా, తొలి రోజు వర్క్‌షాప్‌లో 'సాధికారత కలిగిన మహిళా నాయకత్వం–సాధికార ప్రజాస్వామ్యం' అనే అంశంపై మహిళా శాసనసభ్యులు సదస్సులో చర్చించారు.

శ్రీ చైతన్య స్కూల్స్‌కు ఎన్‌డీసీఏ పురస్కారాలు

సాక్షి, హైదరాబాద్: శ్రీచైతన్య విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక 'నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమి' (ఎన్‌డీసీఏ) సంస్థ పురస్కారాలు ప్రకటించింది. భారతదేశంలో విద్యావేత్తలు, వివిధ రంగాల్లో నిపుణులైన వారిని గుర్తించి గౌరవించే ఈ సంస్థ.. శ్రీ చైతన్య స్కూల్స్‌కు 'బెస్ట్ స్కూల్ ఆఫ్ ఇండియా', శ్రీ చైతన్య డైరెక్టర్ సీమకు 'బెస్ట్ అకడమిక్ డైరెక్టర్' పురస్కారాలను ప్రకటించింది. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి, తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమి ప్రతినిధులు బింగి నరేంద్ర గౌడ్, డాక్టర్ విజయకుమార్ తదితరుల నుంచి శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఈ పురస్కారాలను అందుకున్నారు.

పాత పద్ధతిలోనే కృష్ణా జలాల పంపిణీ

- కృష్ణా బోర్డుకు తేల్చిచెప్పిన కేంద్ర జల్ శక్తి శాఖ

సాక్షి, అమరావతి: కృష్ణా జలాలను 2022–23 సంవత్సరంలోనూ ఏపీ, తెలంగాణకు పాత పద్ధతిలోనే పంపిణీ చేయాలని కృష్ణా బోర్డుకు కేంద్ర జల్ శక్తి శాఖ తేల్చిచెప్పింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో పాత విధానంలోనే నీటి పంపిణీకి అంగీకరించిన తెలంగాణ సర్కారు.. ఆ తర్వాత అడ్డం తిరిగి సగం వాటా కావాలని డిమాండ్ చేయడంతో కేంద్ర జల్ శక్తి శాఖ ఈ స్పష్టతనిచ్చింది. 2015 జూన్ 19న రెండు రాష్ట్రాల అంగీకారంతో ఏపీకి 512.04 టీఎంసీలు, తెలంగాణకు 298.96 టీఎంసీలు పంపిణీ చేసేలా తాత్కాలిక సర్దుబాటు చేశామని పేర్కొంది. 2016–17లో ఇదే విధానానికి రెండు రాష్ట్రాలు అంగీకరించాయని తెలిపింది. 2017 నుంచి 2022 వరకు ఇదే విధానంలో నీటిని వినియోగించుకున్నాయని గుర్తు చేసింది. ఈ నీటి సంవత్సరంలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని పేర్కొంది. ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేసే వరకూ ఈ విధానంలోనే రెండు రాష్ట్రాలకు జలాలను పంపిణీ చేయాలని కృష్ణా బోర్డుకు కేంద్ర జల్ శక్తి శాఖ స్పష్టం చేసినట్లు బోర్డు అధికారవర్గాలు తెలిపాయి.

- తెలంగాణ

హైటెక్ సెక్స్‌రాకెట్‌లో అసిస్టెంట్ డైరెక్టర్

- టాలీవుడ్‌కు చెందిన సురేశ్ బోయిన తోసహా మరొకరి అరెస్టు
- ముంబై, ఢిల్లీ నుంచి మోడల్స్ అక్రమ తరలింపు
- వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్లలో ఫొటోలు పెట్టి దందా
- పాస్‌పోర్టు, ఆధార్, పాన్‌కార్డులు స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: సంచలనం సృష్టించిన హైటెక్ సెక్స్‌రాకెట్ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) అరెస్టు చేసింది. ఈ కేసులో సురేశ్ బోయిన అనే టాలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ కూడా పోలీసులకు చిక్కాడు. ఈ ముఠా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలను అక్రమంగా తరలించి వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్లలో వారి ఫొటోలను పెట్టి, కాల్ సెంటర్ల ద్వారా విటులను ఆకర్షిస్తూ స్టార్ హోటళ్లు, ఓయో రూమ్‌లలో వ్యభిచారదందా నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో సైబరాబాద్ పోలీసులు 33 మంది నిర్వాహకులను అరెస్టు చేశారు. వీరిలో బాలీవుడ్‌లో కథారచయిత ముంబైకి చెందిన మోహిత్ సత్వాల్ అలియాస్ గార్గ్ ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన మేకల అఖిల్‌కుమార్, నెల్లూరు జిల్లా కావలిలోని వెంగళ్రావునగర్‌కు చెందిన సురేశ్ బోయిన అలియాస్ కుమార్ శెట్టిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై మాదాపూర్, పంజగుట్ట ఠాణాలో ఇప్పటికే నాలుగు కేసులున్నాయి. నిందితుల నుంచి ఐదు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, స్వైపింగ్ మిషన్, పాస్‌పోర్ట్, ఆధార్, పాన్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

181	గ్రామ కంఠం	కోడూరి సురేష్, తండ్రి వెంకటస్వామి	మెరక	1-141	461.775	తాటాకుల ఇల్లు, మడ్ వాల్స్, అటక, పశువుల షెడ్	కొబ్బరి-1, బొప్పాయి-1, తాడి-10, రావి-10
182	గ్రామ కంఠం	కోడూరి కృష్ణార్జునరావు, తండ్రి వెంకయ్య	మెరక	4-28	743.47	ఏసీసీ షెడ్, సి సి ఫ్లోరింగ్	జమాయిల్-2, తాడి-1
183	గ్రామ కంఠం	కోడూరి వెంకటస్వామి, తండ్రి వెంకయ్య	మెరక	1-0139	623.980	ఏసీసీ షెడ్	తాడి-5, ఆరెంజ్-1, జామ-1
184	గ్రామ కంఠం	అమరవరపు పద్మావతి, భర్త రాంబాబు	మెరక	417&109	354.351	తాఛ్ రూఫ్, మట్టిగోడలు, అటక, పశువుల షెడ్	సీతాఫలం-3, జామ-1
185	గ్రామ కంఠం	ఆకుల నరసయ్య, తండ్రి వెంకటయ్య	మెరక	--	167.918	తాఛ్ రూఫ్, మడ్ వాల్స్, అటక	వేప-1
186	గ్రామ కంఠం	ఆకుల లక్ష్మి నారాయణ, తండ్రి వెంకటయ్య	మెరక	1-127	277.496	ఏసీసీ షెడ్, ఏసీసీ పెనక, గోడలు, సిసి ఫ్లోరింగ్, తాఛ్ షెడ్, సిసి ఫ్లోర్	జామ-1
187	గ్రామ కంఠం	వేపి రాజా, తండ్రి వెంకటేశ్వరరావు	మెరక	1-134	388.635	తాటాకుల షెడ్, అటక, పశువుల షెడ్	---
188	గ్రామ కంఠం	చెనపల్లి సరోజిని, భర్త భద్రం	మెరక	1-126	432.713	తాటాకుల షెడ్, మడ్ వాల్స్, అటక, తాఛ్ పెనక	జామ-1, మామిడి-1, సీతాఫలం-3
189	గ్రామ కంఠం	చిన్నపల్లి అప్పయ్య, తండ్రి వెంకయ్య	మెరక	1-130	605.798	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, తాఛ్ పెనక, మడ్వాల్స్, పశువుల షెడ్	జామ-2, జమాయిల్-1
190	గ్రామ కంఠం	చిన్నపల్లి నరసింహారావు, తండ్రి భద్రం	మెరక	1-132	718.928	తాఛ్ షెడ్, మడ్వాల్స్, అటక, కిచెన్ షెడ్, మడ్వాల్స్, ఏసీ షెడ్, టిడక్ వాల్స్, పందిరి, పశువుల షెడ్	---
191	గ్రామ కంఠం	చిన్నపల్లి రామకృష్ణ, తండ్రి భద్రం	మెరక	1-131	102.704	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, పందిరి, సి సి ఫ్లోరింగ్	---
192	గ్రామ కంఠం	కోడూరి రామారావు, తండ్రి వీర వెంకయ్య	మెరక	1-123	277.388	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, పందిరి	జామ-1,
193	గ్రామ కంఠం	కోడూరి సత్యనారాయణ, తండ్రి రామారావు	మెరక	1-123	277.388	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, పందిరి	---
194	గ్రామ కంఠం	కోడూరి రాంబాబు, తండ్రి వెంకయ్య	మెరక	1-122	560.267	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, పందిరి	తాడి-2
195	గ్రామ కంఠం	అప్పల వెంకయ్యమ్మ, భర్త నాగేశ్వరరావు	మెరక	1-121	194.398	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక	---
196	గ్రామ కంఠం	కొండూరి మంగమ్మ, భర్త మల్లూరు	మెరక	1-120	199.026	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక	---
197	గ్రామ కంఠం	చల్లకోటి బాబూరావు, తండ్రి అప్పయ్య	మెరక	---	179.113	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక	---
198	గ్రామ కంఠం	మర్సూరి సావిత్రి, భర్త మోహిబాబు	మెరక	1-119	318.507	తాఛ్ షెడ్, మడ్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్, పందిరి	---
199	గ్రామ కంఠం	చల్లకోటి ఇమ్మానియేలు, తండ్రి బాబూరావు	మెరక	1-118	476.199	పశువుల షెడ్	---
200	గ్రామ కంఠం	చందా కనకారావు, తండ్రి కుమారస్వామి	మెరక	1-117	1179.3	ఏసీసీ షెడ్, మట్టి గోడలు, టిడక్ గోడలు, ఏసీసీ షెడ్, టిడక్ ఫ్లోర్, సిసి ఫ్లోరింగ్ ఏసీసీ షెడ్	---
201	గ్రామ కంఠం	చందా నాగరాజు, తండ్రి కుమారస్వామి	మెరక	1-117	645.84	ఏసీసీ షెడ్, మట్టి గోడలు, టిడక్ గోడలు	మునగ-1
202	గ్రామ కంఠం	వెల్లి వెంకటస్వామి, తండ్రి పున్నయ్య	మెరక	1-112	813.23	తాఛ్ షెడ్, మట్టిగోడలు, అటక, ఏసీసీ షెడ్, టిడక్ వాల్స్, పశువుల షెడ్,	నిమ్మ-1, సీతాఫలం-1, కొబ్బరి-1
203	గ్రామ కంఠం	సరిపాళ్ల పిల్లాజు, తండ్రి వెంకయ్య	మెరక	1-113	245.312	తాఛ్ షెడ్, ఇటుక గోడలు, అటక	జామ-2, సీతాఫలం-1, మునగ-1, నిమ్మ-1
204	గ్రామ కంఠం	మండాల రమణయ్య, తండ్రి బుల్లయ్య	మెరక	1-114	1173.81	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, కిచెన్ షెడ్, సి సి ఫ్లోరింగ్, పశువుల షెడ్,	జామ-3, కొబ్బరి-2, వేప-1, సీతాఫలం-1, బొప్పాయి-2, టేకు-1
205	గ్రామ కంఠం	తాండ్ర వెంకటేశ్వర్లు, తండ్రి ముత్తయ్య	మెరక	---	180.838	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక	తాడి-9
206	గ్రామ కంఠం	దిలాజా లక్ష్మం, తండ్రి రామస్వామి	మెరక	1-115	273.513	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, తాఛ్ షెడ్, పెనక	జామ-1, సుబాబుల్
207	గ్రామ కంఠం	వేపి శ్రీనివాసరావు, తండ్రి సూర్యనారాయణ	మెరక	1-143	339.814	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, పందిరి	నిమ్మ-1, ఉసిరి-1
208	గ్రామ కంఠం	వేపి సత్యనారాయణ, తండ్రి సూర్యనారాయణ	మెరక	1-142	240.014	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, పందిరి, పశువుల షెడ్	జామ-2, నిమ్మ-1, సీతాఫలం-2
209	గ్రామ కంఠం	గుమ్మళ్ల సత్యవతి, భర్త వెంకటేశ్వర్లు	మెరక	1-110	217.97	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
210	గ్రామ కంఠం	ముసిగెల బుల్లెమ్మ, భర్త వెంకన్న	మెరక	1-111	628.403	ఏసీసీ షెడ్, గోడలు, అటక, పశువుల షెడ్	---
211	గ్రామ కంఠం	ముసిగెల లక్ష్మయ్య, భర్త [illegible]	మెరక	1-109	462.637	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, పందిరి, పశువుల షెడ్	చింత-2, జామ-1
212	గ్రామ కంఠం	షేక్ గఫూర్, భర్త యాకూబ్ అలీ	మెరక	1-108	180.835	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక	వేప-1, నిమ్మ-1
213	గ్రామ కంఠం	ఇందారపు సమ్మయ్య, తండ్రి బుచ్చన్న	మెరక	1-107	397.794	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, తాఛ్ షెడ్ పెనక, మట్టి గోడలు, కిచెన్ షెడ్, మడ్ వాల్స్, పందిరి, పశువుల షెడ్	జామ-1
214	గ్రామ కంఠం	షేక్ హమీద్, తండ్రి దస్తగిర్	మెరక	1-106	393.639	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక	చింత-1
215	గ్రామ కంఠం	సరిపాళ్ల దుర్గ, తండ్రి వెంకయ్య	మెరక	1-91	427.224	తాఛ్ షెడ్, మట్టి గోడలు, అటక, ఏసీసీ షెడ్, టిడక్ వాల్స్	---

(మిగతా XI పేజీలో)

(1 పేజీ తరువాయి) 216	గ్రామ కంఠం	కాంపెల్లి సుబ్బయ్య, తండ్రి వెంకయ్య	మెరక	1-105	295.795	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సిసి ఫ్లోరింగ్	చింత-1, మునగ-1, జామ-1
217	గ్రామ కంఠం	కాంపెల్లి రవి,తండ్రి సుబ్బయ్య	మెరక	1\106	602.361	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
218	గ్రామ కంఠం	కంపెల సూరమ్మ,భర్త సుబ్బయ్య	మెరక	10\167	244.881	తాఫ్ షెడ్, సిసి ఫ్లోరింగ్, అటక, తాఫ్ షెడ్ పెంక, పశువుల షెడ్	---
219	గ్రామ కంఠం	బొర్రా వెంకటసుబ్బయ్య తండ్రి లక్ష్మీనారాయణ	మెరక	1\103	310.691	తాఫ్ షెడ్, గోడలు, అటక	జామ-4, మునగ-1
220	గ్రామ కంఠం	పుల్లిగండ్ల పుటమ్మ,భర్త రాములు	మెరక	1\103	138.317	తాఫ్ షెడ్, గోడలు, అటక, పందిరి	జామ-1
221	గ్రామ కంఠం	గుమ్మల గోవర్ధన,భర్త పుల్లయ్య	మెరక	1-102	350.261	తాఫ్ షెడ్, గోడలు, అటక, పందిరి	---
222	గ్రామ కంఠం	గుమ్మల వెంకటేశ్వరరావు, తండ్రి వంటి	మెరక	1-100	363.392	తాఫ్ షెడ్, గోడలు, పశువుల షెడ్	---
223	గ్రామ కంఠం	గుమ్మల చంటియ్య, తండ్రి ముత్తయ్య	మెరక	1-99	647.778	తాఫ్ షెడ్, గోడలు, అటక, కిచెన్ షెడ్, డిడక్ట్ గోడలు, సిసి ఫ్లోరింగ్	జామ-1, సుబాబుల్-3, జాడి-35
224	గ్రామ కంఠం	షేక్ మెహబూబ్, తండ్రి వలి	మెరక	1-97	334.33	తాఫ్ షెడ్, గోడలు, అటక, కిచెన్ షెడ్, డిడక్ట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, డిడక్ట్ ఫ్లోర్	---
225	గ్రామ కంఠం	షేక్ పుల్లాసాహెబ్, తండ్రి పీరుసాహెబ్	మెరక	1-98	199.026	తాఫ్ షెడ్, గోడలు, అటక	---
226	గ్రామ కంఠం	పదిలం బాబు, తండ్రి సాంబయ్య	మెరక	1\96	248.003	తాఫ్ షెడ్, గోడలు, అటక	వేప-1, జామ-1, రేగు-1
227	గ్రామ కంఠం	సరిపల్లి వీరన్న,తండ్రి వెంకయ్య	మెరక	1-92	369.205	ఏసీసి షెడ్, డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోరింగ్	---
228	గ్రామ కంఠం	పదిల వెంకటేశ్వర్లు,తండ్రి చిన్నమల్లయ్య	మెరక	---	279.864	తాఫ్ షెడ్, అటక	---
229	గ్రామ కంఠం	పదిలం సత్యనారాయణ, తండ్రి వెంకటేశ్వరరావు	మెరక	1-88	260.046	ఏసీసి షెడ్, తాఫ్ పెంక, డిడక్ట్ వాల్స్, కంపౌండ్ వాల్స్, ఫ్లోరింగ్	సీతాఫలం-1
230	గ్రామ కంఠం	పదిలం నాగమణి,భర్త సత్యనారాయణ	మెరక	1-88	351.983	ఏసీసి షెడ్, డిడక్ట్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	---
231	గ్రామ కంఠం	పదిలం బాబు, తండ్రి సాంబయ్య	మెరక	1\96	334.548	టెలిఫోన్ టవర్ కండిషన్	---
232	గ్రామ కంఠం	మంచెల్లి రాములు, తండ్రి బోటు	మెరక	---	388.472	తాఫ్ రూఫ్, గోడలు, అటక, సిసి ఫ్లోరింగ్	---
233	గ్రామ కంఠం	షేక్ ఖమునిసా బేగం, భర్త రహీమ్	మెరక	---	430.56	తాఫ్ రూఫ్, గోడలు, అటక, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్	కాడి-1, కొబ్బరి-1, ఆరెంజ్-1, నిమ్మ-1, జామ-4, కమలాఫలం-2,
234	గ్రామ కంఠం	గుమ్మల మహాలక్ష్మి,భర్త మల్లయ్య	మెరక	1-79	90.525	ఏసీసి షెడ్, డిడక్ట్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	జామ-1
235	గ్రామ కంఠం	గుమ్మల వెంకటేశ్వరరావు, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-81	232.502	తాఫ్ రూఫ్, అటక	---
236	గ్రామ కంఠం	గుమాల పుల్లారావు, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-80	208.283	ఏసిసి షెడ్, మట్టి గోడలు	---
237	గ్రామ కంఠం	షేక్ అబ్దుల్ అజీజ్, తండ్రి యం ఫిదేన్	మెరక		1015.05	ఏసిసి షెడ్, కవర్ బోర్డ్స్ ఏసి, పెనక, డిడక్ట్ గోడలు, పశువుల షెడ్	[illegible] కొబ్బరి-2, జామ-4, నిమ్మ-1, స్వీట్ ఆరెంజ్-1, ఆరెంజ్-1, [illegible]
238	గ్రామ కంఠం	షేక్ హుస్సేన్వలి, తండ్రి మొహిద్దీన్	మెరక	1-108	172.224	తాఫ్, అటక	---
239	గ్రామ కంఠం	షేక్ మౌలానా, తండ్రి మొహిద్దీన్	మెరక	2-187	2716.19	కాలమ్స్ కవర్ బోర్డులు హై బేస్మెంట్, పారాపెట్ గోడలు షేయిడ్ కేస్, పోర్టికో ఏసిసి డిడక్ట్ గోడలు, ఐ ఫ్లోరింగ్, ఆర్ సి సి స్లాబ్ టాయిలెట్లు ఏసిసి -2 నెంబర్లు, కాంపౌండ్ వాల్ ఫ్లోరింగ్ కాంపౌండ్ వాల్	జామ-1, కొబ్బరి-1,
240	గ్రామ కంఠం	కంపెల సత్యం,తండ్రి పుల్లయ్య	మెరక	2-96	512.581	తాఫ్, ఇటుక గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్, పందిరి, పశువుల షెడ్	జామ-3, జామాయిల్-2, అరటి-12
241	గ్రామ కంఠం	సరిపల్లి భద్రం,తండ్రి వెంకయ్య	మెరక		280.295	తాఫ్, డిడక్ట్ గోడలు, అటక	నిమ్మ-1, కాడి-3, సీతాఫలం-2
242	గ్రామ కంఠం	పొనగంటి హరిబాబు,తండ్రి హరిబాబు	మెరక	1-75	499.45	తాఫ్, డిడక్ట్ గోడలు, పశువుల షెడ్	---
243	గ్రామ కంఠం	కంపెల రమణయ్య, తండ్రి చిన్నయ్య	మెరక	1-60	630.663	తాఫ్ షెడ్, పశువుల షెడ్,ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్	---
244	గ్రామ కంఠం	మంచర్ల పేరమ్మ,తండ్రి రాములు	మెరక	1-70	96.876	తాఫ్	---
245	గ్రామ కంఠం	మంచెర్ల సత్యం, తండ్రి రాములు	మెరక	1-72	483.196	తాఫ్, మట్టిగోడలు, అటక	---
246	గ్రామ కంఠం	మంచర్ల నారాయణ, తండ్రి బుల్లియ్య	మెరక	1-71	165.766	తాఫ్, మట్టిగోడలు, అటక	---
247	గ్రామ కంఠం	మంచర్ల చంద్రన్న,తండ్రి రాములు	మెరక	1-73	172.224	తాఫ్, మట్టిగోడలు, అటక	---
248	గ్రామ కంఠం	మంచర్ల రమేష్, తండ్రి నారాయణ	మెరక	1-74	124.432	తాఫ్, మట్టిగోడలు, అటక	---
249	గ్రామ కంఠం	పుచర్ల లక్ష్మణరావు, తండ్రి భూషణం	మెరక	1-65	593.311	తాఫ్, మట్టిగోడలు, అటక, పందిరి	కొబ్బరి-2, బొప్పాయి-2, జామ-2
250	గ్రామ కంఠం	గుమ్మల సీత, భర్త లక్ష్మయ్య	మెరక	2-31	232.718	తాఫ్, మట్టిగోడలు, అటక	నిమ్మ-1
251	గ్రామ కంఠం	పొవురాల కన్నమ్మ,భర్త భూషణం	మెరక	1-64	96.876	తాఫ్, మట్టిగోడలు, అటక	కొబ్బరి-1, సీతాఫలం-1, జామ-1
252	గ్రామ కంఠం	నకిరికంటి ప్రభావతి,భర్త రాము	మెరక	1-66	337.559	తాఫ్, మట్టిగోడలు, అటక	వేప-2
253	గ్రామ కంఠం	పొవురాల అనంతలక్ష్మి,భర్త లాలరావు	మెరక	1-64	131.859	తాఫ్, మట్టిగోడలు, అటక	జామ-1
254	గ్రామ కంఠం	కంపెల హరిబాబు,తండ్రి సత్యం	మెరక	10-159	468.126	డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
255	గ్రామ కంఠం	వాకా మహేష్, తండ్రి నర్సయ్య	మెరక	1-61	775.546	తాఫ్ రూఫ్, గోడలు, అటక, ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్, తాఫ్ షెడ్, పందిరి	నిమ్మ-1, వేప-1
256	గ్రామ కంఠం	జార్జి వాసయ్య, తండ్రి వెంకయ్య	మెరక	1-60	223.891	తాఫ్ రూఫ్ , గోడలు, అటక	---
257	గ్రామ కంఠం	చిమడకోయిన ముత్యమ్మ,భర్త లక్ష్మయ్య	మెరక	1-49/1	172.224	తాఫ్ రూఫ్ , గోడలు, అటక	---
258	గ్రామ కంఠం	కంపెల్ల సమ్మక్క,భర్త రాము	మెరక	1-56	178.252	ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్, అటక	---
259	గ్రామ కంఠం	కంపెల్ల మంగమ్మ,భర్త వెంకన్న	మెరక	1-55	227.766	తాఫ్, షెడ్ , గోడలు, అటక	---
260	గ్రామ కంఠం	కంపెల నరసింహారావు, తండ్రి శ్రీరామమూర్తి	మెరక	1-57	67.275	తాఫ్, షెడ్ , గోడలు, అటక	---
261	గ్రామ కంఠం	పొనగంటి వెంకటనర్సయ్య, తండ్రి గోపాల్,అయ్య	మెరక	1-52	695.667	తాఫ్ షెడ్, గోడలు, అటక, సిసి, ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్, అటక	---
262	గ్రామ కంఠం	పొగంటి శ్రీను,తండ్రి వెంకటనర్సయ్య	మెరక	1-54	87.188	తాఫ్, షెడ్ , గోడలు, అటక	---
263	గ్రామ కంఠం	పొనగంటి చంద్రన్న, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-51	742.823	ఏసిసి షెడ్, కబోర్డ్స్,ఏసిసి, పెనక, డిడక్ట్ వాల్స్, పందిరి, సిసి ఫ్లోరింగ్	---
264	గ్రామ కంఠం	పొనగంటి సాయమ్మ,భర్త లక్ష్మయ్య	మెరక	1-44	96.876	తాఫ్, షెడ్ , గోడలు, అటక	---
265	గ్రామ కంఠం	కంపెల సత్యం, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-48	705.687	ఏసిసి షెడ్, కబోర్డ్స్,ఏసిసి, పెనక, డిడక్ట్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	జామ-1
266	గ్రామ కంఠం	కంపెల ఆదెమ్మ, భర్త లక్ష్మయ్య	మెరక	1-40	128.092	తాఫ్ రూఫ్, అటక	బొప్పాయి-2
267	గ్రామ కంఠం	పొనగంటి చిన్నయ్య,తండ్రి విజయ	మెరక	1-47	802.241	ఏసిసి షెడ్, కబోర్డ్స్,ఏసిసి, పెనక, డిడక్ట్ వాల్స్, తాఫ్ రూఫ్, అటక, సిసి ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
268	గ్రామ కంఠం	పొరగంటి మల్లయ్య,భర్త లక్ష్మయ్య	మెరక	1-34	313.771	తాఫ్, రూఫ్, అటక, గోడలు,	---
269	గ్రామ కంఠం	గుమ్మళ్ల మంగమ్మ, భర్త నాగేశ్వరరావు	మెరక	1-35	103.442	తాఫ్, రూఫ్, అటక, గోడలు, సిసి ఫ్లోరింగ్	---
270	గ్రామ కంఠం	పొనగంటి సామియ్య, తండ్రి మల్లయ్య	మెరక	1-36	383.091	తాఫ్, రూఫ్, అటక, సీసీ ఫ్లోరింగ్, తాఫ్ రూఫ్	---
271	గ్రామ కంఠం	మంచర్ల లక్ష్మి,భర్త లక్ష్మయ్య	మెరక	1-23	69.966	తాఫ్ రూఫ్, అటక	---
272	గ్రామ కంఠం	మాటూరి కృష్ణవేణి,భర్త శ్రీరాములు	మెరక	1-46	264.741	ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోర్	---
273	గ్రామ కంఠం	పొనగంటి పెంటయ్య, తండ్రి నరసింహులు	మెరక	1-45	262.749	తాఫ్ రూఫ్, డిడక్ట్ వాల్స్, అటక, తాఫ్ పెనక, డిడక్ట్ వాల్స్	---
274	గ్రామ కంఠం	బయ్యారపు లక్ష్మణరావు, తండ్రి యోబున	మెరక	4-42	483.088	కబోర్డ్స్	---
275	గ్రామ కంఠం	గుండారపు నాగమణి, తండ్రి సోమయ్య	మెరక	1\43	426.254	తాఫ్, షెడ్, గోడలు, అటక, పశువుల పాక	గానుగ-1
276	గ్రామ కంఠం	బొర్రా ముత్యమ్మ,భర్త వెంకటనర్సయ్య	మెరక	1-44	113.022	తాఫ్ , అటక, డిడక్ట్ వాల్స్	---
277	గ్రామ కంఠం	పొనగంటి రామకృష్ణ, తండ్రి వెంకటనరసయ్య	మెరక	1-53	674.473	ఏసిసి రూఫ్ షెడ్, డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోరింగ్, ఏసిసి షెడ్, పశువుల షెడ్	---
278	గ్రామ కంఠం	పొనగంటి రమణయ్య, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-41/1	480.541	ఏసిసి రూఫ్ షెడ్, కబోర్డ్స్, పశువుల షెడ్	---
279	గ్రామ కంఠం	మంచర్ల రాజమ్మ, తండ్రి సత్యం	మెరక	1-40	361.455	తాఫ్ షెడ్, వాల్స్, అటక, పందిరి	---
280	గ్రామ కంఠం	పొనగంటి మంగమ్మ, తండ్రి ముత్యాలయ్య	మెరక	1-30	407.094	తాఫ్ షెడ్, అటక, సీసీ ఫ్లోర్, సి సి ఫ్లోరింగ్	---
281	గ్రామ కంఠం	పొనగంటి సోమయ్య, తండ్రి చంద్రన్న	మెరక	1-59	172.224	తాఫ్ షెడ్, అటక, సిసి ఫ్లోరింగ్	---
282	గ్రామ కంఠం	గుమ్మల వెంకటనర్సయ్య, తండ్రి నీలయ్య	మెరక	1-38	185.272	తాఫ్ షెడ్, అటక, గ్రెన్ స్టోరేజ్	---
283	గ్రామ కంఠం	గుమ్మళ్ల కుమారస్వామి, తండ్రి నీలయ్య	మెరక	1-37	163.613	తాఫ్ షెడ్, అటక	---
284	గ్రామ కంఠం	మంచర్ల సాయిబాబు,తండ్రి లక్ష్మయ్య	మెరక	1-24	404.463	ఏసిసి షెడ్, ఓల్డ్ ప్రెషర్, అటక, కబోర్డ్స్	---
284	గ్రామ కంఠం	మంచర్ల గణపతి, తండ్రి పకీర్	మెరక	10-101	426.588	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, తాఫ్ షెడ్	---
285	గ్రామ కంఠం	మాచర్ల భాస్కరరావు, తండ్రి పకీర్	మెరక	1-25	248.003	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
287	గ్రామ కంఠం	మాచర్ల భాస్కరరావు, తండ్రి పకీరు	మెరక	1-25	426.254	ఏసిసి షెడ్, తాఫ్ కబోర్డ్స్, వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	---
288	గ్రామ కంఠం	మంచర్ల నాగేశ్వరరావు, తండ్రి కృష్ణమూర్తి	మెరక	1-26	348.754	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
289	గ్రామ కంఠం	మంచర్ల నాగేశ్వరరావు, తండ్రి కృష్ణమూర్తి	మెరక	1-26	207.207	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
290	గ్రామ కంఠం	మంచర్ల వెంకటేశ్వర్లు,తండ్రి బుల్లియ్య	మెరక	1-28	430.99	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, పశువుల షెడ్	---
291	గ్రామ కంఠం	మంచర్ల బాబు, తండ్రి రాములు	మెరక	1-29	227.766	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
292	గ్రామ కంఠం	మంచర్ల సోమయ్య, తండ్రి నారాయణ	మెరక	1-30	120.127	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
293	గ్రామ కంఠం	మంచర్ల రంగయ్య,తండ్రి పుల్లయ్య	మెరక	1\31	313.878	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
294	గ్రామ కంఠం	మంచర్ల రత్నబాబు, తండ్రి గంగయ్య	మెరక	1-32	415.598	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
295	గ్రామ కంఠం	పొనగంటి సీతమ్మ, తండ్రి నాగయ్య	మెరక	1-20	268.992	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
296	గ్రామ కంఠం	పొనగంటి వెంకటేశ్వరరావు, తండ్రి నాగయ్య	మెరక	1-22	131.751	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
297	గ్రామ కంఠం	పొనగంటి హరిబాబు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-19	96.876	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
298	గ్రామ కంఠం	కోదాటి సాయి వాణి భర్త పార్థసారథి	మెరక	1-18	1001.27	ఆర్ సి సి, ఏసిసి, డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
299	గ్రామ కంఠం	పొనుగంటి చిన్న వెంకమ్మ భర్త పిచ్చయ్య	మెరక	1-70	172.224	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
300	గ్రామ కంఠం	పొనుగంటి చిన్న ముత్యాలు భర్త పిచ్చయ్య	మెరక	---	347.892	తాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, డిడక్ట్ వాల్స్	---
301	గ్రామ కంఠం	పొనుగంటి సీతారామయ్య తండ్రి వీరవెంకయ్య	మెరక	1-14	552.193	ఏసిసి షెడ్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్	---
302	గ్రామ కంఠం	పొనుగంటి లక్ష్మయ్య తండ్రి వీర వెంకయ్య	మెరక	1-12	330.67	ఏసిసి షెడ్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్	---
303	గ్రామ కంఠం	పొనుగంటి బుల్లిబాబు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-12	330.67	ఏసిసి షెడ్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్	---
304	గ్రామ కంఠం	పొనుగంటి శ్రీనివాసు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-13	266.086	ఏసిసి షెడ్, పశువుల షెడ్	---
305	గ్రామ కంఠం	పొనుగంటి శ్రీరాములు తండ్రి వీరవెంకయ్య	మెరక	1-10	662.631	ఏసిసి షెడ్, ఓల్డ్ తాఫ్ షెడ్, ప్రెషర్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్	---
306	గ్రామ కంఠం	పొనుగంటి భూషణం తండ్రి వీరవెంకయ్య	మెరక	1-7	384.49	తాఫ్ షెడ్, అటక, ఏసిసి షెడ్, ఓల్డ్ తాఫ్ ప్రెషర్ డిడక్ట్ వాల్స్	---
307	గ్రామ కంఠం	కూనవరపు వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	మెరక	1-20	380.75	ఏసిసి షెడ్, ఓల్డ్ తాఫ్ షెడ్, ప్రెషర్, ఏసిసి పెనక, అటక, పశువుల షెడ్	---
308	గ్రామ కంఠం	కూనవరపు రమణయ్య తండ్రి వెంకట నరసయ్య	మెరక	---	497.397	తాఫ్ షెడ్, వాల్స్, పశువుల షెడ్	---
309	గ్రామ కంఠం	కంపెళ రాములు తండ్రి ముత్యాలు	మెరక	---	139.501	పశువుల షెడ్, గోబర్ గ్యాస్	---
310	గ్రామ కంఠం		మెరక	---	550.171	ఆర్ సిసి, అటక, కబోర్డ్స్, గ్రెన్ స్టోరేజ్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్, పశువుల షెడ్	---
311	గ్రామ కంఠం	కంపెళ నరసింహారావు తన్డ్రి రాములు	మెరక	---	681.576	తాఫ్ షెడ్, వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
312	గ్రామ కంఠం	కంపెళ నరసింహారావు తండ్రి వెంకట నరసయ్య	మెరక	1-3	423.071	తాఫ్ షెడ్, గోడలు, సి సి ఫ్లోరింగ్, అటక, ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్	---
313	గ్రామ కంఠం	మాచర్ల పిచ్చయ్య తండ్రి తోలు	మెరక	---	321.305	తాఫ్ షెడ్, గోడలు, సి సి ఫ్లోరింగ్, అటక, కిచెన్ షెడ్ , డిడక్ట్ వాల్స్	---
314	గ్రామ కంఠం	మాచర్ల సుధాకర్ భర్త వెంకట నరసయ్య	మెరక	---	439.171	ఏసిసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
315	గ్రామ కంఠం	మాచెర్ల వెంకటేశ్వర్లు తండ్రి వెంకట నరసయ్య	మెరక	---	370.281	ఏసిసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
316	గ్రామ కంఠం	మాచెర్ల వెంకట నరసయ్య తండ్రి తోటయ్య	మెరక	---	163.72	ఏసిసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
317	గ్రామ కంఠం	మంచర్ల పకీరు తండ్రి తోటయ్య	మెరక	---	144.668	ఏసిసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
318	గ్రామ కంఠం	గుండారపు వెంకటేశ్వర రావు తండ్రి నీలయ్య	మెరక	---	559.644	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్	---
319	గ్రామ కంఠం	గుండారపు వెంకన్న బాబు తండ్రి రాజయ్య	మెరక	---	269.1	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్	---
320	గ్రామ కంఠం	గుండారపు వెంకటేశ్వరావు తండ్రి సన్యాసి	మెరక	---	746.591	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
321	గ్రామ కంఠం	పొనగంటి వెంకట నరసయ్య తండ్రి చిన్న లక్ష్మయ్య	మెరక	---	347.139	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	కొబ్బరి-1
322	గ్రామ కంఠం	పొనగంటి చిన్నలక్ష్మయ్య తండ్రి ముక్కయ్య	మెరక	---	193.321	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
323	గ్రామ కంఠం	గుమ్మల రవి తండ్రి సారయ్య	మెరక	---	198.919	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్	---
324	గ్రామ కంఠం	పొనగంటి కొండమ్మ భర్త పెంటయ్య	మెరక	---	356.204	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, తాఫ్ పెనా, గ్రెన్ స్టోరేజ్	మామిడి-1, జామ-1
325	గ్రామ కంఠం	బయ్యారపు మల్లికార్జున రావు తండ్రి వెంకన్న	మెరక	---	509.914	తాఫ్ షెడ్, వాల్స్, అటక, ఏ సిసి పెనక, డిడక్ట్ వాల్స్, గ్రెన్ స్టోరేజ్	కొబ్బరి-2, నిమ్మ-1
326	గ్రామ కంఠం	బయ్యారపు రవి తండ్రి వెంకన్న	మెరక	---	367.052	ఏసి సి వాల్స్, అటక	---
327	గ్రామ కంఠం	కాంపెల్లి బాబు తండ్రి వెంకయ్య	మెరక	---	499.581	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సిసి ఫ్లోరింగ్, గ్రెన్ స్టోరేజ్	మామిడి-12, జామ-3, నిమ్మ-2, నేరేడు-1, అరటి-1
328	గ్రామ కంఠం	గుండారపు నాగేంద్రమ్మ భర్త రామారావు	మెరక	---	163.613	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సిసి ఫ్లోర్	---
329	గ్రామ కంఠం	గుమ్మల వెంకన్న తండ్రి సాయిబు	మెరక	2-75	485.672	తాఫ్ షెడ్, వాల్స్, అటక, సిసి ఫ్లోరింగ్, పందిరి, పశువుల షెడ్	---
330	గ్రామ కంఠం	గుమ్మల సరోజిని భర్త లక్ష్మణ్	మెరక	---	180.835	తాఫ్ షెడ్, వాల్స్, అటక	---
331	గ్రామ కంఠం	జార్జి విక్రం తండ్రి వాసయ్య	మెరక	---	950.245	తాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సిసి ఫ్లోర్, ఏసిసి షెడ్, బ్రిక్ వాల్స్, డిడక్ట్ ఫ్లోర్, పశువుల షెడ్, ఏసిసి షెడ్	సీతాఫలం-3, జామ-1, బత్తాయి-1
332	గ్రామ కంఠం	వర్థినేని వరలక్ష్మి భర్త శ్రీనివాసరావు	మెరక	2-196	254.138	తాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, తాఫ్ పెనక, బ్రిక్ వాల్స్	మామిడి-1, జామ-1
333	గ్రామ కంఠం	నాగిరెడ్డి సత్యనారాయణ తండ్రి సైదా రెడ్డి	మెరక	2-195	902.023	తాఫ్ షెడ్, వాల్స్, పందిరి, ఏసిసి షెడ్, బ్రిక్ వాల్స్, డిడక్ట్ ఫ్లోర్, పశువుల షెడ్, ఏసిసి ఫ్లోరింగ్	జామ-1, గానుగ-1
334	గ్రామ కంఠం	నాగిరెడ్డి కోటి తండ్రి సైదారెడ్డి	మెరక	2-192	422.057	తాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	టేకు-1, జామ-2, సీతాఫలం-1
335	గ్రామ కంఠం	నాగిరెడ్డి సత్యవతి భర్త సైదారెడ్డి	మెరక	2-194	198.919	తాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	జామ-1, సీతాఫలం-1
336	గ్రామ కంఠం	జార్జి నరసమ్మ భర్త ముత్తయ్య	మెరక	1-193	129.599	ఏసిసి డిడక్ట్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	---
337	గ్రామ కంఠం	జార్జి వెంకటేశ్వర రావు తండ్రి సత్యనారాయణ	మెరక	2-189	797.828	ఏసిసి , ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్ , సి సి ఫ్లోరింగ్ , పశువుల షెడ్	---
338	గ్రామ కంఠం	జార్జి శ్రీను తండ్రి సత్యం	మెరక	2-191	685.883	ఓల్డ్ ప్రెషర్, తాఫ్ వాల్స్, ఏసిసి పెనక, డిడక్ట్ వాల్స్, సి సి ఫ్లోరింగ్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
339	గ్రామ కంఠం	షేక్ ఖాదర్వలి తండ్రి జైనూల్లాబి	మెరక	---	368.129	తాఫ్ షెడ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	---
340	గ్రామ కంఠం		మెరక	---	219.586	తాఫ్ షెడ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	---
341	గ్రామ కంఠం	షేక్ ఖాజామొహిద్దీన్ తండ్రి గౌస్	మెరక	---	581.256	ఏసిసి అటక, డిడక్ట్ గోడలు, సి సి ఫ్లోరింగ్	---
342	గ్రామ కంఠం	కోదాటి కల్యాణి దేవి భర్త పార్థసారధి	మెరక	---	1749.1	కబోర్డ్స్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, యార్డ్ వేర్ ప్రొటెక్షన్, ఆర్సిసి టాయిలెట్స్, సెప్టిక్ ట్యాంక్, పందిరి, సిసి ఫ్లోర్, ఏసిసి షెడ్, డిడక్ట్ గోడలు, ఏసిసి షెడ్, డిడక్ట్ గోడలు, పశువుల షెడ్, కాంపౌండ్ వాలులు, గేట్	---
343	గ్రామ కంఠం		మెరక	---	1295.72	ఆర్ సి సి , కబోర్డ్స్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, పోర్టికో ఆర్ సి సి స్లాబ్, డిడక్ట్ వాల్స్, ఏసి సి షెడ్	---
344	గ్రామ కంఠం	కొవ్వూరి దుర్గ ప్రసన్న భర్త సీతారామ శాస్త్రి	మెరక	---	1306.81	కబోర్డ్స్, ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, స్టైర్ కేస్, పోర్టికో, ఆర్సిసి వాల్ టాయిలెట్లు, ఏసిసి షెడ్, డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోర్, ఏసిసి షెడ్, డిడక్ట్ ఫ్లోర్, తాఫ్ షెడ్, యార్డ్ వాల్స్, అటక, గేట్	---
345	గ్రామ కంఠం	కొవ్వూరి రామచంద్ర శర్మ తండ్రి సీతారామ శాస్త్రి	మెరక	---	1058.26	కబోర్డ్స్, ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, స్టైర్ కేస్, పోర్టికో, ఏసిసి షెడ్ , డిడక్ట్ వాల్స్, డిడక్ట్ ఫ్లోర్, పశువుల షెడ్	---
346	గ్రామ కంఠం	బయ్యారపు సత్యం తండ్రి యొబ్బన్న	మెరక	---	249.94	తాఫ్ , అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, తాఫ్ పెనక, అటక, వాల్స్	మామిడి-1
347	గ్రామ కంఠం	బయ్యారపు నాగమ్మ భర్త యొబ్బన్న	మెరక	---	174.808	తాఫ్ , అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, పందిరి	చింత-4, వేప-1

ఆఖిరి మజిలీలో అన్నీ తామై..

- తండ్రి పాడె మోసిన కుమార్తెలు

కైకలూరు: ముగ్గురు కూతుళ్లనూ ఆ తండ్రి అల్లారుముద్దుగా పెంచాడు.. విద్యాబుద్ధులు నేర్పించాడు. అందరినీ ఒక ఇంటివాళ్లను చేశాడు. చివరకు వారే ఆ తండ్రికి ఆఖరి మజిలీలో అన్నీ తామై నిలిచారు. తండ్రి గుండెపోటుతో హఠాత్తుగా చనిపోతే.. పాడె కూడా మోసి.. చితికి నిప్పంటించారు. ఈ ఘటన ఏలూరు జిల్లా కైకలూరు మండలం శృంగవరప్పాడులో జరిగింది. గ్రామానికి చెందిన సైదు మల్లేశ్వరరావు(70), రుద్రావళి దంపతులకు మంగాదేవి, రాధారాణి, గంగాభవాని పిల్లలు. మల్లేశ్వరరావు ఎంపీటీసీగా పనిచేశారు. ఆయన శనివారం గుండెపోటుతో మరణించారు. దీంతో ముగ్గురు కుమార్తెలు గుండెలవిసేలా రోదించారు. శ్మశానవాటిక వరకు పాడెను మోశారు. అనంతరం పెద్ద కుమార్తె మంగాదేవి తండ్రి చితికి నిప్పుపెట్టింది.


తండ్రి పాడెను మోస్తున్న కుమార్తెలు

మహిళా పాడి రైతులకు మరింత చేయూత

- మరో 150 ఆర్బీకేల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు
- 8,967 ఎఎంసీయూలు, 150 క్యూసీ ల్యాబ్స్ ఏర్పాటు
- కల్తీని పసిగట్టే యంత్రాల ఏర్పాటుతో పాటు రైతులకు శిక్షణ

సాక్షి, అమరావతి: జగనన్న పాల వెల్లువ పథకంలో భాగంగా మహిళా పాడి రైతులకు మరింత చేయూతనిచ్చేందుకు గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 3,108 గ్రామాల్లో 2.60 లక్షల మంది రైతులు రోజుకు సగటున 1.72 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారు. వచ్చే రెండు నెలల్లో మరో 1,422 గ్రామాలకూ, మూడేళ్లలో మరో 9 వేల గ్రామాలకు జగనన్న పాల వెల్లువ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు రూ.514.78 కోట్లతో 1,251 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు(బీఎంసీయూ), 2,472 ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు(ఏఎంసీయూ) కూడా నిర్మిస్తోంది. తాజాగా జాతీయ డెయిరీ అభివృద్ధి కార్యక్రమం(ఎన్పీడీడీ) కింద రూ.202.62 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు మంజూరయ్యింది. ప్రాజెక్టు వ్యయంలో రూ.133.41 కోట్లు కేంద్రం మంజూరు చేస్తుండగా, రూ.69.21 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్గా అందిస్తోంది. ఈ నిధులతో వచ్చే మూడేళ్లలో రూ.26.25 కోట్లతో 150 ఆర్బీకేల పరిధిలో బీఎంసీయూల నిర్మాణంతో పాటు రూ.146.57 కోట్లతో 8,967 ఆర్బీకేల పరిధిలో ఏఎంసీయూలు, 150 ఆర్బీకేల పరిధిలో క్వాలిటీ కంట్రోల్(క్యూసీ) ల్యాబ్లు, 280 ఆర్బీకేల పరిధిలో కల్తీని పసిగట్టే యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. సమాచార సాంకేతిక వ్యవస్థ కోసం రూ.5.68 కోట్లు, శిక్షణా కార్యక్రమాలకు రూ.23.14 కోట్లు, ప్లానింగ్ అండ్ మానిటరింగ్కు రూ.78 లక్షలు, సర్టిఫికేషన్ కోసం రూ.20 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కింద పాడి నిర్వహణ, పాల సేకరణ, నాణ్యమైన పాల ఉత్పత్తి వంటి అంశాలపై ఆర్బీకేలకు అనుబంధంగా గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసే మహిళా పాడి రైతు సంఘాల సభ్యులకు శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది తలపెట్టిన పనుల కోసం రూ.50.67 కోట్లు మంజూరు చేశారు.

348	గ్రామ కంఠం	బయ్యారపు శ్రీను తండ్రి రామయ్య	మెరక	---	698.476	తాఫ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, ఏసిసి పెనక, బ్రిక్ వాల్స్, తాఫ్ పెనక, డిడక్ట్ వాల్స్	---
349	గ్రామ కంఠం	గోప్ప భూ లక్ష్మి భర్త రాజయ్య	మెరక	---	227.766	తాఫ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోర్	---
350	గ్రామ కంఠం	గోప్ప సరళ భర్త సాంబశివరావు	మెరక	---	271.253	ఏసిసి షెడ్	---
351	గ్రామ కంఠం	గోప్ప పెంకటారావు తండ్రి శ్రీను	మెరక	---	628.779	సి సి ఫ్లోరింగ్	---
352	గ్రామ కంఠం	గోప్ప పుల్లారావు తండ్రి వెంకన్న	మెరక	---	630.933	ఏసిసి షెడ్, సి సి ఫ్లోరింగ్, గోబర్ గ్యాస్, కాంపౌండ్ వాల్	---
353	గ్రామ కంఠం	బయ్యారపు వెంకన్న తండ్రి వెంకట స్వామి	మెరక	---	539.922	తాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక, తాఫ్ పెనక, వాల్స్, పశువుల షెడ్	---
354	గ్రామ కంఠం	గంధం గంటాలు తండ్రి వెంకట రత్నం	మెరక	---	135.626	తాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక	---
355	గ్రామ కంఠం	జర్రి పుల్లారావు తండ్రి లక్ష్మణ రావు	మెరక	2-115	551.332	తాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక, ఏసిసి పెనక, మట్టి గోడలు, సి సి ఫ్లోర్	జామ-1
356	గ్రామ కంఠం	జర్రి పుల్లారావు తండ్రి లక్ష్మణరావు	మెరక	2-56	287.399	తాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక,తాఫ్ పెనక	---
357	గ్రామ కంఠం	గుమ్మ శ్రీను తండ్రి పుల్లయ్య	మెరక	--	270.176	తాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక,తాఫ్ ఫ్లోరింగ్	---
358	గ్రామ కంఠం	గుమ్మల మారయ్య తండ్రి వెంకయ్య	మెరక	---	390.733	ఏసిసి వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
359	గ్రామ కంఠం	కంపెల్ల పుల్లారావు తండ్రి వెంకట పుల్లావు	మెరక	---	279.972	తాఫ్ వాల్స్, అటక	---
360	గ్రామ కంఠం	గుండారపు శ్రీను తండ్రి మల్లూరు	మెరక	---	439.601	తాఫ్ వాల్స్, అటక, పశువుల షెడ్	---
361	గ్రామ కంఠం	గుండారపు శివ తండ్రి రాములు	మెరక	---	170.202	తాఫ్ హౌస్, గోడలు, అటక, గ్రెన్ స్టోరేజ్ రూమ్ ఆర్ సి సి	---
362	గ్రామ కంఠం	గుండారపు సావిత్రి భర్త వెంకయ్య	మెరక	---	417.344	తాఫ్ హౌస్, గోడలు, అటక, గ్రెన్ స్టోరేజ్ రూమ్, తాఫ్ పెనక, వాల్స్	---
363	గ్రామ కంఠం	గుమ్మల వీరన్న తండ్రి పుల్లారావు	మెరక	---	221.738	తాఫ్ హౌస్, గోడలు, అటక, తాఫ్ పెనక, వాల్స్	---
364	గ్రామ కంఠం	పడిగెల ఆది లక్ష్మి భర్త వెంకయ్య	మెరక	---	403.004	తాఫ్ హౌస్, గోడలు, అటక, తాఫ్ పెనక, వాల్స్	---
365	గ్రామ కంఠం	పడిగెల రోశయ్య	మెరక	---	627.328	తాఫ్ హౌస్, గోడలు, ఏసిసి షెడ్, పశువుల షెడ్	కొబ్బరి-1
366	గ్రామ కంఠం	షేక్ ఖాదర్ బాబు తండ్రి కొమరయ్య	మెరక	---	323.458	ఏసిసి షెడ్, సి సి ఫ్లోరింగ్	---
367	గ్రామ కంఠం		మెరక	---	237.346	ఏసిసి షెడ్, వాల్స్, అటక	---
368	గ్రామ కంఠం	షేక్ ముజ్జే @ రజియా భర్త వెంకటేశ్వర రావు	మెరక	---	312.156	తాఫ్ షెడ్, సిసి ఫ్లోర్, అటక	---
369	గ్రామ కంఠం	మునిగల కొమరయ్య తండ్రి వెంకటేశ్వర్లు	మెరక	---	538.2	ఏసిసి షెడ్, సిసి ఫ్లోర్, అటక	నిమ్మ-1
370	గ్రామ కంఠం	పడిగెల వెంకట నర్సయ్య తండ్రి ముత్తయ్య	మెరక	---	586.123	తాఫ్ షెడ్,అటక, పశువుల షెడ్, పందిరి, గ్రెన్ స్టోరేజ్	---
371	గ్రామ కంఠం	మాచెర్ల మహా లక్ష్మి భర్త ముత్యాలు	మెరక	---	199.026	తాఫ్ షెడ్, గోడలు, అటక	---
372	గ్రామ కంఠం	షేక్ దుర్గ భర్త యెల్లన్న	మెరక	---	230.565	ఏసిసి షెడ్, ఫ్లోర్, వాల్స్	---
373	గ్రామ కంఠం	గుమ్మల సూర్యం తండ్రి వెంకటేష్	మెరక	---	302.361	తాఫ్ షెడ్, గోడలు, అటక	---
374	గ్రామ కంఠం	పడిగెల అన్నపూర్ణ తండ్రి లక్ష్మయ్య	మెరక	---	201.5	తాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్, అటక	---
375	గ్రామ కంఠం	బేతి వెంకటేశ్వర రావు తండ్రి లక్ష్మయ్య	మెరక	---	640.46	మంగళూరు టైల్డ్ రూఫ్ హౌస్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, తాఫ్ రూఫ్, పెనక, గేట్, కాంపౌండ్ వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
376	గ్రామ కంఠం	కోడూరి పుల్లారావు తండ్రి భద్రం	మెరక	---	1915.89	ఏసిసి రూఫ్ హౌస్, ఫ్లోరింగ్, ఏసిసి షీట్ రూఫ్, హౌస్, తాఫ్ పశువుల షెడ్, సి సి ఫ్లోర్	---
377	గ్రామ కంఠం	కోడూరి మోహిని (పాప), తండ్రి భద్రం	మెరక	---	278.79	ఏసిసి షీట్ రూఫ్ హౌస్, గోడలు, ఫ్లోరింగ్	---
378	గ్రామ కంఠం	ఫకీర్	మెరక	---	369.21	ఏసిసి షీట్ రూఫ్ హౌస్, ఏసిసి షీట్ రూఫ్ వరండ, గోడలు, ఫ్లోర్	---
379	గ్రామ కంఠం	సరిహద్దు వెంకయ్య తండ్రి రామయ్య	మెరక	---	738.41	ఏసిసి షీట్ రూఫ్ హౌస్, ఏసిసి షీట్ రూఫ్ వరండ	---
380	గ్రామ కంఠం	గుమ్మల పుల్లయ్య తండ్రి సూరయ్య	మెరక	---	219.05	తాఫ్ రూఫ్ హౌస్, తాఫ్ రూఫ్ పశువుల షెడ్, వాటర్ ట్యాంక్	---
381	గ్రామ కంఠం	పదిలం నాగేశ్వర రావు తండ్రి రామయ్య	మెరక	---	241.6	ఏసిసి షీట్ రూఫ్ హౌస్, కాంపౌండ్ వాల్	---
382	గ్రామ కంఠం	బత్తి పుల్లమ్మ భర్త వెంకయ్య	మెరక	---	139.39	తాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్	తాటి-4, నిమ్మ-2, జామ-1
383	గ్రామ కంఠం	గుమ్మల వెంకన్న తండ్రి భద్రం	మెరక	---	96.88	తాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్, అటక	---

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

తెలుగు 'వికీ'కి వందనం!



ఆంగ్ల వికీపీడియాకు దీటుగా 'తెలుగు వికీ'

- ఉభయ రాష్ట్రాల్లోని జిల్లా పునర్వ్యవస్థీకరణ సమగ్ర సమాచారం నిక్షిప్తం
- 27 వేల రెవెన్యూ గ్రామాల వివరాలతో తెలుగు వికీపీడియా బలోపేతం

సాక్షి, అమరావతి: మనకు ఏదైనా సమాచారం అవసరమైతే మొదటగా వెదికేది వికీపీడియా. ప్రపంచంలో ఎటువంటి సమాచారాన్నైనా ఒక్క క్లిక్‌తో మనకు అందిస్తుంది వికీపీడియా. ఇప్పుడు వికీపీడియా తెలుగులోనూ విశ్వ విజ్ఞానాన్ని అందిస్తోంది. మధురమైన తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేస్తూనే.. ప్రపంచ విశేషాలను తెలుగు వారికి అందిస్తోంది 'తెలుగు వికీపీడియా'. తొలినాళ్లలో ఎవరూ గుర్తించని ఈ 'అద్భుత తెలుగు సమాచార వేదిక' ఆంగ్ల వికీపీడియాను సైతం అధిగమిస్తోంది. దేశంలోని ఇతర భారతీయ భాషల వికీపీడియాలు కూడా ఇవ్వలేనంతగా తెలుగులో ఖచ్చితత్వంతో కూడిన సమాచారాన్ని సమకూరుస్తోంది. ఈ క్రమంలోనే 2016లో తెలంగాణలో, తాజాగా ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత వాటి భౌగోళిక సరిహద్దుల వివరాలను ఒకచోట చేర్చి సమగ్రమైన రూపాన్ని తెలుగు వికీపీడియన్లు అందించడం విశేషం. 2003లో డిసెంబర్ 10న తెలుగు వికీపీడియా అందుబాటులోకి వచ్చినప్పటికీ, 2006 నుంచి పూర్తి స్థాయిలో సమాచారాన్ని అందిస్తోంది.

27వేలకుపైగా గ్రామాల సమాచారం

ఆంగ్ల వికీపీడియాలో వేలాది మంది లక్షల వ్యాసాలు రాస్తుంటారు. కానీ తెలుగు వికీపీడియాలో రాసే వాళ్లను వేళ్లపై లెక్కించవచ్చు. ఐతేనేం.. ఆ కొద్దిమందే సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో 27 వేలకు పైగా రెవెన్యూ గ్రామాలు, వాటి మండలాలు, జిల్లాలపై వ్యాసాలు రాయడం ఒక చరిత్ర. ఈ సమాచారం ఒక్క తెలుగు వికీలో తప్ప ఎక్కడా లభించదు. ఈ మొత్తం సమాచారాన్ని ముద్రిస్తే 60 వేల పేజీల గ్రంథం అవుతుంది. దీనిని ఎవరైనా ఉచితంగా వినియోగించుకోవచ్చు.

ముఖ్యంగా ఇవి..

- ఆంగ్ల వికీలో ఇప్పటి వరకు 66.10లక్షల వ్యాసాలు నాలుగు బిలియన్లకుపైగా పదాలతో ఉన్నాయి. నిత్యం ఎన్నో అప్‌డేట్‌లు వస్తున్నాయి
- కానీ, తెలుగు వికీలో సమాచారం ఆశించినంత స్థాయిలో లేదు. తెలుగులో 80,778 వ్యాసాలు మాత్రమే ఉన్నాయి.
- వాస్తవానికి వందల సంఖ్యలో ఔత్సాహికులు స్వచ్ఛందంగా తెలుగు వికీపీడియాకు వ్యాసాలు రాస్తుండగా, ఇందులో నిత్యం పని చేసే వారు 50 మంది లోపే.
- తెలుగు వికీపీడియన్లలో రిటైర్డ్ ఉద్యోగులు, ఔత్సాహిక తెలుగు ప్రేమికులు, గృహిణులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, విద్యార్థులు ఇలా అనేక వర్గాలు పని చేస్తూ తెలుగు పరిరక్షణకు కృషి చేస్తున్నారు.
- 2014లో విజయవాడలో జరిగిన తెలుగు వికీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 80 మంది వికీపీడియన్లు హాజరయ్యారు. ఇందులో 20 మంది ఇతర భాషల వారు ఉన్నారు. 2015లో తిరుపతిలో జరిగిన 11వ వార్షికోత్సవంలో 80 మంది వరకు పాల్గొన్నారు.

అడ్మిన్ల పర్యవేక్షణలో..

తెలుగు వికీపీడియాలో ఖచ్చితమైన సమాచారానికి మాత్రమే చోటు లభిస్తుంది. ఔత్సాహికుల్లో అనుభవజ్ఞులు అడ్మిన్లుగా వ్యవహరిస్తూ నిత్యం వ్యాసాలను పరిశీలిస్తుంటారు. పొరపాట్లు ఉంటే వాటిని సరి చేస్తూ పాఠకులకు చేరవేస్తున్నారు. ఇక్కడ ఓటింగ్ ద్వారా అడ్మిన్లను ఎంపిక చేయడం, అవసరమైతే తొలగించడం కూడా చేస్తారు. తెలుగు వికీలో 14 మంది అడ్మిన్లుగా పని చేస్తున్నారు. ప్రపంచంతో పాటు భారతదేశ రాష్ట్రాలు, జిల్లాల సమాచారం తెలుగులో అందుబాటులోకి తెచ్చారు. ఇటీవల అనువాద వ్యాసాలను కూడా పెంచుతున్నారు.

మీరూ వికీపీడియన్ కావొచ్చు

వెబ్‌సైట్‌లో ఖాతాను సృష్టించుకోవడం లేదా గెస్ట్‌గా అయినా ఎవరైనా వికీపీడియన్‌గా మారవచ్చు. ఎటువంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. పెన్‌నేమ్‌తో కూడా వ్యాసాలు అందించవచ్చు. కొత్తగా వచ్చిన వారికి ఒక గురువును కూడా జత చేస్తారు. వారి సూచనలతో నెమ్మదిగా అక్షర దోషాలను గుర్తించడం, వ్యాసాలు రాయడం అలవాటు చేస్తారు. ప్రతి వికీపీడియా వ్యాసానికి ప్రత్యేక శైలి ఉంటుంది. దానిని అనుసరించే వ్యాసాలు రాయాలి. మారుమూల గ్రామాల్లోని విశేషాలు, సంస్కృతితో పాటు ఎవరైనా సామాజిక కోణంలో స్వయంగా తీసిన ఫొటోలు కూడా పొందుపరచవచ్చు.

మరింత బలోపేతానికి కృషి

నేను ప్రైవేటుగా ఉద్యోగం చేస్తూ తెలుగు వికీపీడియాకు పని చేస్తున్నాను. ప్రభుత్వాలు విడుదల చేసిన డేటాపై ఆధారపడి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వాడి జిల్లాలు, మండలాల సరిహద్దులు, మ్యాపులను స్వయంగా తయారు చేశాం. ఈ పేజీల్లో రాసిన ప్రతి అంకె, ప్రతి సమాచారమూ ఖచ్చితత్వంతో ఉండేలా చూస్తాం. ఆధారాన్ని ప్రతి పేజీలోనూ మూలాలుగా చూపిస్తాం. అంతేకాదు.. ఏ పేజీలోనైనా ఏదైనా సమాచారం తప్పుగా ఉందనో, అసలు లేదనో మీరు గమనిస్తే, మీరే స్వయంగా మార్పులు చెయ్యవచ్చు. తెలుగు వికీపీడియాలో ఉన్న సమాచారానికి కాపీరైట్ ఉండదు. తెలుగు వికీపీడియా బలోపేతానికి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాం.

– పవన్ సంతోష్, తెలుగు వికీపీడియన్, విజయవాడ

5 కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే ఏడాది అడ్మిషన్లు!

2024 - 25లో మరో ఐదు వైద్య కళాశాలల్లో మొదలు

- రూ.8,480 కోట్ల వ్యయంతో 17 కొత్త వైద్య కళాశాలలు
- వరుసగా మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. వరుసగా మూడేళ్లలో 750, 750, 1,050 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. వైద్య విద్యా రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు కలగనున్నాయి. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ఏకంగా 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం రూ.8,480 కోట్లు వ్యయం చేస్తోంది. 2023-24 విద్యా సంవత్సరంలో ఐదు కొత్త వైద్య కళాశాలల్లో అడ్మిషన్‌లు ప్రారంభం కానున్నాయి. 2024-25లో మరో ఐదు కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యుద్ధ ప్రాతిపదికన..

రానున్న విద్యా సంవత్సరం నుంచి నంద్యాల, మచిలీపట్నం, విజయనగరం, ఏలూరు, రాజమండ్రిల్లో కొత్త వైద్య కళాశాలల అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యుద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లోని జిల్లా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నారు. మచిలీపట్నం మినహా మిగిలిన నాలుగు చోట్ల ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీటిల్లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా వచ్చే ఏడాది రాష్ట్రంలో 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా సమకూరనున్నాయి.



అదనపు భవనాలు, పడకలు

2024-25లో అకడమిక్ కార్యకలాపాలు మొదలయ్యే వాటిల్లో పాడేరు, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీలున్నాయి. పాడేరులో ఇప్పటికే 150 పడకల ప్రభుత్వాస్పత్రి ఉండగా మిగిలిన నాలుగు చోట్ల వంద పడకల సామర్థ్యం కలిగిన ప్రభుత్వాస్పత్రులున్నాయి. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కొత్త వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలంటే 330 పడకల సామర్థ్యం కలిగిన బోధనాస్పత్రి అందుబాటులో ఉండాలి. ఈ క్రమంలో ఆయా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్ది అదనపు భవనాల నిర్మాణం, పడకల పెంపు చేపట్టనున్నారు. మిగిలిన ఏడు వైద్య కళాశాలలు 2025-26లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయనున్నారు.

చేరువలో స్పెషాలిటీ వైద్యం

కొత్త వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలపై లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశాం. వచ్చే విద్యా సంవత్సరంలో 5 వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలు మొదలవుతాయి. అనంతరం మరో ఐదు కళాశాలల్లో ప్రారంభించేలా కృషి చేస్తున్నాం. పెద్ద ఎత్తున వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యతోపాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను మరింత చేరువ చేయడం సీఎం వైఎస్ జగన్ లక్ష్యం.

– ఎం.టి.కృష్ణబాబు, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి

మరింత వేగంగా రక్షణ

- అందుబాటులోకి ఆటోమేటెడ్ జియో అలర్ట్ వ్యవస్థ
- దీనిద్వారా ఘటనాస్థలికి దగ్గరలోని అన్ని స్టేషన్లకు సమాచారం
- అవసరమైనంత సిబ్బంది వేగంగా చేరుకునేలా చర్యలు
- ఇప్పటికే డయల్ 112తో అనుసంధానం
- త్వరలో డయల్ 100, దిశ యాప్‌లోనూ ఏర్పాటు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రజా భద్రతా వ్యవస్థను పోలీసు విభాగం మరింతగా బలోపేతం చేస్తోంది. ఏదైనా ఘటన జరిగితే ఆ పరిధిలోని పోలీస్ స్టేషన్‌తో పాటు సమీపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తక్షణమే స్పందించే విధంగా ఆటోమేటెడ్ జియో అలర్ట్(ఏజీఏ) వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీనిని డయల్ 100, డయల్ 112, దిశ వ్యవస్థలను అనుసంధానించనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా డయల్ 112కు ఏజీఏను అనుసంధానించారు. డయల్ 100, దిశ వ్యవస్థలకు కూడా త్వరలోనే ఈ ఫీచర్‌ను అనుసంధానించనున్నారు.

మరిన్ని పోలీస్‌స్టేషన్లు అప్రమత్తం..

ఇప్పటివరకు రాష్ట్రంలో డయల్ 100, డయల్ 112, దిశ యాప్‌లను పోలీసు శాఖ అందుబాటులో ఉంచింది. ఎవరైనా వీటి ద్వారా సంప్రదిస్తే వెంటనే రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు సమాచారం అందుతోంది. అక్కడి సిబ్బంది.. ఘటన జరిగిన ప్రదేశం ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందో.. ఆ స్టేషన్ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఘటనాస్థలికి వెళ్లి భద్రత కల్పిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఘటన జరిగిన ప్రదేశం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు దూరంలో ఉంటోంది. మరోవైపు ఆ పరిధిలోకి రాకపోయినప్పటికీ మరో పోలీస్‌స్టేషన్ ఘటనాస్థలికి సమీపంలోనే ఉంటోంది. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత పోలీస్‌స్టేషన్ సిబ్బంది కంటే కూడా.. ఘటనా స్థలికి సమీపంలోని పోలీస్‌స్టేషన్ సిబ్బందే త్వరగా చేరుకునే అవకాశముంది. అందుకే ఏదైనా ఘటన జరిగితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్ల అధికారులను కూడా రంగంలోకి దించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి నేరాలకు పాల్పడి పరారయ్యేవారిని వెంటనే పట్టుకునేందుకు.. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

దశలవారీగా విస్తరణ..

ఏజీఏ వ్యవస్థను డయల్ 100, డయల్ 112, దిశ మొబైల్ యాప్‌లలో అందుబాటులోకి తేవాలని పోలీసు విభాగం నిర్ణయించింది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా డయల్ 112తో ఈ వ్యవస్థను అనుసంధానించారు. సహాయం కోసం డయల్ 112కు ఎవరైనా ఫోన్ చేస్తే.. రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు కనెక్ట్ అవుతోంది. వెంటనే కమాండ్ కంట్రోల్.. సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్లను కూడా అప్రమత్తం చేస్తారు. దాంతో తీవ్రతను బట్టి రెండు, మూడు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. ఈ వ్యవస్థ పనితీరును పరిశీలించి అవసరమైన మార్పులు చేసిన తర్వాత.. డయల్ 100, దిశ మొబైల్ యాప్‌లలోనూ ఏజీఏను అనుసంధానించాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. తద్వారా ప్రజా భద్రత వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని భావిస్తోంది.

బలహీన గిరిజనానికి బలమైన ఊతం

అంతరించే ప్రమాదమున్న గిరిజనుల కోసం ఏపీ సర్కారు ప్రత్యేక చర్యలు

- దేశంలో ఈ జాబితాలో 75 గిరిజన సమూహాలు.. ఏపీలో 9 తెగలు
- ఇప్పటికే నవరత్నాలతో సంక్షేమాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రానున్న మూడేళ్లలో రూ.15 వేల కోట్లు వెచ్చించేందుకు ప్రతిపాదించిన కేంద్రం

సాక్షి, అమరావతి: దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగలను ప్రత్యేక బలహీనమైన గిరిజన సమూహాలు (పీవీటీజీ)గా గుర్తించి ఆయా తెగల సంరక్షణతోపాటు వారికి బలమైన ఊతమిచ్చేలా చర్యలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యాచరణ ప్రకటించడం మరింత కలిసివచ్చే అంశంగా మారనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఎస్టీ కాంపొనెంట్ (ఉప ప్రణాళిక) ద్వారా చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12,487.48 కోట్లను గిరిజనుల కోసం ఖర్చు చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం మూడున్నరేళ్లలోనే రూ.15,589.38 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేటాయించిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో రూ.3,101.90 కోట్లు అదనంగా ఖర్చు చేయడం రికార్డు.

అనేక చర్యలతో..

కాగా, గిరిజన తెగల సంక్షేమానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. నవరత్నాలతోపాటు వారికి అనేక విధాలుగా నేరుగా లబ్ధి చేకూరుస్తోంది. గిరిజనులకు భూమి హక్కు(ఆర్వోఎఫ్ఆర్, డీకేటీ పట్టాలు) ఇవ్వడంలో దేశంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అగ్రస్థానం కావడం గమనార్హం. రాష్ట్రంలో గడచిన 12 ఏళ్లలో 2.34 లక్షల ఎకరాలను పట్టాలుగా (దీనిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పంచిందే ఎక్కువ) పంపిణీ జరిగింది. కాగా, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 2.48,887 లక్షల ఎకరాలను పంచి రికార్డు సృష్టించింది. ప్రత్యేక గిరిజన విశ్వవిద్యాలయం, వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కాలేజీ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వంటివి నెలకొల్పి ఎస్టీలకు సాంకేతిక, వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు, మార్కెటింగ్‌కు ఊతమిస్తోంది. అరకు కాఫీ, నల్లమల నన్నారి వంటి అటవీ ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్‌ను కల్పించి గిరిజనులను ప్రోత్సహిస్తున్నారు.



రాష్ట్రపతి ఆదేశాలతో..

అంతరించే ప్రమాదమున్న జాతుల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా దేశవ్యాప్తంగా 75 పీవీటీజీల స్థితిగతులపై క్షేత్రస్థాయి అధికారులు అధ్యయనం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 9 పీవీటీజీల జీవన పరిస్థితులపై పరిశీలన జరుగుతోంది. గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం సహకారంతో కేంద్ర బృందాలు క్షేత్రస్థాయి అధ్యయనం చేపట్టాయి. పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని మూడు ప్రాంతాల్లో కేంద్ర బృందాలు డొంగ్రియా కోండ్, బోండా పోర్జా, పరంగి పోర్జా తెగల జీవన పరిస్థితిని, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాయి. వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఆ బృందాలు కేంద్రానికి నివేదించనున్నాయి.

మూడేళ్ల మిషన్

దేశంలో బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీ) సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మూడేళ్లపాటు ప్రత్యేక మిషన్(కార్యాచరణ)ను అమలు చేయనున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం మూడేళ్లలో రూ.15 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ బడ్జెట్‌లో ప్రతిపాదించడం గమనార్హం. ఈ పథకంలో దేశంలోని 75 గిరిజన తెగలకు ప్రత్యేక లబ్ధి చేకూర్చనున్నారు. తద్వారా ఏపీలోని గిరిజన తెగలకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా మరింత మేలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం

గుంటూరు మెడికల్: ఓ టీవీ ఛానల్ ప్రోగ్రాంలో సినీనటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నర్సులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని నర్సులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వచ్ఛంద ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్‌స్టాపబుల్ అనే కార్యక్రమంలో జనసేన అధినేత, సినీనటుడు పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. బాలకృష్ణ గతంలోనూ తనకు వైద్య సేవలు అందించిన ఒక నర్స్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. నర్సులపై చేసిన వ్యాఖ్యలకు బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

బాబు, దత్తపుత్రుడి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారు

- జగనన్న విదేశీ విద్యా దీవెన చరిత్రాత్మకం
- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు



సాక్షి, అమరావతి: చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కలిసి అధికారం కోసం మళ్లీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, వారి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారని రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ అడపా శేషగిరి అన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం చరిత్రాత్మకమని చెప్పారు. శనివారం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకం కింద అడ్మిషన్ పొందిన 213 మందిలో 45 మంది కాపు విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ పథకానికి సంబంధించి గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వారసత్వం కోసమే లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. చంద్రబాబు రోడ్డుపై సమావేశం పెట్టి జనాన్ని చంపేశాడని, లోకేశ్ పాదయాత్ర ప్రారంభం రోజునే అపశ్రుతి చోటు చేసుకుందని చెప్పారు. పవన్ వారాహి రాష్ట్రంలో అతిపెద్ద వింత అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం వైఎస్ జగన్‌కు రాష్ట్ర ప్రజల అండదండలు, దేవుడి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.

అశ్వాలేవీ..? లొట్టిపిట్టలెక్కడ



దేశంలో తగ్గుతున్న గుర్రాలు, ఒంటెలు

గార్దభాలు, సూకరాలు సైతం గుర్రాల బాటలోనే


దేశంలో మొత్తంగా పశు సంపద కొంతమేర పెరిగినా.. ఒంటెలు, గుర్రాల వంటి జంతువుల సంఖ్యలో 9 శాతం క్షీణత నమోదైంది. 2.90 లక్షల గుర్రాలు తగ్గిపోగా.. 1.50 లక్షల ఒంటెలు కనుమరుగయ్యాయి. గాడిదలు, పందుల సంఖ్య సైతం గణనీయంగా తగ్గిపోయింది. అయితే సంకర జాతి పశువుల సంఖ్య 26.9 శాతం పెరిగింది. దేశవ్యాప్తంగా 6.60 లక్షల గ్రామాలు.. 89 వేల పట్టణాల్లోని 27 కోట్లకు పైగా గృహాలు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన 20వ పశుగణన నివేదిక ఈ విషయాల్ని తేటతెల్లం చేసింది.

పశుగణన ఏం తేల్చిందంటే..

- 2012 – 2019 మధ్య మొత్తం పశువుల జనాభాలో 4.6 శాతం పెరుగుదల నమోదైంది.
- దేశంలో ఒంటెలు 84 శాతం రాజస్థాన్‌లో ఉండగా.. 11 శాతం గుజరాత్‌లో ఉన్నాయి.
- 2012 నుంచి 2019 సంవత్సరం నాటికి దేశంలో ఒంటెల జనాభా 4 లక్షల నుంచి 2.5 లక్షలకు తగ్గింది.
- ఇక 2012 నుంచి 2019 మధ్య గుర్రాల సంఖ్య 6.3 లక్షల నుంచి 3.4 లక్షలకు తగ్గింది.
- ఇతర దేశాలకు చెందిన, సంకర జాతి పశువుల జనాభా 2012తో పోలిస్తే 2019లో 26.9 శాతం పెరిగింది.
- 2012తో పోలిస్తే దేశీయ (దేశవాళీ) పశువులలో 6 శాతం క్షీణత ఉంది.
- గత గణనతో పోలిస్తే.. 2019లో దేశంలో మొత్తం పౌల్ట్రీ 851.81 మిలియన్లకు చేరటం ద్వారా 16.8 శాతం వృద్ధి నమోదు చేసింది.
- 2012తో పోలిస్తే 2019 నాటికి దేశంలో పెరటి కోళ్ల పెంపకం 48.8 శాతం పెరిగి.. 317.07 మిలియన్లకు చేరింది.

తగ్గుదలకు కారణాలివీ..

- ఒంటెలు, గుర్రాల సంఖ్య తగ్గిపోవడానికి వ్యవసాయ రంగంలో వాటి వినియోగం తగ్గటమే కారణమని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పేర్కొంది.
- గతంలో రవాణాకు ఒంటెలను వినియోగించే వారు. ఇది క్రమంగా తగ్గుతోంది.
- రాజస్థాన్‌లో మేత భూములు తగ్గడంతో వాటి పెంపకం కష్టంగా మారింది.
- ఇక విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గుర్రాల పోషణకు పెట్టుబడి ఎక్కువగా అవుతోంది. దీంతో వీటి పెంపకం ఆర్థికంగా సాధ్యం కావడం లేదు.
- దేశీయ గుర్రపు జాతులను ఎక్కువగా పోలీస్ సేవలు లేదా వినోదాల కోసమే ఉపయోగిస్తున్నారు. – గుర్రాల పెంపకానికి పేరొందిన గుజరాత్‌లో తప్ప ఇతర రాష్ట్రాల్లో వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.
- అయితే ఒంటె జాతిని రక్షించడానికి రాజస్థాన్ ప్రభుత్వం ఒంటెను రాష్ట్ర జంతువుగా ప్రకటించి పలు రక్షణ చర్యలు చేపట్టింది. అలాగే గుజరాత్ ప్రభుత్వం వాటి రక్షణకు చర్యలు తీసుకుంది. కచ్ ప్రాంతంలో ఒంటె పాల సేకరణ, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసింది.



దేశంలో పశు జనాభా ఇలా.. (మిలియన్లలో)

కేటగిరీ	2012	2019	వృద్ధి శాతం
పశువులు	190.90	192.49	0.83
గేదెలు	108.70	109.85	1.06
గొర్రెలు	65.07	74.26	14.13
మేకలు	135.17	148.88	10.14
పందులు	10.29	9.06	-12.03
అడవి దున్నలు	0.30	0.38	26.66
జడల బర్రె	0.08	0.06	-25.00
గుర్రాలు	0.63	0.34	-45.58
కంచర గాడిదలు	0.23	0.08	-57.09
గాడిదలు	0.32	0.12	-61.23
ఒంటెలు	0.40	0.25	-37.05
మొత్తం	512.06	535.78	4.63

ఏపీలో 15.79 శాతం వృద్ధి

రాష్ట్రంలో పశు సంపదలో 15.79 శాతం వృద్ధి నమోదైంది. 2012 పశుగణనలో 2.94 కోట్ల పశు సంపద ఉండగా.. 2019 నాటికి 3.40 కోట్లకు పెరిగింది. పౌల్ట్రీ రంగంలోనూ భారీగా వృద్ధి నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 80.6 మిలియన్ పౌల్ట్రీ జనాభా ఉంటే.. 2019 గణన నాటికి 107.9 మిలియన్లకు చేరింది. అంటే 33.85 శాతం వృద్ధి నమోదైంది. గొర్రెల జనాభాలోనూ 30 శాతం వృద్ధిరేటు నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 13.6 మిలియన్ల గొర్రెలు ఉండగా.. 2019 నాటికి 17.60 మిలియన్లకు పెరిగాయి. అయితే గేదెల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. 2012లో 6.50 మిలియన్ల గేదెలుంటే.. 2019 నాటికి 6.20 మిలియన్లకు తగ్గాయి.

- సాక్షి, అమరావతి